Pubilshed from Kakinada

PRGI NO : APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 227 Issue No : 227 | గురువారం Thursday | జూలై 9, 2026 9 JULY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

### ఇదేమో నీకెంతో హాయ్.. పీఆర్ కేమో బరువాయే..

- జీవో ఒకటే..రాతలు అనేకం...
- మాతృ శాఖకు తిరిగి తీసుకోమని అన్నారు..
- ఏపీలో సీఐ ఈ పోస్ట్ లేదని అన్నారు...
- మళ్లీ సీఐ ఈ పోస్ట్ క్రియేట్ చేయాలని జీవో ఇచ్చారు..
- మళ్లీ జీవో1319 ప్రకారం 2016 నుంచి సీఐ ఈ గా పరిగణలోకి అంటున్నారు..
- 2008 నుంచి ఉన్న సీఐ ఆ సర్వీస్ ఏమైనది...!
- ఆ ఎనిమిదేళ్లలో పొందిన లబ్ది ఎలా పరిగణనిస్తారు...?
- రాష్ట్ర విభజన లో డైరెక్టర్, సిఐ ఈ తెలంగాణా కు కేటాయిస్తే...
- ఏపీలో సీఐ ఈ పోస్ట్ ఎలా వచ్చింది...?
- విభజన చట్టంలో ఏముంది...!
- ఏపీ జిఎడి ఐ అండ్ పీఆర్ సీఐ ఈ పోస్ట్ ఇవ్వాలని సిఫార్సు చేసిందెవరు...
- ఇది లోప భూయిష్టమా.. లేక వారి ఇష్టమేనా...?
- అసలు ఎవరిది త్యాగం...ఎవరిది స్వార్థం..?
- నాడు లేని పోటీ నేడెందుకు వస్తోంది..
- 80 శాతం ఉన్న పీఆర్ వింగ్ తో 20 శాతం ఉన్న ఇంజినీరింగ్ పోటీ సబబేనా...?
- సమాచార శాఖ మంత్రి సమన్వాయం పాటిస్తున్నారా...!
- ప్రభుత్వాలు ఇంత అచేతనంగా ఉన్నాయా...?
- సమాచార శాఖకు చెదలు పట్టిందా ..!
- పీఆర్ కు జీవోలే అండ..ఓ మధుకు ఎవరెవరో అండ దండ..?

# 2008లోనే సిఐఈగా ఓ మధు..!

## ఓ మధు...ఓ మధు ఆ ఎనిమిదేళ్లు

# ఏమైపోయాయి..?



(రామమోహన్ రెడ్డి) :

సమాచార శాఖలో పీఆర్ వింగ్ వర్సస్ ఇంజినీరింగ్ మధ్య జరుగుతున్న నాటకీయ పరిణామాలు చూస్తుంటే ప్రభుత్వాలు ఇంత అచేతనంగా ఉన్నాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక రాష్ట్ర ప్రభుత్వ పాలనకు మూలమైన అన్ని ప్రధాన శాఖలను సమన్వయ పరుచుకుంటూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలను చేరవేసే కీలకమైన శాఖలో ఇన్ని రకాల లుక లుకలుకలున్నాయని బహిర్గతం అవుతుంటే ఆహా ఇది కదా ప్రభుత్వాల తీరు అన్న చర్చకు దారి తీస్తోంది. కారణం రాష్ట్ర విభజన జరిగిన 16 సంవత్సరాల తరువాత పదవుల పందేరంలో ఓకే శాఖలో ఉన్న పీఆర్ వింగ్ ఇంజినీరింగ్ వింగ్ వారు తమ ఆధిపత్యం కోసం పడుతున్న పాట్లు చూస్తుంటే ఇదేమి ప్రజాస్వామ్య వ్యవస్థ అన్న మీమాంసకు ప్రజలు వచ్చేస్తున్నారని చెప్పడంలో సందేహం అక్కర్లేదు. అసలు నేడు ఈ రెండు విభాగాల్లో ఏర్పడిన ఏర్పడుతున్న వివాదాస్పద అంశంకు అసలు కారణంఎవరు ప్రభుత్వ జీవో లలో ఉన్నదేమిటీ రాష్ట్ర విభజన తర్వాత నేడు పీఆర్ వింగ్ తమ అస్తిస్వం కోల్పోయే పరిస్థితి వస్తుందని ఎందుకు ఆందోళన, ఆవేదన చెందుతుంది. ఇంజినీరింగ్ వి విభాగం వల్ల జరుగుతున్న నష్టం ఏమిటే ఇలా అనేక రకాలైన ప్రశ్నలు తలెత్తడం వెనుక దాగి ఉన్న వాస్తవం ఏమిటా అనే వివరాల్లోకి వెళితే...సంభ్రమాచ్చార్యానికి గురిచేస్తున్నాయి ప్రభుత్వ విధానాలు.

సమాచార శాఖ ఏర్పడిన తరువాత కాలంలో మాతృక 1969 మరియు 1992 వ సంవత్సరం జూన్ ఐదవ తేదీన జీవో 261 ప్రకారం పీఆర్ ఇంజినీరింగ్ విభాగాల క్యాటగిరిలు ఏర్పచడం జరిగింది.ఈ జీవో ప్రకారం పీఆర్ వింగ్ నుంచిమొదటి క్యాటగిరి లో డైరెక్టర్, రెండవ క్యాటగిరి జయింట్ డైరెక్టర్, మూడవ క్యాటగిరి నాటి రేడియో ఇంజినీర్ నేటి చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్,నాల్గవ క్యాటగిరి కింద పీఆర్ వింగ్ డిప్యూటీ డైరెక్టర్, ఐదవ క్యాటగిరి కింద రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ అంటే ఆసలైన రేడియో ఇంజినీర్,అరవ క్యాటగిరి కింద డిప్యూటీ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్,ఏడవ క్యాటగిరి అసిస్టెంట్ డైరెక్టర్, ఎనిమిదోవ క్యాటగిరి కింద ఎడిటర్ పీఆర్ వింగ్,తొమ్మిదోవ క్యాటగిరి కింద డిపిఆర్వో లుగా క్యాటగిరి లు చేశారు.అయితే అప్పుడు అడిషనల్ డైరెక్టర్ పోస్ట్ అనేది పుట్టలేదు.ఆ ఆలోచన అప్పట్లో చేయలేదు.

2 లో



### ఇరాన్ పై అమెరికా మళ్లీ

# కఠిన ఆంక్షలు

### చమురు ధరల పెరుగుదల

వాషింగ్టన్: ఇరు దేశాల మధ్య సంఘర్షణను ముగించే ఒప్పందంలో భాగంగా ఇరాన్ చమురు అమ్మకాలపై విధించిన ఆంక్షల మినహాయింపులను అమెరికా రద్దు చేసింది. గత నెలలో కుదిరిన మధ్యంతర ఒప్పందం ప్రకారం అంతర్జాతీయ మార్కెట్లో చమురు విక్రయించడానికి ఇరాన్‌కు మంజూరు చేసిన 60 రోజుల తాత్కాలిక ఆంక్షల మినహాయింపును రద్దు చేసినట్లు అమెరికా ట్రెజరీ శాఖ ప్రకటించింది. దీంతో, అమెరికా ఇరాన్‌పై కఠినమైన ఆర్థిక ఆంక్షలను వాస్తవంగా పునరుద్ధరించింది. ఈ ఆకస్మిక చర్యకు గల కారణాన్ని ట్రెజరీ అధికారులు స్పష్టం చేయలేదు. ప్రపంచ చమురు రవాణాకు ప్రధాన మార్గమైన హోర్ముజ్ జలసంధిలో మూడు చమురు ట్యాంకర్లపై దాడి జరిగినట్లు సైన్యం ధృవీకరించిన కొన్ని గంటల తర్వాత అమెరికా ఈ నిర్ణయాత్మక చర్య తీసుకుంది. అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధాన్ని శాశ్వతంగా ముగించేందుకు శాంతి ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో ఈ నౌకలపై దాడులు జరిగాయి.

- మిగతా 2లో..



### భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు..

- భారత మార్కెట్లలో భారీగా పతనమైన బంగారం, వెండి ధరలు
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గడమే ప్రధాన కారణం
- హైదరాబాద్‌లో తులం బంగారంపై సుమారు రూ. 2,000 తగ్గుదల
- కిలో వెండి ధర రూ. 6,000 వరకు క్షీణత

2 పేజీలో..

### భారత తూర్పుతీరంలో మారిటైమ్ వ్యాపారానికి

# ఏపీ అత్యంత అనుకూలం

### దుగరాజపట్నం షిప్ బిల్డింగ్ క్లస్టర్‌లో పెట్టుబడులు పెట్టండి

- ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డుతో కలిసి పనిచేసేందుకు ముందుకు రండి
- కొరియా మెరైన్ ఎక్విప్ మెంట్ అసోసియేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్

బుసాన్ (సౌత్ కొరియా): భారత తూర్పుతీరంలో మారిటైమ్ వ్యాపారానికి ఆంధ్రప్రదేశ్ అత్యంత అనుకూలమైన ప్రాంతం. 1053 కి.మీ.ల సుదూర తీరప్రాంతం కలిగి ఉంది. ఒక మేజర్, 5 నాన్ మేజర్ ఆపరేషనల్ పోర్టుల ద్వారా ప్రతిఏటా 330 మిలియన్ టన్నులకు పైగా సరుకుల రవాణా జరుగుతోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. కొరియా మెరైన్ ఎక్విప్ మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యాన బుసాన్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.



2 లో




# మీరే నా స్ఫూర్తి..
# మీ ఆశీస్సులే నా ధైర్యం

### వైసీపీ అధినేత జగన్

- తన తండ్రి జయంతి సందర్భంగా నివాళి అర్పించిన జగన్
- తన తండ్రి ఆశీస్సులే తన ధైర్యం అంటూ ట్వీట్
- మిస్ యూ నాన్నా అంటూ భావోద్వేగం

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి: దివంగత మహా నేత డాక్టర్ వైఎస్సార్‌కు వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళు లర్పించారు. మీరే నా స్ఫూర్తి.. మీ ఆశీస్సులే నా ధైర్యం.. మిస్ యూ నాన్నా.. అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

2 పేజీలో..



### జర్మనీలో తీవ్ర వడగాల్పులతో 5,000కు పైగా అదనపు

# మరణాలు

బెర్లిన్ : జర్మనీలో జూన్ నెల చివరలో సంభవించిన తీవ్ర వేడిగాలుల ప్రభావంతో 5,000కు పైగా అదనపు మరణాలు నమోదైనట్లు ప్రాథమిక గణాంకాలు మంగళవారం వెల్లడించాయి. ఫెడరల్ గణాంక కార్యాలయం డెస్టాటిస్ మంగళవారం విడుదల చేసిన నివేదిక ప్రకారం, జూన్ నెలలోని చివరి పూర్తి వారంలో నమోదైన మరణాల సంఖ్య 2022--

- మిగతా 2లో..

### మతాల మధ్య చిచ్చు

# పెట్టే యత్నం

- హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు
- వారికి జగన్ వత్తాసు పలకడం మరీ దారుణం
- మండిపడ్డ మంత్రులు ఆనం, సత్యకుమార్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : భారతీయులు, హిందువుల మనోభవాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేస్తున్న వారిని జగన్ సమర్థించడం, చిచ్చు పెట్టేలా చేయడం దారుణమని ఎపి మంత్రులు తీవ్రంగా మండిపడ్డారు. రాజకీయంగా ఉపయోగించుకునేందుకు ఇలాంటి నీచానికి దిగజారుతారా అని ప్రశ్నించారు. ఇలాంటి వారిని గొడ్డలి పార్టీ సమర్థించడం భారత రాజ్యాంగానికి తూట్లు పొడవడమేనని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

- మిగతా 2లో..





### విజయవాడలో మరోసారి ఎన్ఐఏ

# సోదాలు

- ఉగ్రవాద నెట్‌వర్క్‌పై దర్యాప్తు..
- గాంధీబొమ్మ సెంటర్‌లో ఇంట్లో తనిఖీలు

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: విజయవాడ నగరంలోని టౌన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వించిపేటలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు మరో సారి సోదాలు నిర్వహిస్తున్నారు.

వివరాలు 2లో..

# వైఎస్సార్‌కు మరణం లేదు

### ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల

- తన తండ్రి జయంతి సందర్భంగా నివాళి అర్పించిన షర్మిల
- వైఎస్ అమలు చేసిన పథకాలు ప్రతి గడపకు అందాయని ప్రశంస
- ఆయన మరణం తట్టుకోలేక 700 మంది ఆయనతో పాటే వెళ్లిపోయారని వ్యాఖ్య

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 'వైఎస్సార్ లెజెండరీ లీడర్. ఆయనకు మరణం లేదు' అని షర్మిల అన్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా కేవలం 5 ఏళ్లు మాత్రమే పని చేసినా...




2 పేజీలో..

ప్రజాభూమి
గురువారం, జూలై 9, 2026


# సంపాదకీయం

## కాళేశ్వరం కథ కంచికి చేరేదెలా ?

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎడతెగని పంచాయితీతో నష్టపోతున్నది రాష్ట్రప్రజలే. కాంగ్రెస్, బిఆర్ఎస్ ల మధ్య పంచాయితీ కారణంగా నీటిని కోల్పోతున్నాం. ఉన్న ప్రాజెక్టును ఉపయోగించుకునేలా చేసుకుని ముందుకు సాగడమే ఉత్తమం. అంతే తప్ప మళ్లీ తుమ్మడిహట్టి వద్ద కొత్త ప్రాజెక్ట్ అంటూ ప్రజాధనం వృధాచేయడం ఎంతమాత్రం సరికాదు. మేడిగడ్డ రిజర్వాయర్‌ను బాగు చేసుకోవడం, నీటిని వాడుకోవడం మినహా మరో గత్యంతరం లేదు. నిజానికి ఇక్కడ ప్రాజెక్ట్ నిర్మాణం కన్నా మించి ఖర్చు చేశారన్నది వాదన. అందుకు సంబంధించి మాత్రమే విచారణ సాగాలి. నిధులు దుర్వినియోగం జరిగితే నిలదీయాలి. నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు ముందుకు సాగాలి. దీన్ని ఇంకా తవ్వుతూ పోవడం వల్ల ఉపయోగం ఉండదన్నది గత రెండున్నరేళ్లుగా చూస్తున్నాం. నది తప్పు అంటే ..నీది తప్పు అంటూ ఇరు పార్టీల నేతలు పరస్పరం విమర్శించుకుంటూ..ఇది వారిద్దరి గొడవగా మార్చారు. ఇది ప్రజల సమస్య. తెలంగాణ ప్రజల సమస్య. ఖర్చు పెట్టిన డబ్బుకు న్యాయం చేయడం ముఖ్యం. అలాగే అవినీతి జరిగితే దానిపై పోరాడాలి. రెండున్నరేళ్లు గడిచినా ఇంచుమందం కూడా చర్య తీసుకోలేదు. అందువల్ల ప్రస్తుత పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను ఉపయోగించుకునేందుకు ఏంచేస్తే మంచిదో అదే చేయాలి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలతో కాలం వృధా చేయరాదు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ సీఎం కేసీఆర్‌కు ఓపెన్ ఛాలెంజ్ విసిరినా ఆయన సమాధానం చెప్పడని తేలిపోయింది. అసెంబ్లీలో గతంలోనూ చర్చ సాగింది. మరిన్ని చర్చలు చేయాలనుకోవడం సరికాదు. చర్చ కేవలం అవినీతిపైనే జరగాలి. కాళేశ్వరంలో ఎంతమేర అవినీతి జరిగిందన్నదే ముఖ్యం. అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా, రావడానికి కెసిఆర్ సిద్దంగా లేరు. ఇది జరగమెరిగిన సత్యం. కాళేశ్వరంపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ అన్నది, అవినీతిపైనే సాగితే మంచిది. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ల బాధ్యతను చేపట్టాలి. అలా చేసినా ఉపయోగామా లేదా అన్నది ఆలోచన చేయాలి. లక్షకోట్లను ఖర్చు చేశారు కనుక దానితో నీటిని ఉపయోగిం చుకునే శక్తి ఉంటుందా లేద అన్నది నిపుణులతో చర్చించాలి. కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయకపోవడం వల్లే అది నిరుపయోగంగా మారింది. ప్రస్తుతానికి బ్యారేజీల్లో నీళ్లు నింపి ఎత్తిపోయాలని నిపుణుల కమిటీ చెప్పిందంటున్న సిఎం రేవంత్, దానిని ఎలా వయబుల్ చేస్తారో ప్రజలకు తెలియ చేయాలి. అంతే తప్ప మళ్లీ తుమ్మడిహట్టి అంటూ ప్రజలను మరోమారు ప్రాజెక్టుల పేరుతో ముంచరాదు. ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా కాంగ్రెస్ చిత్తశుద్దిని చాటుకోవాలి. కాళేశ్వరంలో ఒకవేళ బలవంతంగా నీళ్లు నింపితే బ్యారేజీలు పూర్తిగా కూలిపోతాయని అంటున్నారు. భద్రాచలం నగరం మునిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అది నిజమే అయితే న ఇపుణుల కమిటీ నివేదికలను బయటపెట్టాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్క నీరు తీసుకోకుండానే.. తాము అధికారంలోకి వచ్చాక వేల కోట్ల అప్పులు కట్టాల్సి వచ్చిందని సిఎం రేవంత్ అంటున్నారు. ఇదే సందర్భంలో అప్పలను తగ్గించుకోవడం, ఉచిత పథకాలను సమీక్షించడం కూడా చేయాలి. అదేపనిగా అప్పలు చేస్తూ పోతే రాష్ట్రం భరించే శక్తి కోల్పోతుందని గుర్తించాలి. నిపుణుల కంటే ఎవరు మంచి సలహాలు ఇచ్చినా తీసుకుంటామని చెబుతున్న రేవంత్ రెడ్డి ముందుగా ఆ పని చేయాలి. ఇప్పటికే ఎల్‌నినో వల్ల వర్షాలు వెనక్కి పోయాయి. గోదావరిలో ఇప్పడే కొద్దిగా న ఈరు వస్తోంది. ఎగువన మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు నీరు వస్తోంది. దీనిని ఒడిసి పట్టుకుని చెరువులు, ప్రాజెక్టులు నింపుకుంటేనే రైతులకు నీరు అందుతుంది. తాగునీటికి పరిష్కారం దక్కుతుంది. కేసీఆర్ చేసిన తప్పలకు తెలంగాణ ప్రజలకు శిక్ష పడకూడదు. ప్రజా సొమ్ము గోదారి పాలు కాకుండా కాపాడటమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి అందుకు అనుగుణంగ ఆనడచుకోవాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లోపాలు, ప్రస్తుత పరిస్థితులు, ప్రాజెక్టు రీడిజైన్, నిర్మాణంలో అవినీతి వంటి అంశాలను ఇంకా చర్చించడం వల్ల లాభం లేదు. నిత్యం అదే విషయం ప్రస్తావించకుండా ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. రూ.38 వేల కోట్లు ఖర్చయ్యే ప్రాజెక్టును రూ.లక్ష కోట్లకు పెంచారని సీఎం రేవంత్ విమర్శించారు. నివేదిక మారినా ఆయకట్టు ఏ మాత్రం మారలేదన్నారు. ప్రాజెక్టుపై కొన్ని అపోహలను ప్రతిపక్షం సృష్టించిందని, అవి తప్పని అన్ని ఆధారాలతో సహా చూపించామన్నారు. ఈ మేరకు కాళేశ్వరంపై నిపుణుల కమిటీ నివేదికను ప్రజల ముందుంచామని రేవంత్ పేర్కొన్నారు. అదే నిజమయితే ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై పోరాడాలి. నిధులు ఎక్కడ దారి మళ్లాయో గుర్తించాలి. తుమ్మిడిహెట్టి ద్వారా తాగు, సాగునీరు, పరిశ్రమల కు నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పడం ఇప్పడు సాధ్యం అయ్యే పనికాదు. తుమ్మడి హట్టికి మహారాష్ట్రలోని కొన్నిగ్రామాలు ముంపునకు గురవుతాయని అభ్యంతరాలు వచ్చాయి కనుకనే మహారాష్ట్ర దీనికి అంగీకరించలేదు. విభజనకు ముందే ఈ పనిచేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోయింది. ఏది ఏమైనా అటు కాంగ్రెస్, ఇటు బిఆర్ఎస్ అబద్దాలతో మభ్యపెట్టడం ద్వారా ప్రజాధనాన్ని వృధా చేయరాదు. కాళేశ్వరానికి ఇక ఓ మంచి ముగింపు తీసుకుని రావడం ఉత్తమం.

## 'మీరే నా స్ఫూర్తి.. మీ ఆశీస్సులే నా ధైర్యం'

వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న ఫోటోలను వైఎస్ జగన్ పోస్టు చేశారు.

దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద కుటుంబ సభ్యులు, వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు. వైఎస్ జగన్ కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్సార్ ఘాట్ వద్ద పూలమాలలు ఉంచి మహానేతకు అంజలి ఘటించారు. అనంతరం మత పెద్దలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. వైఎస్ విజయమ్మ, వైఎస్ భారతి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వైఎస్సార్ ఘాట్ వద్ద పూలమాలలు ఉంచి మహానేతకు అంజలి ఘటించారు. పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, ఆరోగ్య సేవలు, విద్యావకాశాలు, సాగునీటి ప్రాజెక్టులు వంటి రంగాల్లో మహానేత డాక్టర్ వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని నేతలు పేర్కొన్నారు. ప్రజల కోసం ఆలోచించిన నాయకుడిగా, ప్రజల హృదయాల్లో నిలిచిన మహానేతగా వైఎస్సార్ ఎప్పటికీ స్ఫూర్తిదాయకుడని అన్నారు.

## భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు..

**న్యూఢిల్లీ :** భారత మార్కెట్లలో బుధవారం బంగారం, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి. పశ్చిమాసియాలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు సడలడం, తదనుగుణంగా అంతర్జాతీయ మార్కెట్లలో చోటుచేసుకున్న మార్పులే ఇందుకు ప్రధాన కారణమయ్యాయి. హైదరాబాద్‌లో బుధవారం మధ్యాహ్న సమయానికి 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర సుమారు రూ. 2,000 తగ్గి రూ. 1,46,730 వద్ద నిలిచింది. వెండి ధరలో మరింత పతనం నమోదైంది. కిలో వెండి ధర దాదాపు రూ. 6,000 క్షీణించి రూ. 2.28 లక్షలకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్లలో ఔన్సు బంగారం ధర 4,200 డాలర్ల సమీపం నుంచి తగ్గి 4,049 డాలర్ల వద్ద కదలాడుతోంది. ఔన్సు వెండి 58.40 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. భారత ఫ్యూచర్స్ మార్కెట్లలోనూ ఇదే ధోరణి కొనసాగింది. ఎంసీఎక్స్ మార్కెట్‌లో ఆగస్టు గోల్డ్ ఫ్యూచర్స్ 1.5 శాతం మేర నష్టపోగా, సెప్టెంబర్ సిల్వర్ ఫ్యూచర్స్ 3 శాతానికి పైగా క్షీణించాయి. ఇరాన్‌తో కాల్పుల విరమణ లేదా తాత్కాలిక శాంతి ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన అనంతరం ధరల్లో ఈ దిద్దుబాటు చోటుచేసుకుంది. ఈ పరిణామంతో పశ్చిమాసియాలో అనిశ్చితి తగ్గింది. దీంతో ఇన్వెస్టర్లు బంగారం, వెండి వంటి సురక్షిత పెట్టుబడుల నుంచి తమ దృష్టిని మళ్లించడంతో ధరలు తగ్గుముఖం పట్టాయి.

# ఓ మధు.. ఓ మధు ఆ ఎనిమిదేళ్లు ఏమైపోయాయ్..?

ఆ తరువాత మాతృక జీవో 1969 మరియు 1992 వ సంవత్సరం సెప్టెంబర్ రెండవ తేదీన అడిషనల్ డైరెక్టర్ పదవి ని క్రియేట్ చేయడం కోసం జీవో 473ను విడుదల చేసారు. ఈ జీవో ప్రకారం పీఆర్ వింగ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ జాయింట్ డైరెక్టర్ పబ్లిసిటీ సెల్ విభాగం, మరో జాయింట్ డైరెక్టర్ ప్రెస్ విభాగం నుంచి తమ జాయింట్ డైరెక్టర్ హోదాలు ఇక వద్దని ప్రభుత్వానికి సరెండర్ చేయడం వలన అడిషనల్ డైరెక్టర్ పోస్ట్ క్రియేట్ అవ్వడం జరిగింది. ఇక్కడ పీఆర్ వింగ్ వారే తమ రెండు పదోన్నతులను వదులుకోవడం జరిగిందని చెప్పాలి. ఇంజినీరింగ్ విభాగం వారి ప్రస్తావన ఎక్కడా కనిపించలేదు, వినిపించలేదని చెప్పాలి.

ఏదయితే 473 జీవో విడుదల అయ్యిందో దానికి అనుసంధానంగా జీవో 557 ద్వారా అడిషనల్ డైరెక్టర్ పోస్టులోకి పదోన్నతుల క్రమానికి మార్గదర్శకాలు చేసింది. సీనియర్ జాయింట్ డైరెక్టర్ అప్గ్రేడ్ ద్వారా అడిషనల్ డైరెక్టర్ అవ్వచ్చు అన్న స్పష్టత ఇవ్వడం జరిగింది. ఇక్కడ కూడా ఇంజినీరింగ్ విభాగం ప్రస్తావన ఎక్కడా చూపలేదు. ఆ తరవాత ఇంజినీరింగ్ విభాగం సవరణ అంటే "వీవ్ప్రశీస శీట ాూజూశీఱఅవత్" ద్వారా తమ విభాగం కూడా క్యాటగిరీ 1గా పరిగణనలోకి తీసుకోవాలని కోరి జీవో 542 సాధించి తమ ఉనికిని చాటుకున్నారు .అయితే సదరు జీవో మరొక ముఖ్యమైన విషయాన్ని స్పష్టం చేసింది. అడిషనల్ డైరెక్టర్ అయ్యేవారికి జర్నలిజం ఉండాలని. ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనల మేరకు ఏదయిన డిగ్రీ తో పాటు జర్నలిజం ఉంటేనే డిపిఆర్వో ఉద్యోగంలో చేరాలని ఉంది. ఇక్కడ ఇంజినీరింగ్ విభాగంలో జర్నలిజం అనేది లేదు. ఈ సవరణ ప్రకారం క్యాటగిరి-3 కింద చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీరింగ్ రావడం జరిగింది. ఆ తరువాత 1993 వ సంవత్సరం అక్టోబర్ 14న జీవో 541 ప్రకారం రేడియో ఇంజినీర్ నుంచి రూపాంతరం చెంది చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ గా మార్చుకున్నారు.

ఆ తరువాత పరిణామ క్రమంలో 1996 సెప్టెంబర్ తొమ్మిదోవ తేదీన జీవో 397 ప్రకారం రేడియో ఇంజినీర్ ను పూర్తిగా ప్రభుత్వం రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇంతవరకు బాగానే ఉన్నా ఇక అసలు కథ ఇప్పుడే అచ్చర్యం కలిగిస్తుందని చెప్పాలి. ఎలా అంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పీఆర్ ,ఇంజినీరింగ్ విభాగంలో ఎలాంటి అలమరికలు లేకుండా సాగింది. ప్రస్తుతం వార్తల్లో నిలుస్తున్న చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఓ మధు సూధన ప్రస్తానం పై చర్చ కు దారితీస్తుంది. ఎలా అంటే 2008 లోనే ఓ మధుసూదన చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ గా బాధ్యతలు స్వీకరించారు. అయితే ఆయన మాతృ శాఖలో కాకుండా డిప్యుటేషన్ పై అనేక శాఖలలో పనిచేయడం జరిగింది. అయితే 2016 లో సెర్ప్ నుంచి ఓ మధుసూధన తన మాతృ శాఖకు వస్తున్న సందర్భంలో సమాచార శాఖ లో చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ గా ఉన్న ఓ మధు డిప్యుటేషన్ అయ్యాక సెర్ప్ నుంచి రిలీవ్ అయ్యి తిరిగి ఐ అండ్ పీఆర్ అంటే మాతృ శాఖకు వచ్చే క్రమంలో 2016 వ సంవత్సరం అక్టోబర్ 31 వ తేదీన జీవో 212 ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. ఈ జీవో ప్రకారం నేరుగా సీఐ ఈ పోస్ట్ ఇవ్వడం కుదరదని ఉద్యోగం కోసం వేచిచూస్తున్న ధోరణిని చూపించ్ దానికి కొన్ని నెలలు తన ఉద్యోగం కల్పించాలనే నాటకీయ పరిణామాలు జరిగాయన్న విమర్శలు ఉన్నాయి. అయితే ఈ జీవో లోనే అనేక రకాల ప్రశ్నలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయని చెప్పాల్సి వస్తుంది. ఏమిటయ్యా అంటే అప్పటికే చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ క్యాడర్ లో సెర్ప్ లో డిప్యుటేష్ లో ఉన్న ఓ మధు ను తిరిగి చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ గా తీసుకోవాలని అయితే ఆ పోస్ట్ విభజన చట్టం ప్రకారం డైరెక్టర్ పోస్ట్ తో పాటు సీఐ ఈ ను కుడా తెలంగాణ కు కేటాయించడం జరిగింది కాబట్టి ఏపీ లో సీఐ ఈ ని తీసుకోవడం కుదరని అందుకోసం కొత్త సీఐ ఈ పోస్ట్ క్రియేట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖలో ఉన్న ఐ అండ్ పీఆర్ ఓ మధు కోసం ఫైల్ నడిపించి చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ పోస్ట్ క్రియేట్ చేయడం జరిగింది. ఇందులో నాటి పరిపాలన విభాగంలో ఉన్న కీలక అధికారులు ఓ మధు తో లోపాయి కారి ఒప్పందం కుదుర్చుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యము కారణంగా మూలంగా 2016 కామన్ సీనియారిటీ ప్రకారం ఓ మధు సీనియర్ గా ఉన్నానని తననే అడిషనల్ డైరెక్టర్ గా ఇవ్వాలని ప్రభుత్వం ముందు ప్రతిపాదనలు ఉంచి నట్లు ఆ శాఖలో చర్చ జరుగుతోంది.

అయితే ఇక్కడే భిన్నమైన వాదనలు, అభిప్రాయాలు, అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు పీఆర్ వింగ్ వారు. జీవో 212 నే ఎంత లోపభూయిష్టంగా ఉందని అందులో మూడు రకాల ప్రశ్నలు ,సమాదానాలు వ్యక్తపరిచారు. సెర్ప్ నుంచి మాతృ శాఖకు బదిలీ చేస్తున్నప్పటికే ఓ మధు చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ హోదా వ్యక్తపరుస్తూ ఆ పోస్ట్ తెలంగాణ కు కేటాయించడం జరిగింది ఇప్పుడు ఇక్కడ అంటే ఏపీ లో లేదంటూ కొత్త సీఐ ఈ పోస్ట్ క్రియేట్ చేసారన్నది పీఆర్ వింగ్ వాదనకు సంబంధిత జీవో నే ప్రామానికంగా నిలిస్తుంది. 2016 లోనే సీఐ ఈ గా ఓ మధు సినియారిటీ ని డిక్లర్ చేస్తూ ఈ నెల 3వ తేదీన జీవో 1319 ని ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది.

అలాంటప్పుడు 2008 నుంచి 2016వరకు చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ గా పొందిన వేతనాలు, ఇతర అలవెన్స్ లు, ప్రభుత్వం నుండి పొందిన లబ్ది ఇవన్నీ కూడా తిరిగి ప్రభుత్వానికి చెల్లిస్తారా లేక ప్రభుత్వమే రికవరీ చేస్తుందా అన్న ప్రశ్న నేడు ఉత్పన్నమవుతోంది. అలాగే 2016 సిఐ ఈ గా లో ఉన్నప్పుడు మళ్లీ సీఐ ఈ గా పోస్ట్ కావాలని అడగడం వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటి. ఏపీ లో లేని సీఐ ఈ పోస్ట్ తో తిరిగి రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ గా రివర్సన్ ఎందుకు చేయలేదనే భిన్నమైన వాదనలు కూడా కూడా ఉన్నాయి. దీనితో పాటు పూర్వపు తేదీ అమలు అంటే 2008 నుంచి అడిగిన సీనియారిటీ చెల్లదని ప్రభుత్వం తిరస్కరించిన నేపథ్యంలో 2016 నుంచి సీనియారిటీ కోరడం చక చకా మధు ఫైల్ పై సమాచార శాఖా మంత్రి, సంబంధిత అధికారులు సంతకాలు చేసారన్నది తెలుస్తోంది. అయితే ప్రభుత్వం 2008 సీనియారిటీ ని ఎందుకు వద్దని తిరస్కరణ చేసింది అన్నది కూడా సంబంధిత అధికారులు కానీ మంత్రి కార్యాలయం ఎందుకు పునః పరిశీలన చేయలేదనే వాదం కూడా బహిర్గతమవుతోంది. అలాగే 2008 నుంచి 2016 వరకు అనేక ఇతర డిపార్ట్ మెంట్ లలోనే డిప్యుటేషన్ పై నే ఉండడం జరిగిందని కారణం ఇక్కడ సిఐ ఈ పోస్ట్ లేక పోతే రివర్సన్ లో రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ వెళ్ళాల్సి వస్తుందనే అభియోగాలు కూడా ఉన్నాయి. ఇవన్నీ వదిలి

పీఆర్ వింగ్ త్యాగం చేసిన రెండు జేడీ పోస్ట్ ల వల్ల అడిషనల్ డైరెక్టర్ పోస్ట్ వస్తే ఆ పోస్ట్ సంబంధిత మంత్రి అండదండ ఇతర సామాజిక వర్గ సమీకరణాలు తోడై ఇంజినీరింగ్ విభాగం ఇస్తే 34 సంవత్సరాలుగా పీఆర్ వింగ్ లో ఎంతో పదోన్నతులు కోల్పోయి ఇప్పుడు ఎటు వంటి పోస్ట్ లు సరెండర్ చేయని ఇంజినీరింగ్ వారికి ఈ ప్రబుత్వం ప్రాధాన్యత ఇస్తామంటే తమ అస్తిస్వం కోల్పోవాల్సి వస్తుందని అలాంటప్పుడు తమ అస్తిస్వం కోల్పోయే సమస్యే లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది పీఆర్ వింగ్ నుంచి.80 శాతం ఉన్నపిఆర్ వింగ్ విభాగం, త్యాగాన్ని కూడా విస్మరించి 20 శాతం ఉండి ఏ పోస్ట్ వదులుకోలేని ఇంజినీరింగ్ విభాగంకు సమర్థిస్తే పీఆర్ వింగ్ నుంచి ప్రభుత్వానికి నిరసన సెగ తగిలే అవకాశాలు ఉన్నాయన్న అనుమానం కలుగుతోంది. మరి ప్రభుత్వం ఈ నెల మూడవ తేదీన వెలు వర్చిన సీనియారిటీ పై పీఆర్ వింగ్ నుంచి అభ్యంతరాలను తీసుకుని పునఃపరిశీలన చేస్తుందా లేక సంబంధిత అధికారులు లోపభూయిష్టం, ఓ మధు కు ఉన్న సామాజిక రాజకీయ, ఇతర పలుకుబడి కి జై కొట్టి పీఆర్ వింగ్ నోట్లో మట్టి కొడతారా అన్న అనేక రకాల ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. మరి ప్రభుత్వం ఏలాంటి నిర్ణయం ఎవరి వైపు తీసుకుంటారో అన్నది వేచిచూడక తప్పని పరిస్థితి.

# భారత తూర్పుతీరంలో మారిటైమ్ వ్యాపారానికి ఏపీ అత్యంత అనుకూలం

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఏపీలో మరో 4 గ్రీన్ ఫీల్డ్ పోర్టులు నిర్మాణంలో ఉన్నాయి. 1.10 లక్షల ఎకరాలకు పైగా ఇండస్ట్రియల్ ల్యాండ్ బ్యాంక్ ఏపీలో అందుబాటులో ఉంది. ప్రతి 50 కి.మీ.లకు ఒక ఓడరేవు/షిప్ యార్డ్/ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.

భారత్ లో మొట్టమొదటి స్టేట్ అప్రూవ్డ్ షిప్ బిల్డింగ్ క్లస్టర్ దుగరాజపట్నంలో రూ. 30వేల కోట్లతో 3,488 ఎకరాల్లో నిర్మితమవుతోంది. దీనిని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సంయుక్తంగా విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (వీసీఐసీ)లో అభివృద్ధి చేస్తున్న ఈ క్లస్టర్ శ్రీసిటీ, కృష్ణపట్నం పోర్టులకు సమీపంలో ఉండటంతోపాటు కనెక్టివిటీ కలిగి ఉంది. భారతీయ ఎగుమతి మార్కెట్ల కోసం కొరియన్ పరికరాలను స్థానికీకరించడానికి, ప్లగ్-అండ్-ప్లే మౌలిక సదుపాయాలు, ఉమ్మడి సౌకర్యాల ఏర్పాటుకు కొరియా మెరైన్ ఎక్విప్ మెంట్ అసోసియేషన్ ప్రతినిధులకు ఆహ్వానం పలుకుతున్నాం. దుగరాజపట్నం షిప్ బిల్డింగ్ క్లస్టర్ లో టెస్టింగ్/సర్టిఫికేషన్ ల్యాబ్ లతో పాటు ఇంజన్లు, ప్రొపల్షన్, నావిగేషన్, డెక్ మెషినరీ, ఎలక్ట్రికల్స్, అవుట్‌ఫిట్టింగ్, ప్రత్యేక మెరైన్ పరికరాల తయారీ, అనుబంధ పార్కును ఏర్పాటు చేయాల్సిందిగా ఖూవీజూా సభ్యులను స్వాగతిస్తున్నట్లు లోకేష్ పేర్కొన్నారు.

భారతదేశంలో సుమారు ఖూవ12.3 బిలియన్ల నౌకా నిర్మాణ ఆర్డర్లు ఉన్నాయి. ఇప్పటికీ 93% అంతర్జాతీయ సరుకు రవాణా విదేశీ నౌకల ద్వారానే జరుగుతోంది. తీరప్రాంత నౌకలలో 50% 20 ఏళ్లకు పైబడినవి, పరిధిలోని 112 నౌకలు, విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్‌లో నౌకల మరమ్మతులకు డిమాండ్ ఉంది. భారత ప్రభుత్వం రూ. 70వేల కోట్ల మారిటైమ్ ప్యాకేజీ ప్రకటించింది. ఇందులో భాగంగా ఒక్కొక్క నౌకా నిర్మాణానికి 15నుంచి 25 శాతం ఆర్థిక సాయం అందుతోంది. రూ. 25వేల కోట్ల మారిటైమ్ డెవలప్ మెంట్ ఫండ్ ద్వారా కొత్త యార్డులకు మూలధన వ్యయంలో 25శాతం వరకు గ్రాంట్ల రూపంలో అందుతోంది. నౌకా నిర్మాణానికి మౌలిక సదుపాయాల హోదా లభిస్తోంది.

ఆంధ్రప్రదేశ్ లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలను చేతల్లో అమలు చేసి చూపిస్తున్నాం. కియా (US$2 బిలియన్లు, సుమారు 24 నెలల్లో ట్రయల్ ప్రొడక్షన్), ఎల్జీ ఎలక్ట్రానిక్స్ (శ్రీసిటీ, ఒక సంవత్సరంలోపే శంకుస్థాపన),(ఖూవ15.3 బిలియన్లు, 17 నెలల్లో శంకుస్థాపన) ప్రాజెక్టులు ఇందుకు నిదర్శనం. కొరియన్ కంపెనీలు ఇప్పటికే శ్రీసిటీలో పనిచేస్తున్నాయి, చెన్నై రీజియన్ లో మరో 50 కంపెనీల వరకు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేక కొరియా మెరైన్ ఎక్విప్ మెంట్ డెస్క్, ఇండియా షిప్ టెక్నాలజీ సెంటర్, ఉమ్మడి నైపుణ్య శిక్షణ, ఆర్ అండ్ డీ సంస్థల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు తో భాగస్వామ్యం వహించాల్సిందిగా కొరియా మెరైన్ ఎక్విప్ మెంట్ అసోసియేషన్ ప్రతినిధులకు మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో హాన్లా ఐఎంస్, హ్యుందయ్ వెల్డింగ్, డేసన్ షిప్ యార్డు, సన్ బో ఇండస్ట్రీస్, ఓరియంటల్ ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఫైన్ కొరియా, జేవో ఇంజనీరింగ్ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జర్మనీలో తీవ్ర వడగాల్పులతో 5,000కు పైగా అదనపు మరణాలు

2025 మధ్యకాలపు అదే వారాల మధ్యస్థ మరణాల కంటే 5,486 అధికంగా ఉంది.

ఆ వారంలో దేశవ్యాప్తంగా తీవ్రమైన వడగాలులు కొనసాగగా, ఉష్ణోగ్రతలు 41.7 డిగ్రీల సెల్సియస్ (107.1 డిగ్రీల ఫారెన్‌హీట్)కు చేరుకుని జాతీయ రికార్డును నమోదు చేశాయి. ఈ అసాధారణ ఉష్ణోగ్రతల ప్రభావమే అదనపు మరణాలకు ప్రధాన కారణంగా నిపుణులు భావిస్తున్నారు. వేడి సంబంధిత మరణాలపై సమగ్ర అంచనాను జర్మనీకి చెందిన రాబర్ట్ కోచ్ ఇన్‌స్టిట్యూట్ (ఆర్‌కెఐ) ఈ వారం చివర్లో విడుదల చేయనుంది. ఈ గణాంకాలు యూరప్ అంతటా కొనసాగుతున్న తీవ్రమైన ఉష్ణోగ్రతల వల్ల కలుగుతున్న ప్రాణనష్టానికి తాజా నిదర్శనంగా నిలుస్తున్నాయి. ప్రపంచంలో అత్యంత వేగంగా వేడెక్కుతున్న ఖండంగా మారుతున్న యూరప్‌లో వాతావరణ మార్పుల ప్రభావంతో వడగాలుల తీవ్రత, ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీంతో ప్రజారోగ్యంతో పాటు రవాణా, విద్యుత్ వ్యవస్థలపైనా తీవ్ర ప్రభావం పడుతోంది. స్పెయిన్, ఫ్రాన్స్‌లలో కూడా ఇటీవల వేల సంఖ్యలో వేడి సంబంధిత మరణాలు నమోదైనట్లు నివేదికలు సూచిస్తున్నాయి.

అధిక మరణాలకు వేడికి మధ్య సంబంధం ఉందని హెల్మ్‌హోల్ట్జ్ మ్యూనిచ్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ డిప్యూటీ డైరెక్టర్ అలెగ్జాంద్రా ష్నైడర్ పేర్కొన్నారు. 2003లో యూరప్‌ను తాకిన తీవ్ర వడగాలుల సమయంలో కూడా అధిక ఉష్ణోగ్రతలు నమోదైన రోజుల్లోనే కాకుండా, ఆ తర్వాతి రోజుల్లో కూడా మరణాల సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. సాధారణంగా ఆరోగ్యంగా వున్నవారు వేడిని తట్టుకునే సామర్థ్యం కలిగి ఉన్నప్పటికీ, ఇప్పటికే అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు, వృద్ధులు, శిశువులు, అలాగే సామాజికంగా ఒంటరిగా జీవించే వ్యక్తులపై తీవ్ర ప్రమాదం ఉంటుందని అన్నారు. వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సి వుందని, తగిన వైద్య చికిత్స అవసరమని ఆమె పేర్కొన్నారు.

**యూరప్‌లోనూ అధిక ఉష్ణోగ్రతలు :** యూరప్‌లో మరోసారి తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రస్తుతం ఫ్రాన్స్ వడగాల్పులకు కేంద్రంగా మారగా, జర్మనీలో కూడా ఈ వారం, వచ్చే వారం సాధారణ స్థాయికంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. వాతావరణ మార్పుల నేపథ్యంలో వడగాల్పుల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. ప్రభుత్వాలు సమర్థవంతమైన వేడి నిర్వహణ ప్రణాళికలను అమలు చేయాల్సిన అవసరం ఉందని సూచించింది.

# మతాల మధ్య చిచ్చు పెట్టే యత్నం



ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తూ రాజ్యాంగానికి పెడర్థాలు తీసి ప్రజల మనోభవాలను దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. సమాజాన్ని తమవైపు తిప్పుకోవడానికి మత విద్వేషాలు రెచ్చగొడతారా అని మంత్రి ఆనం ప్రశ్నించారు. ఒక వ్యక్తి రావణ్ పేరుతో హిందువుల మనోభవాలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తూ పీఠాధిపతులను కూడా విమర్శించే స్థాయికి జగన్ అండ్ కో వెళ్లిపోయారని మండిపడ్డారు. ఇలాంటి వాటిని ప్రోత్సహించాలని రాజారెడ్డి రాజ్యాంగంలో రాసుకున్నారా? అని ప్రశ్నించారు. సామాన్యుల మనుగడను దెబ్బతీసే ప్రయత్నాన్ని ప్రోత్సహిస్తున్న జగన్ రెడ్డి వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్టికల్ 19(1ఏ) భావస్వేచ్ఛను ప్రతి ఒక్కరికీ కల్పించినట్లే... మత విశ్వాసాలను, స్వేచ్ఛను పరిరక్షించే హక్కులను రాజ్యాంగం కల్పించిందని మంత్రి ఆనం తెలిపారు. రాజ్యాంగం ఇవ్వని భావ ప్రకటన స్వేచ్ఛ తమకుందని చెప్పుకుంటూ అనేక వర్గాలను, మతాలను వేరు చేయాలని జోసఫ్ రావణ్ అనే వ్యక్తి ద్వారా జగనే చేయిస్తున్నారని ఆరోపించారు. మతాలను అగౌరవపరచమని ఏ రాజ్యాంగం చెప్పిందో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వారిపై చట్టాలు తన పని తాను చేసుకోవాల్సి ఉందని మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. కులమత విద్వేషాలు పెంచేలా చేస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. రాజకీయంగా సానుకూల వాతావరణం ఉన్నప్పుడు లబ్ది పొందాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చట్ట పరిధిలో మత విద్వేషాలు రేకెత్తిస్తున్న వారిపై చర్యలు తప్పవన్నారు. పక్క రాష్ట్రాల నుంచి వీడియో మెసేజ్‌లు పంపుతూ విద్వేషాలు రేకిస్తున్నారని ఆరోపించారు. హిందుత్వ మూలాలు దెబ్బతీసేలా కుట్రపూరితంగా జగన్ మాట్లాడారంటూ విరుచుకుపడ్డారు. విద్వేషాలకు ఊతమిచ్చేలా నటుడు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. జగన్ హయాంలో మూడు ప్రాంతాలనూ అభివృద్ధి చేయలేదని మంత్రి విమర్శించారు. మావిగన్ అనే అసంబద్ధమైన వాదన తీసుకొచ్చారన్నారు. పొంతన లేకుండా మాట్లాడుతున్న మాటలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. స్థానిక ఎన్నికల కోసం ప్రత్యేక ఆలోచనలు జరుగుతున్నాయని.. స్థానిక ఎన్నికల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధిపై ముందుకెళతామని చెప్పారు. త్వరలోనే స్థానిక ఎన్నికల్లో ఎవరు.. ఎక్కడ పోటీ చేయాలనే దానిపై పార్టీ అధినాయకత్వాలు నిర్ణయిస్తాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## ఇరాన్ పై అమెరికా మళ్లీ కఠిన ఆంక్షలు

నౌకలను వెళ్లనివ్వడానికి అమెరికా సాయుధ బలగాలను ఉపయోగించే ప్రయత్నాన్ని ఇరాన్ ప్రతిఘటించింది. తాత్కాలికంగా ఎత్తివేసిన ఆంక్షలను అమెరికా మరింత కఠినతరం చేయడం ఈ ప్రాంతంలో దౌత్య చర్చలను మరింత క్లిష్టతరం చేస్తుందని, అలాగే అంతర్జాతీయ చమురు ధరలలో భారీ హెచ్చుతగ్గులకు కారణం కాగలదని అంతర్జాతీయ పరిశీలకులు భావిస్తున్నారు. అవగాహన ఒప్పందాన్ని అమెరికా ఉల్లంఘించిందని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి ఖాసెమ్ గరీబాబాది ఆరోపించారు. లెబనాన్ నుండి ఇజ్రాయిల్ తన సైన్యాన్ని ఉపసంహరించుకోకపోవడం, ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా చేసిన ప్రకటనలే ఈ ఒప్పంద ఉల్లంఘనకు కారణాలని ఆయన 'ఎక్స్' వేదిక ద్వారా తెలిపారు . తమ జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు

.**చమురు ధరల పెరుగుదల :** ఇరాన్‌పై విధించిన చమురు ఆంక్షలపై ఇచ్చిన రాయితీలను రద్దు చేయడంతో, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు 5 శాతానికి పైగా పెరిగాయి. అంతర్జాతీయ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ ధర 5.5 శాతం పెరిగి బ్యారెల్‌కు 75 డాలర్లకు పైగా చేరింది.

## వైఎస్సార్ కు మరణం లేదు

ఆయన చేసిన అభివృద్ధి, అమలు చేసిన పథకాలు రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి గడపకు అందాయని ప్రశంసించారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి పథకాలను వైఎస్సార్ మనసు పెట్టి అమలు చేశారని తెలిపారు. ఆయన మరణాన్ని తట్టుకోలేక ఆ సమయంలో 700 మంది ఆయన వెంటే వెళ్లిపోయారని అన్నారు.

## విజయవాడలో మరోసారి ఎన్ఐఏ సోదాలు

గురువారం ఉదయం నుంచి గాంధీబొమ్మ సెంటర్‌లోని ఓ నివాసంలో ఎన్ఐఏ బృందం విస్తృతంగా తనిఖీలు చేపట్టింది. ఆన్‌లైన్ ద్వారా ఉగ్రవాద నెట్‌వర్క్‌ను విస్తరింపజేస్తున్నారనే అనుమానాల నేపథ్యంలో ఈ సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. వించిపేట ప్రాంతంలో ఉగ్రవాద అనుమానితుల ఇళ్లలో ఎన్ఐఏ సోదాలు నిర్వహించడం ఇది వరుసగా మూడోసారి కావడం గమనార్హం. ఈ ఏడాది మార్చి, మే నెలల్లో ఇదే ప్రాంతంలో నిర్వహించిన సోదాల అనంతరం నలుగురు అనుమానితులను ఎన్ఐఏ అరెస్టు చేసింది. తాజా తనిఖీలతో వించిపేట ప్రాంతంలో మరోసారి ఉగ్రవాద కార్యకలాపాలపై కలకలం నెలకొంది.

# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

గురువారం, జులై 09, 2026




# పేదలకు సరళీకృత పరిపాలన, రెవెన్యూ సంస్కరణలే ప్రభుత్వ లక్ష్యం





**ఉయ్యూరులో నూతన తహసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్**

**కలెక్టర్ డీకే బాలాజి, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, పెనమలూరు శాసనసభ్యుడు బోడె ప్రసాద్ తదితరులతో కలిసి ప్రారంభోత్సవం చేసిన మంత్రి**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

రాష్ట్రంలో పేదలకు హక్కులు కల్పిస్తూ, పారదర్శకమైన, సరళీకృతమైన రెవెన్యూ పరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రెవెన్యూ, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అన గాని సత్యప్రసాద్ అన్నారు. ఉయ్యూరు మండలంలో నూతనంగా నిర్మించిన ఉయ్యూరు తహసి ల్దార్ కార్యాలయ భవనాన్ని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ బుధవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజి, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు బోడె ప్రసాద్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ.. ఉయ్యూరులో తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఐసీడీ ఎస్ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండేలా సమగ్ర పరిపాలనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచన 2014-19లోనే రూపుదిద్దుకుందని మంత్రి తెలిపారు. ప్రజలకు ఒకేచోట అన్ని ప్రభుత్వ సేవలు అందేలా రూపొందించిన ఈ ప్రణాళికను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వ యంతో ముందుకు తీసుకువచ్చారని చెప్పారు. అనంతరం వచ్చిన ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిలిపివేయగా, 2024 లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ చొరవతో, దాతల సహకారంతో ఈ భవనం పూర్తై ప్రజలకు అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామసభలు, రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుంచి భారీ సంఖ్యలో వచ్చిన వినతులను స్వీకరించి, ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా రెవెన్యూ వ్యవహారాలపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ సుపరిపాలనకు ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులతో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా రీ-సర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రైతుల ఈ-కేవైసీ, వారి అంగీకారం అనంతరం మాత్రమే పాస్‌బుక్‌లు ముద్రించి అందజేస్తున్నామని చెప్పా రు. ప్రతి నెల ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని, సరిదిద్దిన భూ రికార్డులు, పాస్‌బుక్‌లను స్వ యంగా అందజేస్తున్నా రని పేర్కొన్నారు. పేదలు అనుభవిస్తున్న భూ సమస్యలను రాష్ట్రవ్యాప్తంగా గుర్తించి పరిష్కరించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లా కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తున్నారని చెప్పారు. కుటుంబ వివాదాలు మినహా ప్రభుత్వ పరిధిలో పరిష్కరించగల అన్ని రెవెన్యూ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.రీ-సర్వేను పకడ్బందీగా అమలు చేస్తూనే, 22-ఏ నిబంధనలను కూడా సరళీకృతం చేస్తున్నామని తెలిపారు. కోర్టు వివాదాల్లో ఉన్న భూములు తప్ప సాధారణ ప్రైవేటు ఆస్తులను 22-ఏలో చేర్చవద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. భూమిని 22-ఏలో చేర్చే ముందు సంబంధిత వ్యక్తికి సమా చారం ఇవ్వడం తప్పనిసరి చేశామని చెప్పారు.రెవెన్యూ, రిజిస్ట్రేషన్ వ్యవస్థలో చారిత్రక సంస్కరణలు అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత పారదర్శకంగా మార్చేందుకు స్లాట్ బుకింగ్, సేవా కేంద్రాలు, ఆటోమేషన్ వంటి ఆధునిక విధానాలను ప్రవేశపెడుతున్నామని తెలిపారు. ఇవన్నీ సుపరిపాలనకు నిదర్శనమని అన్నారు. రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్న మంత్రి, అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేయడంతో పాటు విశాఖపట్నాన్ని ఐటీ, ఏరోస్పేస్ కేంద్రంగా, ఇతర ప్రాంతాలను ప్రత్యేక రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీ అమలుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రానికి రూ.23 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగామని, ప్రపంచ స్థాయి సంస్థలను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

**ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా ఆధునిక మౌలిక వసతులతో రెవెన్యూ కార్యాలయాల అభివృద్ధి : కలెక్టర్**

కలెక్టర్ డీకే బాలాజి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ప్రజలతో అత్యంత ప్రత్యక్ష సంబంధం కలిగిన శాఖ రెవెన్యూ శాఖ అని, ప్రతి రోజు అనేక మంది ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయాలను ఆశ్రయిస్తారని అన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రతి పౌరుడికి తన సమస్యకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకం కలిగేలా ఆధునిక మౌలిక వసతులు, ప్రజలకు అనుకూలమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ లక్ష్యంతో ఉయ్యూరులో నూతన తహసిల్దార్ కార్యాలయ భవనం ప్రారంభం కావడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాల యాల నిర్మాణం కోసం స్వచ్ఛందంగా భూమిని అందించిన మాజీ ప్రజాప్రతినిధి సజ్జా వెంకటేశ్వరరావుకు జిల్లా రెవెన్యూ యంత్రాంగం తరఫున, ఉయ్యూరు మండల ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాల కోసం భూమి సమీకరణలో అనేక ఇబ్బందులు ఎదురవుతుంటాయని, అయితే ఉయ్యూరులో మాత్రం స్వయంగా ముందుకు వచ్చి భూమిని అందించడం గొప్ప ప్రజాసేవా దృక్పథానికి నిదర్శనమని కొనియాడారు. నూత న కార్యాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వం మాత్రమే కాకుండా దాతలు కూడా సహకరించడం అభినందనీయమని పేర్కొంటూ, సహకరించిన ప్రతి దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

**శంకుస్థాపన చేసిన భవనాన్నే ప్రారంభించే అవకాశం దక్కడం అదృష్టం – ఎమ్మెల్యే బోడె ప్రసాద్**

నమలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు బోడె ప్రసాద్ మాట్లాడుతూ, ఈ భవనానికి శంకుస్థాపన చేసిన తమ చేతుల మీదగానే ప్రారంభోత్సవం జరగడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.2014–19 కాలంలో ఉయ్యూరులో ప్రభుత్వ కార్యాలయాల సముదాయం ఏర్పాటుకు ఈ స్థలాన్ని కేటాయించినప్పుడు కొందరు వ్యతిరేకించినప్పటికీ, రూరల్, అర్బన్ ప్రాంతాలకు సమానంగా అందుబాటులో ఉండే కేంద్ర ప్రాంతంగా భావించి ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వ భూమిని ప్రజల ప్రయోజనాల కోసం వినియోగించుకోవాలనే ఉద్దేశంతో పోలీస్ స్టేషన్, తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి స్థలాన్ని కేటాయించినట్లు వివరించారు.పెనమలూరు నియోజ కవర్గంలో ఎనమలకుదురు వంతెన, సిద్ధార్థ కళాశాల ఫ్లైఓవర్, మద్దూరు–ఉప్పలూరు రహదారి, కుందేరు వంతెన వంటి కీలక అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించినట్లు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వల్లే రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇటీవల గన్నవరం ప్రాంతంలో పోలీస్ స్టేషన్ భవనాలను ప్రారంభించినట్లు గుర్తు చేస్తూ, ఉయ్యూరులో కూడా ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం దశల వారీగా పూర్తవుతోందన్నారు. కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్డీఓ ఎస్ కరుణ కుమారి, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఉయ్యూరు మండలం తహసిల్దార్ సురేష్, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సాయిబాబాకి వెండి కిరీటం బహూకరణ

**లబ్బీపేట శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో బాబాకి వెండికిరీటం బహూకరించిన మాజీ కార్పొరేటర్ ఉద్దంటి సునీత దంపతులు**




ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ లబ్బీపేట కొలువైన శ్రీ షిరిడి సాయిబాబా మందిరం నందు ఒకటోవ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉద్దంటి సునీత సురేష్ గార్ల 19 వ వివాహ మహోత్సవశుభసందర్భంగా ఆ సాయినాధునికి వెండి కిరీటం 700 గ్రాముల సుమారు రెండు లక్షల రూపాయల విలువ గలవెండి కిరీటం బాహుకరణ చేయడం జరిగింది.గుడి పూజారి రవి కుమార్. సాయిబాబావారికి విశేష పూజలు చేసి ఉద్దంటి సునీత, సురేష్, మోక్షిత్ అభిరామ్, ఉజ్వల సాయి లకు వేదమంత్రోత్సవాలతో ఆశీర్వాదం మరియు తీర్థప్రసాదాలు అందించారు.

## తల్లికి వందనం పథకం లబ్ధి పొందాలంటే విద్యార్థులు వెంటనే బ్యాంకు ఖాతా ప్రారంభించి NPCI మ్యాపింగ్ పూర్తి చేసుకోవాలి

**పెండింగ్ ప్రక్రియలను అత్యవసరంగా పూర్తి చేయండి**

**సహాయ సంచాలకులు షేక్ షాహిద్ బాబు**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం ద్వారా అర్హులైన విద్యా ర్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టి నట్లు సహాయ సంచాల కులు, సాంఘిక సంక్షేమ శాఖ, కృష్ణా జిల్లా షేక్ షాహిద్ బాబు తెలిపారు.తల్లికి వందనం పథకం లబ్ధి పొందేందుకు అర్హులైన ఇంటర్మీడియట్ ఎస్సీ విద్యార్థులు వెంటనే తమ పేరిట బ్యాంకు ఖాతా ప్రారంభించుకోవడంతో పాటు, ఇప్పటికే బ్యాంకు ఖాతా కలిగిన విద్యార్థులు ఆధార్ సీడింగ్, NPCI మ్యాపింగ్ ప్రక్రియలను ఆలస్యం చేయకుండా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ పూర్తయిన విద్యార్థులకే ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు.జిల్లాలో పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు పేర్కొన్నారు. 02-07-2026 నాటికి 4,230 పెండింగ్ కేసులు ఉండగా, క్షేత్రస్థాయిలో చేపట్టిన ప్రత్యేక చర్యల ఫలితంగా 06-07-2026 నాటికి వాటిని 1,477కు తగ్గించడం జరిగిందని తెలిపారు.ప్రస్తుతం డివిజన్ వారీగా పెండింగ్ కేసుల వివరాలు ఈ విధంగా ఉన్నాయిమచిలీపట్నం – 249గన్నవరం – 289గుడివాడ – 386అవనిగడ్డ – 122ఉయ్యూరు – 431జిల్లాలోని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులు (ASWOలు), వార్డెన్లు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు (WEAs), కళాశాలల యాజమాన్యాలు పరస్పర సమన్వయంతో ప్రతి అర్హత కల్గిన విద్యార్థిని వ్యక్తిగతంగా సంప్రదించి, బ్యాంకు ఖాతా ప్రారంభించడం, ఆధార్ సీడింగ్, NPCI మ్యాపింగ్ తదితర పెండింగ్ ప్రక్రియలను అత్యవసరంగా పూర్తి చేయించి, "తల్లికి వందనం" పథకం ప్రతి అర్హత కల్గిన విద్యార్థికి అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అర్హులైన విద్యార్థులందరూ ఆలస్యం చేయకుండా తమ బ్యాంకు ఖాతా, ఆధార్ సీడింగ్, NPCI మ్యాపింగ్ వివరాలను వెంటనే పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న "తల్లికి వందనం" పథకం ప్రయోజనాన్ని పొందాలని సహాయ సంచాలకులు, సాంఘిక సంక్షేమ శాఖ, కృష్ణా జిల్లా షేక్ షాహిద్ బాబు విజ్ఞప్తి చేశారు.

## పీసీపీఎన్‌డీటీ చట్టం అమలులో రాజీ లేదు

– జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

గర్భస్థ శిశువు లింగ నిర్ధారణను నిరోధించే పీసీపీఎన్‌డీటీ చట్టంను జిల్లాలో కచ్చితంగా అమలు చేయాలని, చట్ట నిబంధనల ఉల్లంఘనకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి హెచ్చరించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మచిలీపట్నం పోక్సో కోర్టు జిల్లా జడ్జి గాజుల వెంకటేశ్వర్లుతో కలసి స్కానింగ్ కేంద్రాల దరఖాస్తుదారుల పత్రాలను పరిశీలించి వైద్య అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు.సమావేశంలో కొత్తగా నమోదుకు దరఖాస్తు చేసుకున్న ఆద్య ఫీటల్ కేర్ ఆసుపత్రి (మచిలీపట్నం), ఎం.జె. హాస్పిటల్ (కానూరు), శ్రీ సిద్ధి అడ్వాన్స్డ్ ఫీటల్ కేర్ (గుడివాడ) సంస్థల దరఖాస్తులు, తనిఖీ నివేదికలను కమిటీ పరిశీలించి అనుమతులు మంజూరు చేసింది.అలాగే అనుమతుల పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేసుకున్న కీర్తి హాస్పిటల్ (చల్లపల్లి), ఉత్తమ్ స్కాన్ సెంటర్ (మచిలీపట్నం), సుధాకర్ ఇమేజింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ సెంటర్ (చల్లపల్లి), లతా హాస్పిటల్ అండ్ విజయ ఇమేజింగ్ సెంటర్ (ఉయ్యూరు) సంస్థల దరఖాస్తులు, ఇన్‌స్పెక్షన్ నివేదికలను పరిశీలించి అనుమతులు మంజూరు చేశారు.అదేవిధంగా అనుమతుల్లో సవరణ (మోడిఫికేషన్) కోసం దరఖాస్తు చేసుకున్న కామినేని హెల్త్ కేర్ (పోరంకి), లైట్ హోమ్ హాస్పిటల్ (పురుషోత్తపట్నం, గన్నవరం), పిన్నమనేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (గన్నవరం) సంస్థల దరఖాస్తులు, తనిఖీ నివేదికలను పరిశీలించి కమిటీ ఆమోదం తెలిపింది.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పీసీపీఎన్‌డీటీ చట్ట ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1800 233 2447 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ, లింగ వివక్షకు సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేసి చట్ట అమలుకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. పి. యుగంధర్, అదనపు ఎస్పీ వి.వి. నాయుడు, ఎన్‌జీఓ సభ్యుడు ఎం. ధర్మ తేజ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా రాజకీయ పార్టీలు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్**

**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై అవగాహన కల్పించిన కలెక్టర్**



గన్నవరం/ప్రజాభూమి ప్రతినిధి

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పిలుపునిచ్చారు.

బుధవారం గన్నవరం మండలంలోని గన్నవరం తహసీల్దార్ కార్యాలయంలో గన్నవరం నియోజకవర్గానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమం అమలు విధానం, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలు, ఇంటింటి సర్వే, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ తదితర అంశాలపై సమగ్రంగా వివరిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం బూత్ స్థాయి అధికా రులు (బీఎల్‌వోలు) ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తున్నారని తెలిపారు.

అర్హులైన ఓటర్లందరూ తమ వివరాలను బీఎల్‌వోలకు అందించి, అవసరమైన పత్రా లను సమర్పించే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు కృషి చేయాలని సూచిం చారు. అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా జాబితాకు దూరం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, దీనికి అన్ని రాజకీయ పార్టీలు సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినవారు, అద్దె ఇళ్లల్లో ఉంటున్న వారు, చనిపోయిన వారి ఓటర్ల వివరాలు బి ఎల్ వో లకు అందించాలని కోరారు.ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, డేటా డిజిటైజేషన్ చేయడం వంటి ప్రక్రియలు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే జరుగుతాయని, ప్రతి దరఖాస్తును పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరమే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని ప్రజలకు ఈ ప్రక్రియపై అవగాహన కల్పించి, బీఎల్‌వోలతో సమన్వయం చేస్తూ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించాలని కోరారు. సర్ కార్యక్రమంలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రజల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ వివరాలు:ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియకు సంబంధించి ఏవైనా సందేహాలు, ఫిర్యాదులు లేదా సమాచారం కోసం ప్రజలు ఈ క్రింది హెల్ప్ డెస్క్ నంబర్లను సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.కృష్ణా జిల్లా కాల్ సెంటర్: 1950తహసీల్దార్ కార్యాలయం, విజయవాడ రూరల్ – 8555824148తహసీల్దార్ కార్యాలయం, గన్నవరం – 08676-252394, 98495 31437తహసీల్దార్ కార్యాలయం, బాపులపాడు – 9154421421తహసీల్దార్ కార్యాలయం, ఉంగుటూరు – 9912690094సమావేశంలో గన్నవరం ఈఆర్వో సమగ్ర శిక్ష ఏపీసి ఆర్ కుముదిని సింగ్, గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు మండలాల తహసిల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.


### గోగుంట గ్రామపంచాయితీ పెదపాడు మండలం

**టెండర్ నోటీస్ మరియు బహిరంగ వేలం ప్రకటన**

ఆర్.ఓ.సినెం.08/2026 తేది. 08.02.2026

గోగుంట గ్రామవంచాయతీ వరిధిలో 2026-2027 సంవత్సరమునకు సంబంధించి గ్రామ వంచాయతీ లో పనిచేయుటకు సిబ్బంది కొరకు టెండర్లు ఎల్ఈడి వీధి దీపాలు మరియు దీపాల విడిభాగాలు, పారిశుద్ధ్య సామాన్లు, మంచినీటి సరఫరా సామాన్లు, ఆర్ సి సి తూరలు,పాత చౌకులు, పాత ఇనుప సామాన్లు, పాత పాడైపోయిన రిక్షాలు మొదలగునవని ఈ క్రింది తెలిపిన విధముగా వేలం వేయబడును. మరియు సదరు బహిరంగ వేలం నందు పాల్గొనువారు ఈ దిగువున ఉదహరించిన విధముగా గజిట్ నోటిఫికేషన్ షరతులకు లోబడి వేలం పాటలు యందు పాల్గొనవచ్చును. మరియు ఇతర వివరములకు కార్యాలయం పనిచేయు వేళలయందు సంబంధిత గుమస్తా నుండి తగు సమాచారం తెలుసుకొనవచ్చును

**షెడ్యూల్**

| వ.నెం. | పని వివరములు/సప్లై వివరములు | టెండర్ ధరావతు రూ.పై. |
|---|---|---|
| 1. | సిబ్బంది టెండర్లు 2026-2027 సం॥నకు : పారిశుద్ధ్య పనుల నిర్వహణ పనులకు గాను కాంట్రాక్టు సిబ్బంది 2 మందికి గాను విడివిడిగా టెండర్ దాఖలు చేయవలెను. | రూ. 100/- |
| 2. | మంచినీటి సరఫరా పర్యవేక్షణ -1 | రూ. 100/- |
| 3. | పారిశుద్ధ్యం సిబ్బంది-1 | రూ. 100/- |
| 4. | ఎస్ఈడి వీధిదీపాల విడిభాగాలు మరియు పూర్తి సెట్లు సరఫరా చేయుట. | రూ. 2,000/- |
| 5. | పారిశుద్ధ్య సామాన్లు సరఫరా చేయుట (శ్రీ జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులకు లోబడి). | రూ. 2,000/- |
| 6. | మంచినీటి సరఫరా సామాన్లు సరఫరా చేయుట. | రూ. 2,000/- |
| 7 | ఆర్. సి. సి. తూరలు సరఫరా చేయుట. పాత చోకులు పాత పాడైన ఇనుప సామాన్లు | రూ. 2,000/- |

కార్యదర్శి
గ్రా మ పంచాయితీ గోగుంట

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 

గురువారం 9 జూలై 2026

# పోలవరం నిర్వాసితులకు అన్యాయం చేయాలని చూస్తే ఊరుకోం

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

పోలవరం నిర్వాసిత గిరిజన, గిరిజనేతరులకు అన్యాయం చేయాలని చూస్తే ఊరుకోమని, వైస్సార్సీపీ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య ఒక ప్రకటనలో అన్నారు. ఎస్సార్సీపీ మాజీ మండల కన్వీనర్, మాజీ సర్పంచ్ పోడియం గోపాలరావు అధ్యక్షతన రేఖపల్లి వద్ద పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం పోలవరం నిర్వాసితులకు అన్యాయం చేయాలని చూస్తుందని, దానిలో భాగంగానే ముంపులో గుర్తించిన గ్రామాలకు నేటికీ పోలవరం నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందించలేదని, ఆర్ అండ్ ఆర్ కాలనీ స్థలాలు కూడా నేటికీ పూర్తి స్థాయి లో డిసైడ్ చేయలేదని, ఆర్ అండ్ ఆర్ గ్రామసభలు నిర్వహించకుండా ఎవరు అర్హులు ఎవరు అనర్హులో పూర్తి స్థాయిలో లిస్టులు ప్రచురించకుండా, గిరిజనేతరులకు వన్ టైం



సెటిల్మెంట్ చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ఈ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. మండలంలో ఆర్ అండ్ ఆర్ అర్హుల జాబితాలో పెండింగ్ లో ఉన్న సెకండ్ లిస్టు తరుడ్ లిస్టులను గ్రామ సభలు పెట్టి వెంటనే లిస్టులను చదివి వినిపించాలని ప్రభుత్వ అధికారులను కోరారు. అంతేకాకుండా ఆర్ అండ్ ఆర్ కాలనీలకు సంబంధించిన స్థలం సేకరణలో జాప్యం జరుగుతుందని, గతంలో నిర్వాసితులు స్థలాలు చూసుకుని పంచాయతీ తీర్మానాలు ఇచ్చారని, కానీ ఇప్పుడు అక్కడ స్థలాలు ఖాళీగా లేవని మళ్లీ వేరే చోట చూసుకోవాలని అధికారులు చెప్పడం సరైనది కాదని, గతంలో నిర్వాసితులు చూసి ఓకే చేసి తీర్మానాలు ఇచ్చిన స్థలాలను కన్ఫామ్ చేయాలని కోరారు.

అంతేకాక పెండింగ్లో ఉన్న ఇంటి విలువ నష్టపరిహారాన్ని వెంటనే నిర్వాసితులు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో సుమారు నాలుగు పంచాయతీలలో 41 కాంతుల్లో అర్హత పొంది నేటికీ నష్టపరిహారం పొందని కుటుంబాలు ఉన్నాయని వారికి ఇంత వరకు ఇల్లు కూడా ఇవ్వలేదని వెంటనే వారికి పరిహారంతో పాటు ఇల్లు కూడా చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజనులకు పెండింగ్ లో ఉన్న భూమికి భూమిని కూడా త్వరగా చూపించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలానే పెండింగ్లో ఉన్న డిఫారం పట్టాలకు సంబంధించిన పోలవరం పరిహారాన్ని కూడా వెంటనే ఇవ్వాలని, రేకపల్లి గ్రామాన్ని కూడా 41.15 కాంటూర్ లోనే పోలవరం నష్టపరిహారాన్ని అందించాలని, ఒడ్డీగూడెం గ్రామపంచాయతీ లోని బీసీ కాలనీ కూడా పూర్తిస్థాయిలో ముంపులో చేర్చి పరిహారం త్వరగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, వాయిస్ మండల ప్రెసిడెంట్ వడ్డాణపు రాజారావు, మండల బీసీ నాయకులు కాపారపు ఉమా మహేశ్వరరావు, మొడెం నరేష్, యూత్ మండల ప్రెసిడెంట్ కడుపు బాలరాజు, కడుపు సాయి, మండల ఎస్టీ సెల్ నాయకులు కోటం జయరాజు, సోడి చిరంజీవి, మాచర్ల వెంగళరావు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి ఘనంగా నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి,దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతిని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాజనాల రామ్మోహనరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కేక్ కట్ చేశారు. అనంతరం రామ్మోహన్ రావు మాట్లాడుతూ,సోనియా గాంధీ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకున్న వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఫీజు రీయింబర్స్మెంట్, రాజీవ్ ఆరోగ్య శ్రీ, రుణమాఫీ,పావలా వడ్డీ రుణాలు,జలయజ్ఞం వంటి అనేక ప్రజాహిత పథకాలను అమలు చేసి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ప్రస్తుతం ఆయన ఆశయాలను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ముందుకు తీసుకెళ్తున్నారని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తాము కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ప్రజలు హస్తం పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చక్కా గుప్తా,గౌడు రంగబాబు, బురదగుంట క్రాంతి,తీడ సత్యనారాయణ, దండుబోయిన చంద్రశేఖర్, వెంకటరమణ, అన్నవరం, దాసరి రాంప్రసాద్,వేల్పుల వెంకటేశ్వరరావు,మూర్తి, సల్మాన్ రాజు,వెంకన్న, ఎం.డి. భాష,పి. రాజు, భూషణం,సూర్యనారాయణ పాల్గొన్నారు.

## గుర్తింపులేని విద్యాసంస్థలను సీజ్ చేయాలి: ఏఐఎస్ఎఫ్

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలను తక్షణమే సీజ్ చేయాలని,వాటికి వత్తాసు పలుకుతున్న జిల్లా ఆర్ఐఓ యోహాన్ను సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.శివకుమార్, కార్యదర్శి కె.సిద్ధు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆర్ఐఓ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకుని సీజ్ చేయాలని,అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చంటి, మహేష్, కుమార్, వరుణ్, ప్రభు పాల్గొన్నారు.

## అన్నదేవరపేటలో టీడీపీ యూనిట్ సమావేశం

– రోడ్లు, డ్రైనేజీ, పెన్షన్ సమస్యలపై చర్చ



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో బుధవారం టీడీపీ యూనిట్ సమావేశం యూనిట్ ఇన్చార్జి మేక శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ కాలనీకి వెళ్లే దెబ్బతిన్న రహదారిని 25 అడుగుల వెడల్పుతో సీసీ రోడ్డుగా నిర్మించాలని తీర్మానించారు. అలాగే గ్రామంలోని బీసీ కాలనీ, ఇందిరాపేట, జాన్పేట, పాతపేట, అరుంధతి పేట ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలపై విస్తృతంగా చర్చించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గ్రామంలో అర్హులైన పలువురికి పెన్షన్లు మంజూరు కాకపోవడం పట్ల కూడా సమావేశంలో చర్చించి, సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇన్చార్జి కూచిపూడి గణపతి, టీడీపీ సీనియర్ నాయకులు కవల రామాంజనేయులు, పిట్టా నాగరాజు, షాజుబిల్లి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు

ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం

మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను, మండల వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో రేఖపల్లి లోని వైఎస్సార్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి సందర్భంగా స్వర్గీయ దివంగత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి, కేక్ కట్ చేసి అందరికి పంచారు. అనంతరం వైసీపీ నాయకులు రేఖపల్లిలోని ప్రభుత్వ వైద్యశాల లోని గర్భిణీలు, బాలింతలు రోగులకు పండ్లు బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా ప్రజల మధ్య లేకపోయినా ఆయన ముఖ్యమంత్రిగా వున్నప్పుడు పేద బడుగు బలహీన



వర్గాల శ్రేయస్సు కోసం, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ యొక్క జన్మదిన వేడుకలను ఆంధ్ర రాష్ట్ర ప్రజలతో పాటు వైస్సార్సీపీ శ్రేణులు నాయకులు ఒక పండగ వాతావరణం లో జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ పోడియం గోపాలరావు, రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, వైస్ మండల ప్రెసిడెంట్ వడ్డానపు రాజారావు మండల



నాయకులు కాపారపు ఉమామహేశ్వరరావు, యూత్ మండల ప్రెసిడెంట్ కడుపు బాలరాజు మండల నాయకులు మోడెమ్ నరేష్, రాజుపేట మాజీ ఉప సర్పంచ్ ముంజుపు రాము, మాచర్ల వెంగలరవు,సోడి చిరంజీవి కార్యకర్తలు మడకం కన్నారావు,కొట్టి కన్నంరాజులు, ముత్యాల సుమన్, కడుపు సాయి, గణిత్రి రామకృష్ణ,మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## స్పీకర్ రఘురామకృష్ణంరాజును కలిసిన నామన బుల్లిరాజు

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామ నాయకుడు నామన బుల్లిరాజు, తన స్నేహితులతో కలిసి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవే ధ్యేయంగా పనిచేస్తున్న స్పీకర్ నాయకత్వం తమకు స్ఫూర్తిదాయకమని నామన బుల్లిరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో బొర్రా దుర్గాప్రసాద్, నామన కిరణ్, చింతా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

### ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ అరటిపండ్లు బిస్కెట్లు పంపిణీ.

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని సామాజిక ప్రభుత్వ ఆసుపత్రి (సిహెచ్సి)లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ అరటి పండ్లు బిస్కెట్ ప్యాకెట్లు సూపర్నెంట్ డాక్టర్ మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీమంతుల వెంకట రమణ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది వారు ప్రవేశపెట్టిన పథకాలు కారణంగా ప్రతి ఇంటిలో ఇంజనీరింగ్ విద్యార్థి ప్రతి ఇంటిలో ఆరోగ్యశ్రీ ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకున్న ప్రతి ఒక్కరు అలాగే రోడ్డు ప్రమాదాలు అత్యవసర పరిస్థితిలో 108 ఇంటి వద్దకే ఆరోగ్యం 104 ఉచితంగా రైతులకు విద్యుత్ రైతులకు రుణమాఫీ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టి ప్రజల



మన్ననలు పొందారు ఆనాడు ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ప్రభుత్వాలు మారుతున్న ఆ పథకాలను ప్రవేశ పెడుతూనే ఉన్నారు ఇంకా ప్రవేశపెడతు ఉంటారు ఆ మహానేత జయంతి సందర్భంగా మనం వారిని గుర్తు చేసుకోవడం కాదు వారు మన గుండెల్లో ఎప్పుడూ గుర్తుంటారు ఈ పథకాల అంతటి మహనీయుడి మరువలేని ఈ



ప్రజలకు ఆయన చిరస్మరణీయుడు అని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ నాగరాజు సత్యనారాయణ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి నందికొండ శ్రీనివాసరావు, సీనియర్ జిల్లా నాయకులు షేక్ అహ్మద్ బాషా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇస్మాయిల్, ఏనుపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించి, ఏపి 20 సూత్రాలు పథకం చైర్ పర్సన్ లంకా దినకర్ ఆనందం వ్యక్తం

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.



పోలవరం ప్రాజెక్టు పనులను బుధవారం పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించి, ఏపి 20 సూత్రాలు పథకం చైర్ పర్సన్ లంకా దినకర్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. వీరితోపాటు రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయ ణ పాల్గొన్నారు. ముందుగా పోలవరం ప్రాజెక్టు ఇంజనీ రింగు బృందం పూల మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి ఘనస్వాగతం పలికారు. అనంతరం స్పిల్ వే, కాపర్ డ్యామ్, ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్, టర్నల్స్, తదితర పనులను పరిశీలించి, పనులు పురోగతిపై అధికారులు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను, మ్యాపులను పరిశీలిం చారు. ఇంజనీరింగు అధికారు లను వివరాలను అడిగి తెలుసుకుని ఏపీ 20 సూత్రాల పథకం చైర్ పర్సన్ లంకా దినకర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. వీరి వెంట ఐటిడిఏ పీవో కె.రాములు నాయక్, పోలవరం ప్రాజెక్టు అథారిటీ సిఇ రమేష్ కుమార్, యస్ఇ కె.రామచంద్రరావు, ఇఇలు డి.శ్రీనివాసు, పి.వి. వెంకట రమణ, డిఇ మాధవరావు, ఇంజనీరింగు బృందం, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి వివాదంలో బాబాయ్ను నరికి చంపిన అన్న కొడుకు.




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

జంగారెడ్డిగూడెం మండలం పేరంపేట గ్రామంలో ఆస్తి వివాదాల నేపథ్యంలో కరుమూరి దుర్గారెడ్డి పట్టపగలే దారుణ హత్యకు గురయ్యారు. ఆయన సోదరుడి కుమారుడు కరుమూరి శ్రీనివాసరెడ్డి, అనుచరులు కలిసి మారణాయుధాలతో దాడి చేసి విచక్షణారహితంగా నరికి చంపినట్లు సమాచారం. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకొని, నిందితుల కోసం గాలిస్తున్నారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు మృతదేహం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు.

# కృష్ణా డెల్టాకు పట్టిసీమతో ఉపిరి

- పట్టిసీమ ఒట్టిసీమ అన్న జగన్ ఏం సమాధానం చెబుతారు.
- చంద్రబాబు ముందుచూపుకి నిదర్శనం పట్టిసీమ.
- సూపర్ ఎల్ నినో ను సమర్థంగా ఎదుర్కొంటాం.
- పట్టిసీమ, తాడిపూడి ఎత్తిపోతల ద్వారా నీటి విడుదల.
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యే లోపు గోదావరి వృధా జలాలను, కృష్ణ డెల్టాకు తరలించాలన్న ఉన్నతాశయంతో ఏర్పాటు చేసిన పట్టిసీమ ఎత్తిపోతల సత్ఫలితాలు ఇచ్చిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. కేవలం 1300 కోట్ల రూపాయలు వ్యయంతో ఏర్పాటుచేసిన పట్టిసీమ ద్వారా సాగునీటిని అందించి వేల కోట్ల రూపాయల పంటను సాధించామన్నారు. బుధవారం ఉదయం ఏలూరు జిల్లా లో పట్టిసీమ, తూర్పు గోదావరి జిల్లా లో తాడిపూడి ఎత్తిపోతల పథకాలకు మోటార్లు ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. పట్టిసీమ డెలివరీ పాయింట్, తాడిపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు దగ్గర గోదావరికి జలహారతి ఇచ్చిన మంత్రి నిమ్మల రామానాయుడు, పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను, కృష్ణాజలాలతో అనుసంధానం చేసి, నదుల అనుసంధానానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. నాడు పట్టిసీమ ఒట్టిసీమ అన్న జగన్, ఇప్పుడు ఏముఖం పెట్టుకుని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇప్పటివరకు పట్టిసీమ ద్వారా 442 కు పైగా టీఎంసీ లను కృష్ణా డెల్టాకు తరలించాం. 50వేల కోట్ల ఆదాయాన్ని సృష్టించామని ఆయన అన్నారు. దూరదృష్టి, ముందుచూపు, నిర్మాణాత్మక ఆలోచన కలిగిన నాయకుడు ఉంటే ప్రజలకు ఏవిధంగా మేలు జరుగుతుందో పట్టిసీమే ఉదాహరణ అని మంత్రి పేర్కొన్నారు. పాలన అనుభవం లేకపోవడం, విధ్వంసపు ఆలోచనలు వల్లే జగన్ తన పాలనా కాలంలో పట్టిసీమ వైపు కన్నెత్తి చూడలేదని విమర్శించారు. గోదావరి కి ఎగువ నుండి వస్తున్న నీటిని, సముద్రంలోకి పోకుండా, ఒడిసిపట్టుకుని కృష్ణా డెల్టాకు తరలించటం గొప్ప విషయం అన్నారు. ఆల్మట్టి నుండి జూరాల, తుంగభద్ర, శ్రీశైలం, నాగార్జున



సాగర్ వరకు ఖాళీ జలాశయాలతో ఉన్న కృష్ణాకు ఈ పట్టిసీమ నేడు ఉపిరి పోస్తుందన్నారు.

### ఎల్ నినోను సమర్ధంగా ఎదుర్కొందాం

చంద్రబాబు సూచనలతో సూపర్ ఎల్ నినోను సమర్ధంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి రామానాయుడు చెప్పారు. ముందస్తు ప్రణాళికలతో ప్రతి నీటి బొట్టునూ సమర్ధంగా వినియోగించుకుంటున్నామన్నారు. ఎల్ ని నో, సూపర్ ఎల్ నినో ల గురించి ప్రపంచవ్యాప్తంగా ఆందోళన చెందుతున్న ప్రస్తుత తరుణంలో మన రాష్ట్రంలో ఈ ఉపద్రవాన్ని ఎదుర్కోవడానికి కూటమి ప్రభుత్వం అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటుందన్నారు. ఎల్ ని నో లేని రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు జలధార జల హారతి 100 రోజుల కార్యక్రమం చేపట్టారన్నారు. అతివృష్టి, అనావృష్టి ప్రాంతాలలో డ్రైన్లు, కాలువలు ఏర్పాటు చేసి వీటిని సమీప చెరువులకు అనుసంధానించడం ద్వారా ప్రతి నీటి బొట్టు ఒడిచి పట్టవచ్చు అన్నారు. జల ధార-జల హారతి కార్యక్రమంలో ఇప్పటికి 98 రోజులు పూర్తయ్యాయి అన్నారు.. ఈ పనులన్నీ సత్ఫలితాలు ఇవ్వబోతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏంటంటే భూమినే జలాశయంగా మార్చుకుని భూగర్భ జల సంపదను వృద్ధి చేయడమే అని ఆయన వివరించారు. భూగర్భ జల సంపద మట్టం ఒక మీటరు పెరిగితే 99 టీఎంసీల నీరు లభ్యమవుతుందని నిపుణులు చెబుతున్నారని అన్నారు. అలాగే సమర్ధ నీటి యాజమాన్యం వల్ల నీటి పొదుపును పాటించవచ్చు అన్నారు. ఉదాహరణకు మన కృష్ణానదిని తీసుకుంటే జూరాల, ఆల్మట్టి, శ్రీశైలం నాగార్జునసాగర్ రిజర్వాయర్లో నీళ్లు లేవు. మన పులిచింతలలో మాత్రం ఈరోజు కూడా 28 టీఎంసీలు నీరు ఉంచుకోగలిగాం అని మంత్రి వివరించారు. 70 సంవత్సరాల చరిత్ర తీసుకుంటే జూలై 5వ తేదీ కూడా గోదావరికి ఇన్ఫోలు లేకపోవడం ఇది మొదటిసారి అని మన ఇరిగేషన్ నిపుణులు చెబుతున్నారు. నిన్న 56,000 క్యూసెక్కులు నీరు వచ్చిందని ఈ నీటిలో 8,000 క్యూసెక్కులను ప్రతిరోజు పట్టిసీమ ద్వారా కృష్ణ డెల్టాకు పంపుతామన్నారు. ఇలా ప్రాధాన్య క్రమంలో అత్యవసరాల ప్రాతిపదికన నీటిని పొదుపుగా వాడుకుందామన్నారు. ఎల్ నినోని సమర్ధంగా ఎదుర్కొందామన్నారు. ప్రతినిత్యం, ప్రతి ఎకరాకు, ప్రతి రైతుకి నీ అందించాలని ఆలోచించే చంద్రబాబు ఉండటం మన దృష్టంగా రామానాయుడు అభివర్ణించారు. అలాగే ప్రభుత్వం తో పాటు ఎల్ నినో ప్రభావాన్ని తట్టుకునేందుకు ముఖ్యంగా రైతు సోదరులు కూడా పూర్తిగా సహకరించాలని రామానాయుడు విజ్ఞప్తి చేశారు. ఆరుతడి పంటలకు అవకాశం ఉన్న చోటల్లా, ఆ పంటలు వేసి నీటి పొదుపును పాటించాలన్నారు. అలాగే ముందు తాగునీటికి, ఆ తరువాతనే సాగునీటికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జే. అభిషేక్ గౌడ, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకటరాజు, ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఆర్డీవో యం.వి.రమణ, ఏపీ సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మురాల సునీల్ కుమార్, వివిధ శాఖలు అధికారులు, ఇంజనీరింగు బృందం, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, రైతులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారు



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.
తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తన పర్యటనలో భాగంగా కొత్తపేటకు వచ్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావును చింతం కృష్ణ స్వగృహంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వంలో తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా పనిచేసిన కాలంలో తమ మధ్య ఏర్పడిన అనుబంధాన్ని, అప్పటి రాజకీయ, పరిపాలనా అనుభవాలను ఇరువురు ఆత్మీయంగా గుర్తు చేసుకున్నారు.

## పలు మండల సమస్యలు పీవో దృష్టికి తీసుకువెళ్లిన టీడీపీ నాయకులు



ప్రజాభూమి, ప్రతినిధి–వి.ఆర్.పురం
మండలంలోనీ పలు సమస్యలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, చింతూరు ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరం వద్ద బుధవారం జరిగిన గ్రీవెన్స్ లో పీవో శుభమ్ నొక్వల్ దృష్టికి తీసుకువెళ్లారు. రానున్న గోదావరి శబరి నదుల వరదలను ఉద్దేశించి మంజూరు అయిన ఆర్డబ్ల్యూఎస్ ప్రత్యేక నిధులు 10 లక్షల రూపాయలు వరదలను దృష్టిలో పెట్టుకొని హ్యాండ్ బోర్లు, ఫ్లెషింగులు మొదలగు వాటికి త్వరితగతిన వినియోగించాలని, విద్యుత్తుకు సంబంధించి డిపార్ట్మెంట్లో మండలానికి ప్రత్యేక ఏఈ లేకపోవడం వల్ల మండల ప్రజలు విద్యుత్ సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుంది, కావున మండలానికి ఏఈ నీ నియమించవలసిందిగా కోరారు. గత సంవత్సరం వరద బాధితులకు అందవలసిన తక్షణ సహాయం కింద ?3,000 నగదు, 25 కిలోల బియ్యం వెంటనే ఇప్పించాలని, గత సంవత్సరం వరదల్లో వినియోగించిన నాటు పడవలకు సంబంధించిన కార్మికులకు బకాయిలు ఇప్పించాలని, మట్టపల్లి నుండి కుందులూరు మీదుగా చింతూరు మండలం నరసింగ పేట గ్రామానికి అన్ని అనుమతులతో రోడ్డు పనులు ప్రారంభించాలని పీవో దృష్టికి తీసుకువెళ్లారు. ఇట్టి విషయాలపై ప్రాజెక్ట్ ఆఫీసర్ సానుకూలంగా స్పందించి ప్రతి సమస్యను త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి పి కన్వీనర్ ఆకోజు భాగ్యలక్ష్మి, అప్పాజీ, రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్ఆర్

- రావులపాలెంలో ఘనంగా మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి వేడుకలు – వికలాంగులకు వీల్‌చైర్లు, పేదలకు దుప్పట్ల పంపిణీ.
- వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి ఆశయాలే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం
- సంక్షేమానికి చిరునామా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి – చిర్ల.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట
రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు గొల్లపల్లి సూర్యారావు, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్ హాజరై వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వైఎస్సార్ జయంతి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. అనంతరం ఇద్దరు వికలాంగులకు వీల్‌చైర్లను పంపిణీ చేయడంతో పాటు పలువురు నిరుపేదలకు దుప్పట్లు అందజేశారు అలాగే వారికి అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని అన్నారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, నిరుపేదల అభ్యున్నతి కోసం ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై ఉందని, ఆయన చూపిన బాటలోనే పార్టీ నిరంతరం ప్రజాసేవకు కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో గృహం దగ్ధం 15 లక్షలకు పైగా ఆస్తి నష్టం







ప్రజా భూమి ప్రతినిధి–వేలేరుపాడు
మండలంలోని జగన్నాధపురం గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన విద్యుత్ ప్రమాదంలో ఎస్.కె నకిం అనే వ్యక్తికి చెందిన గృహం దగ్ధమైంది. ఈ ప్రమాదంలో నగదు, బంగారు ఆభరణాలు, గృహపకరణ సామాగ్రితో సహా 15 లక్షలకు పైగా ఆస్తి నష్టం సంభవించింది. అందరూ నిద్ర సమయంలో రాత్రి రెండు గంటలప్పుడు ఒకసారిగా గృహంలో మంటలు ఆవరించటంతో కుటుంబీకులు కట్టుబట్టలతో ప్రాణాలు అరచేత పట్టుకుని బయటపడ్డారు. కుటుంబీకులంతా గృహం ఎదురుగా ఉన్న వరండాలో నిద్రిస్తుండటంతో పెను ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న తాసిల్దార్ శ్రీనివాసరావు రెవిన్యూ సిబ్బంది ఎస్సై నవీన్ కుమార్ ఎండిఓ శ్రీహరి సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద విషయాన్ని తెలుసుకొని ప్రభుత్వం ద్వారా చేయాల్సిన సహాయాలన్నీ అందించగలమని హామీ ఇచ్చారు. తాత్కాలికంగా తాసిల్దార్ రెవెన్యూ సిబ్బంది నిత్యవసర వస్తువులను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ విధంగా మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు పుర ప్రముఖులు రైతులు నకీమ్ కుటుంబాన్ని పరామర్శించారు.

## తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా ఖరీఫ్ సాగుకు నీటి విడుదల

### మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి
తాళ్లపూడి మండలంలోని తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా ఖరీఫ్ పంట సాగుకు నీటిని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రారంభించారు. వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కొబ్బరికాయ కొట్టి స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఖరీఫ్ సీజన్‌లో సాగునీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందించి రైతులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, ట్రైకర్ సంస్థ చైర్మన్ బోరగం శ్రీనివాస్, టీడీపీ మండల అధ్యక్షుడు సిద్ధ దుర్గారావు, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి నామన పరమేశ్వరరావు, కైగాల శ్రీనివాస్, సూరపనేని చిన్ని, గన్నిన సత్తిబాబు, కొప్పాక కోట్నిస్, నామా నరేంద్రకుమార్, కందుల నాగు, అనపర్తి ప్రసాద్, గద్దె హరిబాబు జలవనరుల శాఖ అధికారులు ఈ ఈ బి.ఏసుబాబు, డి ఈ ఎన్. రామేశ్వరరావు, ఎ ఈ ఈ టి. అప్పారావు, వై. హర్షవర్ధన్, శ్రీనివాస్, భార్గవ శంకర్, తాళ్లపూడి తహసీల్దార్ లక్ష్మీ లావణ్య తదితరులు పాల్గొన్నారు. ఎత్తిపోతల ద్వారా నీటి విడుదలతో ఖరీఫ్ పంట సాగుకు ఎంతో ఉపయోగపడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రామచంద్రపురంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ సంస్కరణ పక్షోత్సవాలు

**పలువురు బిజెపి నేతలు హాజరు.**



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం
యువమోర్చ ఆధ్వర్యంలో ఘనంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ సంస్కరణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈమేరకు డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువమోర్చ అధ్యక్షులు గణాల రాజ రాజేశ్వర కళ్యాణ్ ఆధ్వర్యంలో రామచంద్రపురం పట్టణ స్థానిక మోడరన్ కళాశాల లో నిర్వహించిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125 వ జయంతి ఉత్సవాల్లో భాగంగా విద్యార్థుల సమావేశం కి ముఖ్య వక్తగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ వ్యవహరించి ముఖర్జీ జీవిత విశేషాలు, వారు సాధించిన విజయాలు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు కర్రి చిట్టిబాబు, యువమోర్చ ప్రధాన కార్యదర్శి తోలేటి సూర్య గంగాధర్, పట్టణ అధ్యక్షులు దునే శ్రీను, రూరల్ మండల అధ్యక్షులు ఆకేటి శ్రీ కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఛటర్జీ రాంబాబు, మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు షేక్ అన్వర్ బాషా, జిల్లా కార్యదర్శి రమావర్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణ మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు, మోడరన్ కాలేజీ అధినేత లయన్ జివి రావు, కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, అధిక సంఖ్యలో విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న గోదావరి పుష్కరాలు ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్.



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా.
గోదావరి పుష్కరాల సందర్భంగా పట్టిసీమ లో స్నానఘట్టాల ఏర్పాటు, ప్రజలకు కల్పించాల్సిన ఏర్పాట్ల వివరాలను పట్టిసీమ రేవు వద్ద జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులతో కలిసి పరిశీలించారు. రోజుకు ఎంతమంది పుష్కర పుణ్య ఆచరిస్తారని అంచనా వేస్తున్నారని అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. భక్తుల సంఖ్యకు తగిన విధంగా వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేయవలసిన ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ వెట్రిసెల్వి పలు సూచనలు చేశారు. పుణ్య స్నానాలు ఆచరించే వారు నదిలో లోతు ప్రాంతాలకు వెళ్లకుండా నీటిలో బారికేడ్లు ఏర్పాటు చేసే ప్రదేశాలు, స్నాన ఘట్టాలు, దుస్తులు మార్చుకొనే గదులు, టాయిలెట్లు, పింద ప్రధాన ప్రదేశాలు, తదితర ఏర్పాటు చేసే ప్రాంతాలను పరిశీలించారు. స్నాన ఘట్టాల వద్ద పోలీస్ అవుట్ పోస్ట్, యాత్రికులకు సమాచారం అందించేందుకు సమాచార కేంద్రాల ఏర్పాటు, తదితర ప్రదేశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టరు వెంట జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ఆర్డీవో యం.వి.రమణ, తహశీల్దారు జోజి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గారెడ్డి హత్య కేసులో దోషులకు కఠిన శిక్ష తప్పదు

–ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు
జంగారెడ్డిగూడెం మండలం పేరంపేటలో హత్యకు గురైన టీడీపీ నేత కారుమూరి దుర్గారెడ్డి భౌతికకాయానికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రభుత్వ ఆసుపత్రిలో నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించి దోషులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దుర్గారెడ్డి కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు పోలీసుల నిర్లక్ష్యం, అధికారుల వైఫల్యంపై ఎంపీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎంపీ, దర్యాప్తులో అధికారుల నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే వారిపైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇస్తూ, కేసులో నిజానిజాలు వెలికితీసి న్యాయం జరిగేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

## స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు
కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థిక సాధికారతకు స్వయం సహాయక సంఘాల ద్వారా బలమైన మద్దతు అందిస్తోందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దెందులూరు నియోజకవర్గంలో 6,600 స్వయం సహాయక సంఘాల్లో 66,223 మంది సభ్యులు ఉన్నారని, బ్యాంక్ లింకేజ్ కింద 6,134 సంఘాలకు రూ.586.21 కోట్ల రుణాలు అందించామని చెప్పారు. బుధవారం దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యేను కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## తాళ్లపూడిలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి
దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా తాళ్లపూడిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో వైఎస్సార్‌కు చిరస్థాయిగా స్థానం ఉందన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. ముఖ్యమంత్రి పదవి కోసం కాకుండా పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేసిన మహానేత వైఎస్సార్ అని పేర్కొన్నారు. అనంతరం "జోహార్ మహానేత వైఎస్సార్" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా యాక్టివిటీ సెక్రటరీ వంబోలు పోసిబాబు, సీనియర్ నాయకులు బండ్రెడ్డి వెంకటేశ్వరరావు, బండ్రెడ్డి సత్యనారాయణ, కంకిపాటి బాబురావు, కొసన్న శివ, రాచర్ల నవీన్, ఇర్లపాటి కిరణ్, వనిమిరెడ్డి శ్రీనివాస్, కుంబాల ఆనంద్, పొయిదాపు రాజ్‌కుమార్, జొన్నకూటి కుమార్‌రాజా, అయినపర్తి సందీప్, నాయుడు రత్నాజీ, ఎడ్ల నాగబాబు, చిట్టాల రాము, డి.వి. సత్యనారాయణ, సీలబోయిన శ్రీనివాస్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### అన్నవరం దేవస్థానం వద్ద రత్నగిరి కొండపై చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటుకు

## ప్రతిపాదన-సానుకూలంగా స్పందించిన మంత్రి కందుల దుర్గేష్

### రాజమహేంద్రవరంలో మంత్రి దుర్గేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన అన్నవరం దేవాలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, జనసేన నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం
ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం దేవస్థానం వద్ద రత్నగిరి కొండపై పిల్లల కోసం ప్రత్యేకంగా ఒక పార్కును నిర్మించాలని కోరుతూ అన్నవరం దేవాలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, జనసేన నాయకులు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్‌కు ప్రతిపాదనల పత్రాన్ని అందజేశారు. బుధవారం రాజమహేంద్రవరంలోని హుకుంపేట క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన అధికార ప్రతినిధి, అన్నవరం దేవాలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు తోలేటి శిరీష, ప్రత్యేక ఆహ్వానితులు గంజి గోవిందరాజు, జనసేన నేతలు రామిశెట్టి సూరిబాబు, కంద సోమరాజులు మంత్రి దుర్గేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అన్నవరం దేవస్థానం నుంచి పూజించి తెచ్చిన స్వామివారి శేషవస్త్రాన్ని మంత్రికి కప్పి, చిత్రపటాన్ని బహూకరించి ఘనంగా సత్కరించారు.



అనంతరం ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యార్థం పార్కు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను మంత్రికి వివరించారు. గతంలో తొలగించబడిన పార్క్ ను ప్రస్తుతం శివ సదన్, ప్రకాష్ సదన్ ల వద్ద ఏర్పాటు చేయాలని కోరగా దీనిపై మంత్రి కందుల దుర్గేష్ సానుకూలంగా స్పందిస్తూ... ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పార్కు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు**

అనంతరం హుకుంపేట కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి



వచ్చిన బాధితులు తమ సమస్యలపై మంత్రికి అర్జీలు సమర్పించారు. స్పందించిన మంత్రి దుర్గేష్... కొన్ని తక్షణ సమస్యలపై సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కార దిశగా ఆదేశాలు జారీ చేశారు. ఇదే క్రమంలో ఏపీఎన్జీవోల ప్రతినిధులు మంత్రి దుర్గేష్ ని కలిసి తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ప్రజల, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వారికి భరోసా ఇచ్చారు.

## పాలకొల్లులో ఘనంగా వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి వేడుక



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు
పాలకొల్లు పట్టణ,మండలం మహానేత స్వర్గీయ డా వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి సందర్భంగా పాలకొల్లు మండలం యల్లవానిగరువు నందు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించినారు. పాలకొల్లు నియోజకవర్గం వైయస్ఆర్.సి.పి ఇంచార్జి గుడాల శ్రీహరి గోపాలరావు గారు, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, స్టేట్ సెక్రటరీ యడ్లతాతాజి , చెల్లెం ఆనంద్ ప్రకాష్ ,మండల అధ్యక్షులు పెన్మెత్స యేసురాజు రాజు, కుంచపల్లి వినిస్టిన్ బాబు, గ్రామ అధ్యక్షులు మరపట్ల ప్రవీణ్ కుమార్ రెడ్డిమసు నాగేంద్ర బాబు మరియు రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్షులు మండల,గ్రామ అధ్యక్షులు వివిధ అనుబంధ కమిటీ సభ్యులు,పార్టీ పెద్దలు తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

గురువారం 09 జూలై 2026

# వినాయక మండపాల్లో శాంతిభద్రతలకు ప్రాధాన్యం

## -నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి -మండప నిర్వాహకులకు అడిషనల్ ఎస్పీ మహేష్ సూచన



ప్రజాభూమి, హిందూపురం టౌన్
రాబోయే వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు చర్యల్లో భాగంగా హిందూపురం పట్టణంలోని కె.వి.ఆర్. ఫంక్షన్ హాలులో బుధవారం వినాయక మండపాల కమిటీలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. హిందూపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి, అడిషనల్ ఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన నియమ నిబంధనలు, భద్రతా ప్రమాణాలు, ప్రభుత్వ మార్గదర్శకాలపై నిర్వాహకులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మహేష్ మాట్లాడుతూ, వినాయక ఉత్సవాలు ప్రజల ఐక్యతకు, సామరస్యానికి ప్రతీకగా నిలవాలని, ప్రతి మండప నిర్వాహక కమిటీ పోలీసు శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మండపాల ఏర్పాటుకు సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు పొందాలని, విద్యుత్ భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలను ఉల్లంఘించరాదని, రాత్రి వేళల్లో లౌడ్‌స్పీకర్ల వినియోగంపై ప్రభుత్వం నిర్దేశించిన సమయాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, అగ్నిమాపక భద్రతా చర్యలు తీసుకోవడం, ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా మండపాల నిర్మాణం చేపట్టడం, నిమజ్జన కార్యక్రమాల్లో పోలీసు శాఖతో పూర్తి సహకారం అందించాలని కోరారు. ఉత్సవాల సమయంలో సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు, వదంతులను నమ్మవద్దని, అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పరిశుభ్రత, చెత్త నిర్వహణ, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. తహసీల్దార్ వెంకటేష్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు పొందాలని నిర్వాహకులకు సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సమావేశంలో సీఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, జనార్ధన్, ఆంజనేయులు, విద్యుత్ శాఖ అధికా రులు, పట్టణంలోని వివిధ వినాయక మండపాల కమిటీ నిర్వాహకులు, సభ్యులు పాల్గొన్నారు.

# డాక్టర్ వైయస్ఆర్77వ జయంతి సందర్భంగా ఘన నివాళి

## వైయస్ఆర్సిపి మండల కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి



ప్రజాభూమి, పుట్లూరు.
పుట్లూరు మండల కేంద్రంలో బుధవారం డాక్టర్ వైఎస్ఆర్ 77వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. తెలుగు ప్రజల గుండెల్లో వైయస్ఆర్ అనే సూర్యుడు ఎప్పటికీ అస్తమించడు ఎందుకంటే వైయస్సార్ అంటే ఒక పేరు కాదు ఒక నమ్మకం. వైఎస్ఆర్ అంటే ఒక వ్యక్తి కాదు ఒక భావోద్వేగం. వైయస్సార్ అంటే ఒక నాయకుడు కాదు కోట్లాది పేదల జీవితాల్లో శాశ్వతంగా నిలిచిపోయే ఆశా కిరణం. ప్రతి పేద వాడి నవ్వులో, ప్రతి విద్యార్థి విజయంలో, ప్రతి రైతు ఆశలు, ప్రతి కుటుంబం కృతజ్ఞతలో వైయస్సార్ ఈరోజుకి జీవించే ఉన్నాడు అని అన్నారు. చెరువు గాని చిరునవ్వు, నడకలో తెలుగుదనం ఉట్టిపడే రాజసం పేదల గుండెల్లో ఎప్పటికీ చేరగని జ్ఞాపకం మన అభివృద్ధి ప్రదాత డాక్టర్ వైయస్సార్ అని ప్రజా సంక్షేమ పాలనకు ఆయన నిదర్శనమని భాష్యం చెప్పిన వ్యక్తి వైయస్సార్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడుగుపల్లి నాగేశ్వర్ రెడ్డి, రమణారెడ్డి, రమణ, కేతిరెడ్డి సురేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి, పోల్ రెడ్డి, భీమేశ్వర్ రెడ్డి, రాఘవరెడ్డి, సాంబశివారెడ్డి, సుదర్శన్ రెడ్డి, వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సంక్షేమ ప్రదాత డాక్టర్ వైయస్ఆర్

## -ఘనంగా వై.యస్.ఆర్. జయంతి



ప్రజాభూమి, హిందూపురం టౌన్
సంక్షేమ ప్రదాత, శ్రీ సృష్టికర్త డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక పరిగి బస్టాండ్ లో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇందులో భాగంగా రాజశేఖర్ రెడ్డి పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి తదితర అంశాలను స్మరించుకున్నారు. రాజశేఖర్ రెడ్డి అమర్ హై అంటూ నినాదాలు చేశారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉద్యోగులు ఉద్యమానికి సన్నద్ధం కావాలి

## -21న అనంతపుర సభను విజయవంతం చేద్దాం

## -ఏపీ జేఏసీ జిల్లా చైర్మన్ మైనుద్దీన్ పిలుపు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
రాష్ట్ర ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టనున్న ఉద్యమాల్లో ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలని ఏపీ జేఏసీ అమరావతి శ్రీ సత్యసాయి జిల్లా చైర్మన్ మైనుద్దీన్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉద్యమ కార్యాచరణ కమిటీ ఆదేశాల మేరకు బుధవారం పెనుకొండలోని పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనుద్దీన్ మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏపీ జేఏసీ అమరావతి చేపట్టనున్న ఉద్యమాలకు ఉద్యోగులందరూ ఐక్యంగా మద్దతు తెలపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను బలంగా వినిపించేందుకు ప్రతి ఉద్యోగి ఉద్యమంలో భాగస్వామి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, పెండింగ్ సమస్యల పరిష్కారమే జేఏసీ లక్ష్యమని వివరించారు. అదే విధంగా ఈ నెల 21వ తేదీన అనంతపురంలో నిర్వహించనున్న ఉద్యమ సన్నద్ధం సభకు పెనుకొండ డివిజన్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సభ రానున్న ఉద్యమాలకు నాంది పలికే కీలక కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ డివిజన్ మహిళా అధ్యక్షురాలు ప్రభావతి, రెవెన్యూ శాఖ ఉప కార్యదర్శి బిలాల్, పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## -విద్యుత్ బస్సులు ఉద్యోగంతోనే నడిపించాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్
ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిపో ఎదుట ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు నల్లబ్యాడ్జిలు గురించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సంస్థ ద్వారానే నడపాలని డిమాండ్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటు వ్యక్తులకు విద్యుత్ బస్సులు ఇవ్వరాదన్నారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగులకు రావాల్సిన ఐదు డిఏలను వెంటనే ఇవ్వాలనిల పి.ఆర్.సి కమిషన్ వేయాలని, అప్పటి వరకు ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజారెడ్డి , కిరణ్ కుమార్, టీఎస్ నాథ్, అశ్వతప్ప, రంగనాథ్, వెంకటేష్, మల్లికార్జున, ప్రతాపరెడ్డి, నాగరాజు, దాళప్ప, నారాయణరెడ్డి పెద్ద ఎత్తున ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం సర్వీస్ ప్రారంభం



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం నుండి శ్రీశైలం కు ఆర్టీసీ సర్వీసును బుధవారం అధికారుల ప్రారంభించారు. గతంలో మడకశిర డిపోకు చెందిన శ్రీశైలం సర్వీస్ గతంలో మడకశిర, పెనుకొండ, అనంతపురం మీదుగా వెళుతుండేది. ప్రస్తుతం ఉదయం 7 గంటలకు హిందూపురం నుండి బయలుదేరి మడకశిర, పెనుకొండ, అనంతపురం మీదుగా శ్రీశైలం వరకు నడుపుతున్నట్లు డిపో అధికారం తెలిపారు. నడపబడుతున్నది. ఈ సర్వీస్ వల్ల హిందూపురం ప్రాంత వాసులకు ఎంతో అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, ఎల్. టి.రెడ్డి, కిరణ్ కుమార్, అశ్వర్థ, టీఎస్ నాథ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి కుమ్మర లోకేష్‌కు సీఎం సహాయనిధి నుంచి రూ.7.5 లక్షలు మంజూరు

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్..



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
రాష్ట్ర ఆర్థిక ఌ ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఉరవకొండ పట్టణానికి చెందిన హనుమంతు కుమారుడు, ఆరు నెలల వయసున్న చిన్నారి కుమ్మరి లోకేష్ అరుదైన ప్రైమరీ హీమోఫాగోసైటిక్ లింఫోహిస్టియోసిస్ వ్యాధితో బాధపడుతుండగా, చిన్నారి కుమ్మరి లోకేష్ చికిత్స కోసం ఇటీవల, కొద్దిరోజుల క్రితం చిన్నారి తల్లిదండ్రులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ని కలిసి ఆర్థిక సహాయం కోరింది. కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న మంత్రి, తక్షణమే స్పందించి ఐదు రోజుల క్రితం సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని తల్లిదండ్రులకు మంత్రి ధైర్యం చెప్పారు. అనంతరం హైదరాబాద్‌లోని సింధు హాస్పిటల్ యాజమాన్యంతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి, చిన్నారికి ఎలాంటి ఆలస్యం లేకుండా అత్యుత్తమ వైద్యం అందించాలని మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. మంత్రి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం స్పందించి, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.7.5 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. చెప్పినట్లుగానే.. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.7,50,000 చెక్కును బుధవారం అనంతపురంలోని తన స్వగృహంలో చిన్నారి తల్లి శ్రీమతి కుమ్మర లత పేరుపై మంత్రి అందజేశారు. ఈ సహాయంతో చిన్నారి చికిత్సకు ఆర్థిక భారం కొంత తగ్గడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు తమ కష్టకాలంలో వెంటనే స్పందించి తమ బిడ్డకు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి చిన్నారి తల్లితండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# అనంతపురం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్సార్ఆర్ 77వ జయంతి వేడుకలు

## కాంగ్రెస్ పార్టీ ద్వారా వైఎస్సార్ఆర్ ఆశయాలను కొనసాగిస్తాం - ఇమామ్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు





ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
జోహార్ వైయస్సార్ జోహార్ జోహార్, అమర్ రహే, అమర్ రహే అంటూ నినాదాలు చేసిన పార్టీ శ్రేణులు. తెలుగు రాష్ట్రాల గుండె చప్పుడు, నిరుపేద కుటుంబాల ఆశాజ్యోతి, సంక్షేమ పథకాలతో జనరంజక పాలన అందించిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి. అనంతపురం నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా డిసిసి అధ్యక్షుడు వై. మధుసూధన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారి 77వ జయంతి వేడుకలను బుధవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అనంతపురం నగర అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. జోహార్ వైయస్సార్ జోహార్, అమర్ రహే, అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి మీడియానుద్దేశించి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన అపారమైన సేవలను, ప్రజా సంక్షేమం కోసం ఆయన పడిన తపన, ప్రజలకు చేసిన సేవలు, సంక్షేమ పాలన, రాష్ట్ర అభివృద్ధి ఆదర్శనీయమన్నారు. అదేవిధంగా రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థుల అభ్యున్నతికి ఫీజు రీ ఎంబార్స్మెంట్, నిరుపేద కుటుంబాలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108, 104, ముస్లిం మైనార్టీలకు 4% రిజర్వేషన్ కల్పించి వారి జీవితాల్లో వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు వెలుగు నింపాయి అని ఆయన అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో డాక్టర్ వైయస్సార్ లేని లోటు కనబడుతోంది అన్నారు. ఈరోజు పాలకులు రాష్ట్రంలో, దేశంలో సంక్షేమ పథకాలను పక్కనపెట్టి ఓటు చోరీ, సిట్ చోరీ, పేపర్ లీకులతో యువత భవిష్యత్తు, ధరల పెంపుతో ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నా ఎన్డీయే ప్రభుత్వాన్ని బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయి, ప్రజలు రాబోయే రోజుల్లో ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడతారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి గారి నేతృత్వంలో తిరిగి రాజన్న పాలన కాంగ్రెస్ పార్టీ తీసుకొని వస్తుందనేసి ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీని తిరిగి బలోపేతం చేస్తూ డాక్టర్ వైయస్సార్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ద్వారా కొనసాగిస్తాం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మసాలా రవి, హరి రాయల్, నూరుల్లా, జాకీర్, ముజమ్మిల్, దాదా ఖలందర్, శ్రీనివాసులు, లోకనాథం, చేతన్ నందన్ రెడ్డి, చరణ్ తేజ్, షణ్ముఖ్, జగదీష్, ఆది, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పని ప్రదేశాల్లో కార్మికులకు భద్రత కల్పించాలి

- అసంఘటిత కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలి
- ప్రత్యేక కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబుల్



ప్రజాభూమి, హిందూపురం టౌన్
పని చేస్తూ ప్రమాదాలకు గురయ్యే అసంఘటిత రంగ కార్మికులకు ప్రభుత్వం సంపూర్ణ సామాజిక భద్రత కల్పించాలని, పని ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబుల్ డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రత్యేక కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రమాద బాధిత కార్మిక కుటుంబాలకు తక్షణ వైద్య, ఆర్థిక సహాయం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గత నెల 27వ తేదీన హిందూపురం సివిల్ సప్లై స్టాక్ పాయింట్ వద్ద హమాలీ పనులు నిర్వహిస్తున్న గోపాల్ అనే కార్మికుడు లారీలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో మెదడులోని నరాలు దెబ్బతిన్నాయి. వెంటనే బెంగళూరులోని నిమాన్స్ ఆసుపత్రికి తరలించి అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబుల్ ఆసుపత్రికి వెళ్లి గోపాల్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత ఇప్పటివరకు అందిన సహాయం, చికిత్సకు అవుతున్న ఖర్చులు, కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, సీఐటీయూ ఎల్లప్పుడూ కార్మిక కుటుంబాలకు అండగా ఉంటుందని, ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని రకాల సహాయాన్ని అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గోపాల్ త్వరగా కోలుకుని సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. అనంతరం పట్టణంలోని రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ వెంకటేష్ ను కలిసి గోపాల్‌కు ప్రభుత్వం తరపున అత్యవసర వైద్య సహాయం, ఆర్థిక సాయం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జి. ఓబుల్ మాట్లాడుతూ, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులు ఎలాంటి సామాజిక భద్రత లేకుండా అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్నారన్నారు. పని సమయంలో ప్రమాదాలు సంభవించినప్పుడు కార్మిక కుటుంబాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ప్రాణ భద్రతకు యజమానులు, సంబంధిత శాఖలు బాధ్యత వహించేలా ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేయాలని కోరారు. అలాగే ప్రతి అసంఘటిత కార్మికుడికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించి, ప్రత్యేక కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రమాదాల్లో గాయపడిన కార్మికులకు ఉచిత వైద్యం, జీవన భృతి, కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే శాశ్వత విధానాన్ని ప్రభుత్వం రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వి.ఆర్. రాము, హిందూపురం సివిల్ సప్లై యూనియన్ కార్యదర్శి శ్రీరాములు, నారాయణ, నాగార్జున, ప్రసాద్, రామాంజి, వెంకటేష్, షేక్ మహమ్మద్ రాజు, క్లాప్ ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు అనిల్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# పుట్లూరు మండలంలో నాకాబంది





ప్రజాభూమి, పుట్లూరు.
అనంతపురం జిల్లా పి.జగదీష్, ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు అనంతపూరం రూరల్ సబ్-డివిజన్ డీఎస్పీ శ్రీనివాసులు గారి పర్యవేక్షణలో పుట్లూరు సర్కిల్ సీఐ పి.సత్యబాబు మరియు పుట్లూరు ఎస్సై ఎం. సురేంద్రబాబు మరియు అనంతపురం రూరల్ సబ్ డివిజన్ సిబ్బంది తో కలిసి బుధవారం తెల్లవారుజామున ఉదయం 05 నుంచి 06 గంటల సమయములో పుట్లూరు మండలంలోని, కందికాపుల గ్రామం నందు స్పెషల్ డ్రైవ్ మరియు కార్డన్ సెర్చ్ నిర్వహించి గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకుని, అనుమానస్పద ఇళ్లను, గడ్డివాములను తనిఖీ చేసి, రౌడీషీటర్లకు మరియు ట్రబుల్ మాంగర్స్ లకు కౌన్సిలింగ్ ఇవ్వడమైనది, అంతేకాక కందికాపుల గ్రామం నందు ఉన్నటువంటి వాహనాలను ఎలాంటి రిజిస్ట్రేషన్ లేని వాహనాల యొక్క రికార్డులను తనిఖీ చేయడమైనది. ఈ సందర్భంగా సిఐ మరియు ఎస్ఐ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండాలని ఆవేశంలో గొడవలుకు దిగితే మీ జీవితాలు నాశనం అవుతాయని గొడవలు పడే ముందు మీ భార్య పిల్లలు గురించి ఆలోచించాలని గొడవలు పడకుండా తమ పిల్లలు ఉన్నత చదువులకు పాటుపడాలని తెలియజేశారు. గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలు మట్కా జూదం వంటివి నిర్వహిస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, అనంతపురం రూరల్ సబ్-డివిజన్, పుట్లూరు సిఐ.పి.సత్యబాబు, పుట్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్, రాప్తాడు సిఐ. వెంకటేశులు, . శ్రీకాంథ్ యాదవ్, అనంతపురం రూరల్, సీఐ సుబ్బరాయుడు, బుక్కరాయసముద్రం రాగిణి రామయ్య, సింగనమల సర్కిల్. మరియు ఇటు కులపల్లి, ఆత్మకూరు, శింగనమల, గార్లదిన్నే, నార్పల,బుక్కరాయసముద్రం, అనంతపురం రూరల్ ఎస్ఐ లు మరియు వారి సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్యాప్టో కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేద్దాం

## -సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు



ప్రజాభూమి పోరుమామిళ్ల : ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనే డిమాండ్ తో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో జూలై-14న కడప కలెక్టరేట్ దగ్గర జరుగు ధర్నాను విజయవంతం చేయాలని ఎస్టీయు అనుబంధ జాతీయ ఉపాధ్యాయ సంఘం ఏఐఎఫ్ఇటిఓ జాతీయకార్యదర్శి పి.రమణారెడ్డి పిలుపునిచ్చారు. సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కలసపాడు బాయ్స్,కలసపాడు గర్ల్స్,శంఖవరం జడ్పీ హై స్కూల్స్, పెండ్లిమర్రి కేజీబీవీ స్కూల్ యందలి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో ఎస్టియు సభ్యత్వ నమోదు చేయించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రమణారెడ్డి మాట్లాడుతూ,పన్నెండవ పిఆర్సీని వెంటనే ఏర్పాటు చేసి, 30 శాతం మధ్యంతరభృతి(ఐఆర్) ప్రకటించడంతో పాటు, పెండింగ్ డిఏ లు, ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు,బకాయిలన్నింటినీ తక్షణమే చెల్లించాలనే డిమాండ్లతో భారీ ఎత్తున కలెక్టరేట్ దగ్గర ర్యాలీ, ధర్నా నిర్వహించబోతున్నామన్నారు. 2023 జూలై నుంచి అమలులోకి రావాల్సిన పిఆర్సీపై ఇప్పటికీ స్పష్టత ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు.సిపిఎస్‌కు ప్రత్యామ్నాయం ఓపిఎస్ తప్ప మరే జిపిఎస్, యుపిఎస్ విధానాలను అంగీకరించబోమని స్పష్టం చేశారు.సిపిఎస్‌ను వెంటనే రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేసి, బకాయిల చెల్లింపులపై స్పష్టమైన రోడ్‌మ్యాప్ ప్రకటించి ఉద్యోగుల పే స్లిప్‌లలో నమోదు చేయాలని కోరారు. పదవీ విరమణ చేసిన మరుసటి రోజే అన్ని పెన్షన్ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఉత్తర్వులు లేకుండా కేజీబీవీ బదిలీలు చేపట్టడం నిరంకుశత్వానికి నిదర్శనం

ఇటీవల కేజీబీవీలలో స్పెషల్ ఆఫీసర్లు మరియు సిఆర్టీలకు ఎలాంటి జీవోలు లేకుండా అనధికార బదిలీలు నిర్వహించి,ఎలాంటి పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వకుండా వారిని వందల కిలోమీటర్ల దూరంలోని కేజీబీవీలకు హుకుం జారీచేసి పంపిం చడం సమగ్ర శిక్ష అధికారుల నిరంకుశత్వ వైఖరికి నిదర్శనమన్నారు.గౌరవ హైకోర్టు ఆదేశాలను కూడా తుంగలో తొక్కి అరకొర వేతనాలతో బతుకులు వెళ్లదీస్తున్న కేజీబీవీ సిబ్బంది పట్ల ఇలా వ్యవహరించడం దారుణమ న్నారు. హైకోర్టు ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకొని వెంటనే అనధికార బదిలీలతో సుదూర ప్రాంతాలకు పంపిన వారిని తిరిగి పాత స్థానాలకు పంపేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు, మండలశాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎస్.వి. సత్యనారాయణ, ఎం.బాలరాజు నాయక్,జిల్లా కమిటీ కన్వీనర్ బి.ఎన్.వి.ప్రసాద్,రీజనల్ ఆఫీస్ ఇంచార్జి కె.శ్రీనివాసులు, సీనియర్ నాయకులు ఎం. వి.రమణ,జిల్లా కేజీబీవీ కమిటీకన్వీనర్ బేబీసరోజ,మహిళా కార్యదర్శి సలోమిసత్యవతి, ప్రధానోపాధ్యాయులు, ఎన్.వి.రమణ య్య,పి.శ్రీదేవి,ఆర్.సి. పీరయ్య,జి.ఏంజెల్ ప్రణీత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెల్లపాడులో ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు



ప్రజాభూమి పోరుమామిళ్ల : కడప జిల్లా కలసపాడు మండలం, తెల్లపాడు గ్రామ పంచాయతీలోని దివంగత ముఖ్యమంత్రి వై యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి ,పూలమాల వేసి ,కొబ్బరికాయ కొట్టి ,కేక్ కట్ చేసి మిఠాయిలు,పంచుకొని ఘనంగా,వై యస్ ఆర్ జయంతి వేడుకలు జరుపుకున్నారు.ముఖ్యంగా తమ గ్రామపంచాయతిలో, వై యస్ ఆర్ కుటుంబం వలన జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను,బ్యానర్ పై రూపొందించి,సెంటర్ల లో ఏర్పాటుచేసి తమ బ్రతుకుల లో,వెలుగులు నింపిన,నాయకుడని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు,అభిమానులు, యువకులు, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు

# వేంపల్లి--కడప మధ్య షటిల్ బస్ సర్వీసులు ప్రారంభించాలి

## - ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రేమ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేసిన గాలి హరిప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె ఐదు మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లి పట్టణం నుంచి కడప జిల్లా కేంద్రానికి షటిల్ బస్ సర్వీసులను ప్రారంభించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ కోరారు. ఈ మేరకు బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. రామచంద్రారెడ్డితో కలిసి పులివెందుల ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రేమ్‌కుమార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ, వేంపల్లి నుంచి కడపకు విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, రోగులు తదితరులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నప్పటికీ షటిల్ బస్ సర్వీసులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వేంపల్లి--కడప మధ్య షటిల్ బస్ సర్వీసులను తక్షణమే ప్రారంభించాలని కోరినట్లు చెప్పారు. అలాగే కొంతమంది డ్రైవర్లు ప్రయాణికులు చేయి చూపించినప్పటికీ బస్సులను ఆపకుండా వెళ్లిపోతున్నారనే ఫిర్యాదులను కూడా డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన డిపో మేనేజర్ ప్రేమ్‌కుమార్, ప్రయాణికుల అవసరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వేంపల్లి--కడప మధ్య షటిల్ బస్ సర్వీసుల ప్రారంభానికి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు గాలి హరిప్రసాద్ తెలిపారు.

# వాడ వాడలా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

## అనాథలకు అన్నదాన కార్యక్రమం - ఆసుపత్రిలో కోడి రమణ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు , బ్రెడ్లుపంపిణీ



ప్రజాభూమి,పులివెందుల దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని పురస్కరిం చుకొని పులివెందుల పట్టణం కడప రోడ్డు సమీపంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ కౌన్సిలర్ కోడి రమణ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, కోడి రమణ కుమారుడు వంశీ, రాయుడు లు కలిసి రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్ల మంది పేద ప్రజల గుండెచప్పుడు నిన్న రాజశేఖర్ రెడ్డి వారి గుండె ఆగి కూడదని ఉచిత గుండె ఆపరేషన్లు చేయించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అలాంటి మహా నేత జయంతి వేడుకలు రోగుల మధ్య జరుపుకో వడం చాలా ఆనందంగా ఉందన్నారు. తెలుగు రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని ఇచ్చిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. విద్యా వైద్యం కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. అంతకుముందుగా రోగుల మధ్యలో ఆయన జయంతి కేకును కట్ చేసి వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నాగరాజు, దాసరి చంద్రమౌళి, రెడ్డి ప్రసాద్, జయరాములు, ప్రదీప్ కుమార్ రెడ్డి, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేక్ కట్ చేసివ్యాపారస్తులకు స్వీట్లు పంపిణీ చేసిన మాజీ చైర్మన్

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని పురస్కరిం చుకొని మాజీ చైర్మన్ రసూల్ ఆధ్వర్యంలో ఆయన జయంతి కేకును కట్ చేసి ప్రజలకు పంపిణీ వేశారు. అనంతరం తోపుడుబండ్ల వ్యాపారులకు స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణదాత, రైతుల ఆపద్బాంధవుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆయన లేని లోటు మరువలేనిదన్నారు. ఆయన ప్రజల గుండెల్లో స్థాయిగా నిలిచిపోయారన్నారు. వాడవాడలా ఆయన జయంతి వేడుకలు జరుపుకుం టున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అంబక వల్లి నారాయణస్వామి, దాసరి చంద్రమౌళి, చలపతి, మాజీ కౌన్సిలర్ నాగరాజు, జయ రాములు, ఎస్టి నాయకుడు అంజనప్ప, చిత్తూరు బాబు, గంగిరెడ్డి తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ 77వ జయంతి..

# పులివెందులలో ఘన నివాళులు

## ప్రజల గుండెల్లో చెరగని ముద్ర: వైయస్ఆర్

## వైయస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



ప్రజాభూమి,పులివెందుల దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 77వ జయంతిని పురస్కరించుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని పగలగొట్టిన బస్టాండ్ సమీపంలోని వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు వరప్రసాద్, చిన్నప్ప, రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్ తదితరులు పాల్గొని వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి "వైయస్ ఆర్ అమర్ హై" అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు వైయస్ఆర్ అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. పేదలకు కిలో రూ. 1కే బియ్యం, ఆరోగ్యశ్రీ, 108, 104 సేవలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుపేదలకు లక్షల ఇళ్లు వంటి పథకాలను ప్రజల ముంగిటకు తెచ్చిన ఘనత వైయస్ఆర్‌దేనన్నారు. ఎంతోమందికి ఉచిత గుండె ఆపరేషన్లు చేయించి ఆగిపోవాల్సిన గుండెలను నిలబెట్టిన మహానేత వైయస్ఆర్ అని గుర్తు చేశారు. అలాంటి నాయకుడు మన మధ్య శాశ్వతంగా లేకపోయినా ఆయన జ్ఞాపకాలు ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని, ఇప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆయనను స్మరించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేరంగుల చంద్రమౌళి, కొంగనపల్లె మురళి, ఇరికిరెడ్డి వీరారెడ్డి, దాసరి చంద్రమౌళి, కోళ్ల భాస్కర్, భాస్కర్ రెడ్డి, శ్రీరాములు, రాజేష్ నాయుడు, సోపాల వీర, నగిరిగుట్ట నాగరాజు, చెన్నూరు కార్తీక్, రవికుమార్, మాజీ కౌన్సిలర్లు నాగరాజు, లక్ష్మీ ప్రసన్న, పురుషోత్తం తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొండూరు టీడీపీ మండల కమిటీ సమావేశం

## శివమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నేతల సమావేశం



ప్రజాభూమి, పులివెందుల తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఆయన నివాసంలో మండల పార్టీ నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 9 అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. వితంతు, వృద్ధాప్య పింఛన్లను వెంటనే మంజూరు చేయాలని, మండలంలో మట్టి రోడ్ల నిర్మాణం చేపట్టాలని, మల్లెల గ్రామం నుంచి ఊడవగండ్ల వరకు తారు రోడ్డు నిర్మించాలని తీర్మానించారు.మండల హెడ్ క్వార్టర్స్‌లో నిలిచిపోయిన ఐటిఐ కళాశాల పనులను వెంటనే ప్రారంభించాలని,చెర్లోపల్లి తుమ్మల గంగమ్మ దేవాలయం వద్దకు సిమెంట్ రోడ్డు నిర్మాణం, పోతులపల్లి హిందూ శ్మశాన వాటికకు రోడ్డు నిర్మాణం, పోతులపల్లిలో తాగునీటి పైపులైన్ సమస్య పరిష్కారం,గంగదేవిపల్లి శ్మశాన వాటిక నిర్మాణ పనులు,గంగదేవిపల్లి ఎస్సీకాలనీలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం అంశాలపై కూడా చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇంచార్జ్ కంచిరెడ్డి, తొండూరు ఒ సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామసుబ్బారెడ్డి, తొండూరు మండల సొసైటీ అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, నాగిరెడ్డి గంగయ్య, నాగాంజనేయులు రెడ్డి, శివభాస్కర్ రెడ్డి, గోవిందరెడ్డి, రామచంద్రరెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మారం శ్రీకాంత్ రెడ్డి ఆహ్వానం మేరకు అల్పాహార విందులో వైఎస్సార్సీపీ నేతలు

## - మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్, ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి



ప్రజాభూమి, వేంపల్లె వైఎస్సార్సీపీ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ మారం శ్రీకాంత్ రెడ్డి ఆహ్వానం మేరకు సత్యసాయి జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్, కర్నూలు జిల్లా ఆలూరు ఎమ్మెల్యే అల్పాహార విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారం శ్రీకాంత్ రెడ్డి నాయకులకు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు, రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలపై నాయకులు పరస్పరం చర్చించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రచార కమిటీ జనరల్ సెక్రటరీ వీర ప్రతాప్ రెడ్డి, నందిపల్లి మాజీ సర్పంచ్ మారం సులోచన, ఎంపీటీసీ భారతి, రాష్ట్ర మాజీ మైనింగ్ డైరెక్టర్ సల్మా, వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు వరంగా పీఎం సూర్యఘర్ యోజన

## - సోలార్ ప్యానెల్స్ పరిశీలించిన బీజేపీ నాయకులు



ప్రజాభూమి, వేంపల్లె కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజ్లీ యోజన పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్ అన్నారు. బుధవారం స్థానిక పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఈ పథకం కింద ఉచితంగా ఏర్పాటు చేసిన రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్స్‌ను స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా దొంతు సుమన్ మాట్లాడుతూ వేంపల్లి విద్యుత్ శాఖ పరిధిలో ఇప్పటివరకు 283 మంది అర్హులైన లబ్ధిదారులకు ఈ పథకం మంజూరు కాగా, వారిలో 122 కుటుంబాలకు ఇప్పటికే ఉచితంగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మిగిలిన అర్హులైన కుటుంబాలకు కూడా త్వరలోనే సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను కోరినట్లు చెప్పారు. పేద కుటుంబాలపై విద్యుత్ బిల్లుల భారం తగ్గించడంతో పాటు పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడమే ఈ పథకం లక్ష్యమని తెలిపారు. వినియోగించిన తర్వాత మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అందిస్తే ప్రభుత్వం నిబంధనల మేరకు చెల్లింపులు చేస్తుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహిస్తూ ప్రజలకు మేలు చేసే పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ, మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యుడు సునీల్ కుమార్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా ఐటీ విభాగం కన్వీనర్ ప్రసాద్ రెడ్డి, చరణ్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి రెండు వీల్ చైర్లు వితరణ



ప్రజాభూమి,పులివెందుల దివంగత ముఖ్యమంత్రిడాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రి(మెడికల్ కాలేజ్)కి రామిరెడ్డి గారి రామిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడురామిరెడ్డి సుదర్శన్ రెడ్డి సొంత నిధులతో 2 వీల్ చైర్స్ వితరణంగా అందజేశారు. ఈ వీల్ చైర్లను బుధవారం మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్, సింహాద్రిపురం మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, వైకాపా జిల్లా చేనేత ప్రధాన కార్యదర్శిదాసరి ఈశ్వరయ్య, ఇరికిరెడ్డి వీరారెడ్డి, రిషికేశవరెడ్డి లు డిప్యూటీ సూపర్నెంట్, డాక్టర్లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు చేసిన సేవలను మరువలేని అన్నారు. ప్రతి సంవత్సరం ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఏదో ఒక కార్యక్రమాలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం మనసుకు సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గంగరాజు, హరి, హైదరా వైకాపా నాయకుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవసేవయే మాధవసేవ

## - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

## - మునీంద్ర కుమార్ రెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం




ప్రజాభూమి, వేంపల్లె మానవసేవయే మాధవసేవ అని, అనాథలు, వృద్ధులకు సేవ చేయడం అత్యున్నత మానవతా సేవ అని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. వేముల మండలంలోని నల్లచెరువుపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ మునీంద్ర కుమార్ రెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు బుధవారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాథ వృద్ధ శరణాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తులసి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అన్నదానం మహాదానమని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని పేర్కొన్న ఆయన, స్వర్గీయ మునీంద్ర కుమార్ రెడ్డి సంస్మరణార్థం ఆయన కుటుంబ సభ్యులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఆదర్శప్రాయమని కొనియాడారు. వేంపల్లిలోని అమ్మ అనాథ వృద్ధ శరణాలయాన్ని నిర్వాహకుడు వెంకటసుబ్బయ్య గత 30 సంవత్సరాలుగా దాతల సహకారంతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ, ఆశ్రమానికి దాతలు మరింత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ అనాథ వృద్ధ శరణాలయం నిర్వాహకుడు వెంకటసుబ్బయ్య, స్వర్గీయ మునీంద్ర కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు రామమునిరెడ్డి, సుశీలమ్మ, మునికుమారి, కృష్ణవేణి, చిన్నా రెడ్డి, గంగాధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, ఐచర్ రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అనాధలకు అన్నదానం



ప్రజాభూమి,పులివెందుల దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని పురస్కరిం చుకొని పట్టణంలోని పాత సంత మార్కెట్లో కొలువై ఉన్న పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో వైకాపా చేనేత జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డి, మాజీ చైర్మన్ వరప్రసాద్, సింహాద్రిపురం మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, మాజీ చైర్మన్ రసూల్, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ యజమాని ఇరికిరెడ్డి వీరారెడ్డి లు హాజరై వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి పురస్కరించుకొని కేక్ కట్ చేసి అనాధలకు పంపిణీ చేశారు. అనంతరం పాయసంతో కూడిన ఆహారాన్ని వారికి వడ్డించారు. ఈ సందర్భంగా దాసరి వారు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ, 108, 104, లు పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రతి ఎకరాకు సాగు నీరు అందించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అంబకపల్లి నారాయణస్వామి, సోపాల వీర, రాయుడు, వెంకట్ రెడ్డి, వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమంను పరిశీలించిన బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ నారిశెట్టి సుప్రజ



ప్రజాభూమి పోరుమామిళ్ల : కడప జిల్లా పోరుమామిళ్లలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యస్ఐఆర్ కార్యక్రమం ను మండలంలోని రంగసముద్రం సచివాలయం వెళ్లి అక్కడ ఎస్ఐఆర్ జరుగుతున్న తీరును పరిశీలించి , ఎన్యూమరేషన్ ఫార్మ్స్ ప్రజల కు చేర్చి ,ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని చెప్పడం జరిగింది . పార్టీ నుండి ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామని చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు నాగేంద్ర ,బీజేపీ జనరల్ సెక్రటరీ దుల్ల శ్రీనివాస్ రెడ్డి , ఉపాధ్యక్షుడు చెన్నయ్య , కిసాన్ మోర్చా నాయకుడు తమ్మిశెట్టి రమణ , మండల నాయకుడు రామస్వామి ,నాగరాజు , గురు ,జిల్లా కార్యదర్శి పందరి తదితరులు పాల్గొన్నారు .

# ప్రజాభూమి

తిరుపతి, చిత్తూరు 8

గురువారం 09 జూలై 2026


# అంగరంగ వైభవంగా మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు





ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.
శ్రీకాళహస్తి పట్టణంలో వైయస్సార్ సర్కిల్ వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి. 77వ జయంతి వేడుకలును శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం. వైఎస్ఆర్సిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి గజమాలవేసి ఘన నివాళు లర్పించారు. అలాగే జయంతి సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 77 వ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి వైయస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ కలిసి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నాం.వైయస్ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా దూరమైన ఆయన ఏ విధమైన ఆశయాలతో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా పనిచేశారు. మనందరికీ కూడా తెలుసు. ప్రతి నిరుపేదిక ఉండడానికి ఇల్లు, పేదలకు ఆరోగ్యశ్రీ పథకం, రైతులకు ఉచిత కరెంటు, అదేవిధంగా విద్యార్థులకు చదువుకునే దానికి ఫీజు రీయింబర్స్, మహిళలకు వడ్డీ లేని రుణాలు, పథకాలన్నీటిని కూడా ప్రవేశపెట్టారు అదేవిధంగా ప్రతి పేదవాడికి కూడా అందుబాటు 108 అంబులెన్స్ కూడా అందుబాటులో తీసుకొచ్చారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతి పేదవాడి మనసులో చిరస్థాయిగా నిలిచిపో యినారు.అదేవిధంగా ముస్లింలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత డాక్టర్ వైయస్ రాజ శేఖర్ రెడ్డి ది అని తెలియజేస్తున్నాను. అటువంటి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహిస్తామని తెలియజేశారు. అదేవిధంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా అనేక పథకాలను నవరత్నాలు ద్వార పథకాలను తీసుకొచ్చి. అనేకమంది లబ్ధిదారులకు అందించినారు. ఈ రాజకీయాల్లో గెలుపు ఓటమి అనేది శాశ్వతం కాదు ఏదో కారణాలు అయ్యుండొచ్చు కానీ ఓటమిపాలైనా కూడాహోహోవైయస్సార్సీపి కార్యకర్తల్లో నాయకులు కానీ ధైర్యం ఎక్కడ కూడా కోల్పోలేదని ప్రతి పార్టీ యొక్క కార్యక్రమాలలో అనునిత్యం పాల్గొంటు న్నారు అంటే ఒకే ఒక్క ధైర్యం అది వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమానికి విజయవంతం చేసినందుకు వైయస్సార్సీపి నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుం టున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,షేక్ సిరాజ్ బాషా, కొగిలి సుబ్రహ్మణ్యం, కోవి చంద్రయ్య నాయుడు, ఉత్తరాజి సర్వన కుమార్,పఠాన్ ఫరీద్, కంట ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్, మున్నా రాయల్,బుల్లెట్ జయశ్యామ్ రాయల్, పంతులు, పసల సురేష్, గఫూర్,ఫజల్, ఫసల్ కృష్ణయ్య, బాలిశెట్టి శేఖర్, భాస్కర్ ముదిరాజ్,మణి నాయుడు,పులి రామచంద్ర, సెన్నీరు కుప్పం శేఖర్, యుగంధర్ ,అప్పిని సుధాకర్, ఫజల్, ఆరిఫ్, జూమ్లేష, సందీప్ రెడ్డి,అస్లాం, కొట్టే సర్వనా, యానాదయ్య, మధు రెడ్డి,కన్నలి భాస్కర్ రెడ్డి,పసల సుమతి, సాగిరబీ, షర్మిల ఠాగూర్, అల్లయ్య,చంద్ర, పెరుమాళ్ చౌదరి ,వెంకీ,చింత రాజేంద్ర, షబ్బీర్,ప్రసాద్,అబ్బు, ముని కృష్ణారెడ్డి, గంగాధరం, సుబ్బయ్య, గిరి,వహీద్,పాండు, ప్రసాదు, తిరుపాలు, నరేంద్ర, రాజేంద్ర ,జీవీకే రెడ్డి, గిరి,జయ కృష్ణారెడ్డి, యుగంధర్ తదితరులు ఉన్నారు.

## గత కక్షతోనే దోపిడీకి, పాల్పడిన, ఇద్దరు నిందితుల అరెస్ట్



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన దోపిడీ కేసును పోలీసులు ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, రేణిగుంట ఎస్డీపీఓ వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో, సీఐ ఎస్. జయచంద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం, దోపిడీకి పాల్పడిన ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకునారు. అరెస్టైన నిందితులు వెంకటగిరి వివేక్ (22), ఆవుల లక్ష్మణ కుమార్ అలియాస్ అఖిల్ (23)గా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ గతంలో అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బంగారు గొలుసు దోపిడీ కేసులో జైలుకు వెళ్లి శిక్ష అనుభవించారు. ఇటీవల విడుదలయ్యారు. ఆ కేసులో తమ అరెస్టుకు బాధితుడే కారణమని భావించిన నిందితులు, 6న రాత్రి బాధితుడిని ఇంటి సమీపానికి పిలిపించి బెదిరించి దాడి చేసి, రూ. 1,000 నగదును బలవంతంగా అపహరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అనంతరం ప్రత్యేక దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఇద్దరినీ అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచేందుకు చర్యలు చేపట్టారు. కేసులో ఇతర నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది డీఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు బెదిరింపులు, దోపిడీలు, దాడులు లేదా ఇతర నేరాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని తిరుపతి జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## సర్ కార్యక్రమాన్ని కార్యకర్తలతో కలిసి నిర్వహించిన డాక్టర్ పన బాకలక్ష్మి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
తిరుపతి నియోజకవర్గం। క్లస్టర్-4, వార్డు-14 తిరుపతి నియోజకవర్గంలోని క్లస్టర్--4, వార్డు--14లో నిర్వహిస్తున్న సర్ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్తో కలిసి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు డా. పనబాక లక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా డా. పనబాక లక్ష్మి మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న సర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేసి ప్రతి అర్హులైన పౌరుడికి న్యాయం జరిగేలా అధికారులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్ క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీధర్ వర్మ , తిరుపతి పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ యశ్వంత్ రెడ్డి. పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముని రామయ్య , పార్లమెంట్ సెక్రటరీ రేవతి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రైల్వే కోడూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి రైల్వే కోడూరు
రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు, రానున్న కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్వేలు మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాస రెడ్డి, సి.ఎం. రాచపల్లి, కొండూరు త్రివిక్రమ్ రాజు, ముద్దులూరు నరేష్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం పిచ్చాటూరు మండలం లో పర్యటించారు



ప్రజాభూమి ప్రతినిధి పిచ్చాటూరు.
పిచ్చాటూరు మండలం ,నీరువాయి గ్రామం నందు 406 రైతన్నలకు పట్టాలు పంపిణీ, కార్యక్రమంలో పాల్గొన్న లిసత్యవేడు శాసనసభ్యులు శ్రీ కోనేటి అధిమూలం. బుధవారం పిచ్చాటూరు మండలం నీరువాయి పంచాయతీలోని అబ్దిదారులకు ప్రభుత్వం అమృత పాఠశాల నందు పట్టా పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పిచ్చా టూరు నీరు వాయి గ్రామానికి చెందిన నిరుపేద రైతులకు 406 మంది కి బుధవారం ఉదయం 10:30 గంటలకు ప్రభుత్వ పాఠశాల నందు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదగా ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఆశయాలను పట్టాలను పట్టు వీడని విక్రమార్కుడిలా పదవుల కన్నా అభివృద్ధి, ప్రజలే ముఖ్యం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలను నియోజకవర్గ స్థాయిలో అమలుపరుస్తూ ఉన్నామని తెలిపారు. ఈ శుభకార్యక్రమానికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డి ఇళంగోవ రెడ్డి, పద్దు రాజు, ఆరణియార్ చైర్మన్ రవి, నాగరాజు, అరుళ్ ప్రకాష్, కరివరధన్, ఏకాంబరం, శరవణన్, ఆరుమగం అధికారు ఎమ్మర్వోల చంద్రబాబు నాయుడు, ఎంపిడివో రవి కుమార్, ఏవో శివయ్య, మండలంలో ఉన్న టిడిపి, బిజెపి ,జనసేన, నాయకులు, కార్యకర్తలు, గ్రామానికి చెందిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసారు.

## వెంకటరమణ పదవీ విరమణ వేడుకల్లో హర్షిత్‌రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి రామచంద్రపురం.
రామచంద్రాపురం మండలం సి.రామాపురంకు చెందిన వెంకటరమణ టీటీడీ ఏఎన్‌సీలో ఉద్యోగిగా పనిచేస్తూ పదవీ విరమణ చెందారు. ఆయన పదవీ విరమణ సత్కార వేడుకలకు రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి హాజరయ్యారు. వెంకటరమణ, భారతి దంపతులకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ శేష జీవితం ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సత్యవేడు టీడీపీలో క్లారిటీ: నియోజవర్గ ఇంచార్జ్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలోనే పార్టీ కార్యక్రమాలు!



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.
పనబాక లక్ష్మి తిరుపతి జిల్లా పార్లమెంట్ టీడీపీ అధ్యక్షురాలు వెల్లడి. సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అంతర్గత వ్యవహారాలపై పార్టీ అధిష్ఠానం పూర్తి స్పష్టతనిచ్చింది. బుధవారం నాడు తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జ్ కూరపాటి శంకర్ రెడ్డి. నాయకత్వాన్ని బలపరుస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. అధిష్ఠానం ఆదేశం: ముఖ్యమంత్రి మరియు పార్టీ అధిష్ఠానం ఆదేశాల ప్రకారం సత్యవేడు నియోజకవర్గ అధికారిక కో-ఆర్డినేటర్ శంకర్ రెడ్డి నియోజకవర్గంలో ఏ అధికారిక కార్యక్రమమైనా ఆయన ఆధ్వర్యంలోనే జరగాలి. కేడర్‌కు పిలుపు: క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారితో పాటు పార్టీ (ఐడి కార్డు) పొందిన కార్యకర్తలందరూ శంకర్ రెడ్డి ని అనుసరిస్తూ పార్టీని బలోపేతం చేయాలి. పార్టీ అంతర్గత క్రమశిక్షణ: సస్పెన్షన్ వేటు పడిన ప్రజాప్రతినిధులపై పార్టీ పరంగా ఉన్న నిబంధనలు యథావిధిగా కొనసాగుతాయి. ఎమ్మెల్యేగా వారి విధులు వారు నిర్వహించుకోవడానికి అభ్యంతరం లేకపోయినా, పార్టీ అధికారిక పగ్గాలు మాత్రం శంకర్ రెడ్డి చేతుల్లోనే ఉంటాయి. వదంతులకు తావులేదు: సోషల్ మీడియాలో లేదా ఇతర పార్టీల ద్వారా వచ్చే ఎలాంటి ఊహాగానాలను, పుకార్లను కేడర్ నమ్మాల్సిన అవసరం లేదు. పార్టీ లైన్ విషయంలో ఎలాంటి గందరగోళం లేదు. "సత్యవేడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మొత్తం ఇంచార్జ్ శంకర్ రెడ్డి నాయకత్వంలోనే నడుస్తుంది. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదు."అంటూ తిరుపతి జిల్లా పార్లమెంట్ అధ్యక్షురాలు పనభాగలక్ష్మి వెల్లడించారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంపై క్షేత్రస్థాయి తనిఖీ రాష్ట్ర ఆహార కమిటీ చైర్మన్

### -చింతా విజయ్ ప్రతాప్, పరిశీలన



ప్రజా భూమి ప్రతినిధి,
బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని పల్లమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిటీ చైర్మన్ చింత విజయ్ ప్రతాప్ రెడ్డి సందర్శించి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని చైర్మన్ స్వయంగా రుచి చూసి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో ముచ్చటించారు. భోజనానికి వినియోగిస్తున్న బియ్యం, పప్పులు తదితర నిల్వలను పరిశీలించి నిర్వహణ తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల వంటశాల, భోజనశాల, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించిన చైర్మన్, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు సంతృప్తికరంగా ఉందని పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం సహాయ సంచాలకుడు వెంకటరమణ, మధ్యాహ్న భోజన పథకం సీనియర్ సహాయకుడు వెంకటేశ్వరరావు, పుత్తూరు ఉప విద్యాశాఖ అధికారి మహేశ్వరరావు, బి.ఎన్. కండ్రిగ మండల విద్యాశాఖ అధికారులు కె. రవీంద్రనాథ్, ఏ. ముని సుబ్రహ్మణ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు ఘనంగా అన్నదానంతో సేవా స్ఫూర్తిని చాటిన వైఎస్సార్‌సీపీ నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి,
బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలో మాజీ ముఖ్యమంత్రి, దివంగత ప్రజానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే. మణి నాయుడు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ప్రజా సంక్షేమ పాలన, రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళల అభ్యున్నతి కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను నాయకులు స్మరించుకున్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన మహానేతగా వైఎస్సార్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. జయంతి సందర్భంగా వైఎస్సార్ సేవా స్ఫూర్తిని గుర్తు చేస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని భోజనం చేశారు. పేద ప్రజలకు సేవ చేయడమే వైఎస్సార్‌కు అందించే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు కే. మణి నాయుడు మాట్లాడుతూ, వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అని అన్నారు. ఆయన చూపిన సంక్షేమ మార్గంలో నడుస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, రవి రెడ్డి గురవయ్య, రమేష్ నాయుడు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పించారు. అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించి ఆయన సేవా తత్వాన్ని మరోసారి చాటిచెప్పారు.

## తెల్లబోయిన తెలుగు గంగ... అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆవేదన



ప్రజా భూమి ప్రతినిధి ఓజిలి
తిరుపతి జిల్లా, ఓజిలి మండలం ఏనుగువాడ గ్రామ పరిసర ప్రాంతంలోని 5వ కెనాల్ బ్రాంచ్ తెలుగు గంగ కాలువలో అనధికారికంగా మోటార్లు ఏర్పాటు చేసి నీటిని తోడుకుంటున్నారని స్థానిక గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఆక్రమిత భూములకు నీటిని మళ్లిస్తున్నారని వారు పేర్కొంటున్నారు. తెలుగు గంగ ప్రాజెక్టు రాష్ట్రానికి ఎంతో కీలకమైనదని, దానిని ప్రజల సంక్షేమం కోసం తీసుకొచ్చిన మహానేత ఎన్.టి. రామారావు ఆశయాలకు విరుద్ధంగా ప్రస్తుతం కాలువల పరిరక్షణలో నిర్లక్ష్యం కనిపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువలో అనధికారిక మోటార్లు ఏర్పాటు చేసినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. కాలువలను పర్యవేక్షించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ, ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై అధికారుల వైఖరి పట్ల ప్రజల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయని, కాలువలో ఏర్పాటు చేసిన మోటార్లను ఎందుకు తొలగించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని గ్రామస్థులు అంటున్నారు. ఈ సమస్యపై గ్రామస్థులంతా కలిసి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలువలోని అనధికారిక మోటార్లను తొలగించి తెలుగు గంగ కాలువను పరిరక్షించే చర్యలు చేపడతారా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.

## శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి సంబరాలు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.
శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆదేశాలతో శ్రీకాళహస్తి పట్టణం నందు గల వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ,చందు, శంకర్ ,మహేష్ ,నాగరాజు ,అరవింద్, దేవా, సారథి, అల్లావుద్దీన్ ,చిరంజీవి, సుబ్రహ్మణ్యం,మనీ తదితరులు పాల్గొన్నారు.

## గాదంకిలో గంగమ్మ జాతరకు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి





ప్రజా భూమి ప్రతినిధి పాకాల.
పాకాల మండలం గాదంకిలో బుధవారం జరిగిన గంగమ్మ జాతరకు రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన తరువాత పార్టీ నాయకుల ఇళ్లకు వెళ్లి వారి ఆతిథ్యం స్వీకరించారు. గంగమ్మ జాతర సందర్భంగా గ్రామపెద్దలు, పార్టీ నాయకులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం పార్టీ నాయకులతో కలసి విందులో పాలుపంచుకున్నారు. ఈ జాతర కార్యక్రమంలో పాకాల మండల వైఎస్ఆర్‌సీపీ నాయకులు, గాదంకికి చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మహానేత వైఎస్ఆర్ ఆశయాలే వైఎస్సార్‌సీపీకి దిక్సూచి: చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి,
రామచంద్రపురం
ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు రామచంద్రాపురం మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వేడుకల్లో పాల్గొని మహానేత విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, రైతు, పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని పాలనకు కేంద్ర బిందువుగా నిలబెట్టిన మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా నాయకత్వం రాష్ట్ర రాజకీయ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. ప్రజా సంక్షేమానికి అంకితమైన వైఎస్ఆర్ ఆశయాలే వైఎస్సార్‌సీపీకి దిక్సూచిగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేయడం, సంక్షేమ పాలనను కాపాడడం, మహానేత చూపిన ప్రజాసేవ మార్గంలో ముందుకు సాగడమే ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్త బాధ్యత అని ఆయన అన్నారు. వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ విధానాలు ఇప్పటికీ కోట్లాది కుటుంబాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. మహానేత చూపిన విలువలు, ప్రజల పట్ల నిబద్ధతను భావితరాలకు చేరవేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, ఆ ఆశయ సాధనకే పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, యువజన, విద్యార్థి విభాగం నాయకులు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి జయంతి వేడుకలను విజయవంతం చేశారు.



# రైతు ఉత్పత్తిదారుల ( ఎఫ్ పి ఓ) ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం




ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి
తిరుపతి జిల్లా జిల్లా కలెక్టర్ .డా. వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎఫ్ పి ఓ ల అభివృద్ధి ఆశించినంత స్థాయిలో లేదు అని తెలిపారు. దీని కొరకు రైతులు స్థానికంగా పండించే ఉత్పత్తుల కు విలువని జోడించి సరియైన బ్రాండింగ్ మరియు మార్కెటింగ్ చేయడం ద్వారా 10 నుండి 15% వృద్ధిని పొందవచ్చునని తెలిపారు. గ్యాప్ సర్టిఫికేషన్ ద్వారా జాతీయ అంతర్జాతీయ మార్కెట్లలో మన ఉత్పత్తులకు అధిక విలువ పొంద వచ్చునని అంతేకాక వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు మన్మయంతో పనిచేసి ఎఫ్ పి ఓ ల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. రాబోయే 10 సంవత్సరాలలో ప్రతి రైతు ఎస్ పి ఓ లలో భాగస్వామ్యులుగా ఉండి అభివృద్ధి చెందాలని ఆశించారు. ఎఫ్.పి.ఓ. సి.బి.బి.వో ప్రతినిధులు వారి వారి ప్రగతి నివేదికలను, వారు ఎదుర్కొం టున్న సమస్యలను కలెక్టర్ కి నివేదించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ ప్రసాద రావు మాట్లాడుతూ జిల్లాలో 38 ఎఫ్ పి ఓ లు వాటికి అనుబంధంగా 15 సి బి బి ఓ లు పని చేస్తున్నాయని తెలిపారు. ఎఫ్ పి ఓ లు . సి బి బి ఓ ల తో వ్యవసాయ శాఖ ఆన్ లైన్ మీటింగ్ లు ఏర్పాటు చేయడం ద్వారా వారికి ఉ న్న సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైన ఎఫ్ పి ఓ లకు సిహెచ్ సి. కిసాన్ డ్రోన్స్, ఆయిల్ మిల్లులు మరియు విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల లైసెన్సులు మంజూరు చేస్తామని తెలిపారు. ఎరువుల లైసెన్సులు తీసుకున్న ఎఫ్ బి ఓ లు ఎరువుల వ్యాపారాన్ని తప్పని సరిగా చేయాలని సూచించారు. సి.బి.బి. వోలు వారి పరిధిలోని ఎఫ్.పి.ఓ ల ఆర్థిక బలోపేతానికి తగిన సూచనలు సలహాలు సహకారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, ఎఫ్ పి ఓ. సి.బి.బి.వో ల ప్రతినిధులు, ఎల్. డి. ఎం. రాస్ కె.వి.కె ప్రధాన శాస్త్రవేత్త, ఆత్మ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను రేణిగుంట పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తనయురాలు పవిత్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి "జయహో వైఎస్ఆర్" నినాదాలతో ఆయన సేవలను స్మరించుకున్నారు. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు. ఈ సందర్భంగా పవిత్ర రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని కొనియాడారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ సిద్ధగుంట సుధాకర్ రెడ్డి, ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి సంధ్య, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, మాజీ సర్పంచ్ నగేషం, పేరూరు పురుషోత్తం రెడ్డి, జువ్వల దయాకర్ రెడ్డి, రఫీ ఉల్లా, ఇరానీ ఖాదర్, గణేష్ రెడ్డి, బాబు రెడ్డి, కుమార్, శీను,వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తంగేళ్లపాలెం పిఏసిఎస్ రైతులకు ఊరట,వడ్డీ మాఫీ, ఓటీఎస్ పథకం అమలు



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు
తొట్టంబేడు మండలం తంగేళ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఏసిఎస్ కార్యాలయంలో సోమవారం బోర్డు సమావేశం జరిగింది.చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డిసిసిబి ఆదేశాల మేరకు రైతులకు భారీ ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకున్నట్లు సంఘం చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్,డైరెక్టర్ బత్తయ్య ధనంజయలు,సీఈవో పి.చిరంజీవిరెడ్డి సంయుక్తంగా వెల్లడించారు.మరణించిన రైతుల రుణాలపై పూర్తి వడ్డీ మాఫీ 31-03-2016 కు ముందు రుణం తీసుకుని మరణించిన రుణగ్రహితల రుణాలపై వడ్డీ,వడ్డీపై వడ్డీ,అపరాధ వడ్డీ పూర్తిగా మాఫీ చేయనున్నారు. మరణ ధృవీకరణ పత్రంతో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు సంఘాన్ని సంప్రదించాలని సూచించారు.ఓ టిఎస్-వన్ టైమ్ సెటిల్మెంట్ పథకం దీర్ఘకాలిక బకాయిలు, ఎన్.పి.ఏ గా మారిన ఖాతాల కోసం ఓ టి ఎస్ పథకాన్ని అమలు చేస్తున్నారు.31-03-2016కు ముందు మంజూరైన, ఎన్.పి.ఏ గా మారిన రుణాలు.దీర్ఘకాలిక రుణాలపై ఐ,ఓడి, పిఐ మాఫీ.ఒక్కో రుణగ్రహితకు గరిష్టంగా రూ.5 లక్షల బకాయిలు వరకు వర్తిస్తుంది.సెటిల్మెంట్కు 6 శాతం ఫ్లాట్ వడ్డీ లేదా గరిష్టంగా 7 శాతం వడ్డీతో లెక్కిస్తారు. 6సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బకాయిలకు 6 శాతం ఫ్లాట్ వడ్డీ వర్తిస్తుంది.ఓటీఎస్ ప్రతిపాదనలను పరిశీలించేందుకు పిఏసిఎస్ స్థాయిలో డిసిసిబి బ్రాంచ్ మేనేజర్,శాఖ పర్యవేక్షకుడు,పిఏసిఎస్ సిఇఓ తో కమిటీ ఏర్పాటు చేశారు. ప్రధాన కార్యాలయం ఆమోదించిన రైతుల జాబితాకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని అధికారులు తెలిపారు.ఈ అవకాశాన్ని మండలంలోని రైతు సోదరులందరూ సద్వినియోగం చేసుకోవాలని,పూర్తి వివరాలకు తంగేళ్లపాలెం పిఏసిఎస్ కార్యాలయాన్ని సంప్రదించాలని చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్ కోరారు.

# టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యునిగా దేవాదాయ-శాఖ కార్యదర్శి ప్రమాణ స్వీకారం



ప్రజా భూమి ప్రతినిధి తిరుమల
టీటీడీ ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యునిగా దేవాదాయ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు బుధవారం తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. కె.కన్నబాబు కు శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అదనపు ఈవో అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవోలు భాస్కర్, శ్రీమతి ప్రశాంతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ 77వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కొరముట్ల శ్రీనివాసులు



ప్రజా భూమి ప్రతినిధి రైల్వేకోడూరు
దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 77వ జయంతి సందర్భంగా బుధవారం ఉదయం రైల్వేకోడూరులోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రిగా అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలు, పేదల అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించుకుంటూ నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పంజం వేణుగోపాల్ రెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెరువు శ్రీనివాసులురెడ్డి, మాదినేని వెంకట్ రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు శివారెడ్డి, జడ్పీటీసీ రత్నమ్మ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మందల, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నందా బాల, పట్టణ అధ్యక్షుడు సీహెచ్ రమేష్, ఎంపీటీసీలు పుష్పలత, బండారు మల్లికార్జున, జిల్లా యూత్ సెంట్రల్ సెక్రటరీ గని (రాజా), దమ్ము రఘు, మాజీ సర్పంచులు ప్రభాకర్, శివయ్యతో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ శక్తి పీఠాన్ని దర్శించుకున్న టీటీడీ సంయుక్త కార్యనిర్వహణ అధికారి(జేఈవో) డా. శరత్




ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం
తిరుమల తిరుపతి దేవస్థానములు సంయుక్త కార్యనిర్వహణ అధికారి డా. శరత్ మంగళవారం రాత్రి రాయలచెరువులోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీ శక్తి పీఠాన్ని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న జేఈవో కు శ్రీశక్తి పీఠం నిర్వాహకులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం డా. శరత్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠం పరిపాలన అధికారి శ్రీకాంత్ ఆచార్య కార్యదర్శి చంద్రశేఖర్ ఆయనకు అమ్మవారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం పలికారు. అనంతరం కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి మరియు మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి శ్రీరమ్యానంద భారతి మహాస్వామినీ వారిని కలిసి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా డా. శరత్ మాట్లాడుతూ, రాయలచెరువు శ్రీ శక్తి పీఠం ఎంతో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమని, ఇక్కడి ప్రశాంత వాతావరణం భక్తులలో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందిస్తుందని కొనియాడారు.

# బాల్యవివాహ నిరోధక చట్టం, పోక్సో చట్టం, హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగం, శక్తి యాప్ ప్రాముఖ్యతపై విద్యార్థినులకు అవగాహన కల్పించిన చిత్తూరు జిల్లా శక్తి టీం పోలీసులు



ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు
చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు శక్తి బృందాలు, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ కరీమునిస్సా ఆధ్వర్యంలో బుధవారం చిత్తూరు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కరీమునిస్సా మాట్లాడుతూ బాల్యవివాహం చట్టవిరుద్ధమని, 18 సంవత్సరాలు నిండకముందే బాలికలకు వివాహం జరిపించడం నేరమని తెలిపారు. చిన్న వయసులో వివాహం చేయడం వల్ల చదువుకు అంతరాయం కలగడం, ఆరోగ్య సమస్యలు తలెత్తడం, భవిష్యత్తు దెబ్బతినే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. బాలికలు విద్యను పూర్తి చేసి స్వయం సమృద్ధి సాధించేలా లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. పోక్సో చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు పిల్లలపై జరిగే లైంగిక వేధింపులు, లైంగిక దాడులు వంటి నేరాలకు కఠినమైన శిక్షలు ఉంటాయని వివరించారు. ఇలాంటి సంఘటనలు ఎదురైతే భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 112 అత్యవసర సేవల నంబర్, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తుంచుకోవాలని, అవసరమైన సమయంలో వాటి ద్వారా తక్షణ సహాయం పొందవచ్చని తెలిపారు. మహిళలు, బాలికల భద్రత కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ఎంతో ఉపయోగకరమని వివరించారు. ఈ యాప్‌లోని ఎస్ఓఎస్ బటన్‌ను నొక్కగానే సమీప పోలీస్ స్టేషన్‌కు వెంటనే సమాచారం చేరుతుందని, అలాగే కుటుంబ సభ్యులకు కూడా సమాచారం పంపబడుతుందని తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం అందించడంలో ఈ యాప్ సమర్థవంతంగా పనిచేస్తుందని వివరించారు. అనంతరం విద్యార్థినులకు శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి దాని వినియోగ విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ హెడ్‌మిస్ట్రెస్ జెస్సి, మహిళా పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ వెంకటేశ్వరులు, శక్తి టీం సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# బి. ఎన్ కండ్రిగ మండలం లో ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి బి ఎన్ కండ్రిగ
బి. ఎన్ కండ్రిగ మండలం లో దివంగత మహా నేత, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు మరియు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ముందుగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మణి నాయుడు మరియు నాయకులు కలిసి కేక్ కట్ చేసి ఆయన జయంతిని ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొని అన్నదానం స్వీకరించారు. ఈ సందర్భంగా మణి నాయుడు మాట్లాడుతూ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల కోసం చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచివున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఉగ్గుమూడి గురునాథం జిల్లా క్రియాశీలక కార్యదర్శి జొన్నల గోపాల్ రెడ్డి మరి ఆర్టిఏ విభాగం రవి రెడ్డి మరియు వైస్ ఎంపీపీ బాబు రెడ్డి, అజయ్ రెడ్డి, మాజీ సర్పంచ్ గురవయ్య దేవదాసు రెడ్డి,మరియు నాగూర్, అశోక్,ప్రసాద్ పాల్, ప్రసాద్, రాజయ్య, ధర్మయ్య,కత్తి సురేష్, ఎ. సురేష్ ఆనంద్,కిరణ్ యాదవ్, కత్తి శివ,చంద్ర, రమేష్,సిద్దేశ్వర శ్రీధర్,,పెనుబాకు వెంకటేష్ , చిరంజీవి వెంకటేష్, మోహన్,సురేష్ శ్రీను, శివయ్య, శేఖర్ యాదవ్,వెంకట కృష్ణయ్య, ముని రాజేష్,స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగానికి డిజిటల్ ట్రైనింగ్ సెంటర్ దోహదం -- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,
రైతులు, వ్యవసాయ అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకునేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ ట్రైనింగ్ సెంటర్‌ను బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో డిజిటల్ సాంకేతికత వినియోగం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంలో ఈ ట్రైనింగ్ సెంటర్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ సెంటర్ నందు వ్యవసాయ అనుబంధ శాఖలు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు, సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ) ధనుంజయ రెడ్డి, కెనరా బ్యాంక్ డీజీఎం శ్రీ రామ్మోహన్, తొట్టంబేడు గ్రీన్ ప్యానెల్ ఇండస్ట్రీస్ ప్రతినిధి బాలాజీ, ప్రకృతి వ్యవసాయ శాఖ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఏ షణ్ముఖం. వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంటలో అంగరంగ వైభవంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట
రేణిగుంట పట్టణంలోని వైఎస్ఆర్ కూడలి వద్ద మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను రేణిగుంట మండల, పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె కాటంరెడ్డి శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, గజమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీపవిత్ర రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలను ప్రజలు ఎప్పటికీ మరువలేరని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన 108 అంబులెన్స్ సేవలు, ఆరోగ్యశ్రీ, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు అనేక సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు.ప్రస్తుత ప్రభుత్వం గతంలో అమలైన అనేక సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో మళ్లీ రాజన్న రాజ్యం రావాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, అన్యాయాలు, అక్రమాలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, రానున్న రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోకి వస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి,హరి ప్రసాద్ రెడ్డి, సంధ్యారాణి,ప్రభాకర్,నగేష్, ఇర్ఫాన్, పురుషోత్తం రెడ్డి,యోగేశ్వర్ రెడ్డి,దయాకర్ రెడ్డి,గణేష్ రెడ్డి,ముని శేఖర్ రెడ్డి,ఆనంద్ రావ్,ఖదీర, వెంకట్ రమణ,షబీర్,ఇరాని ఖాదర్, అస్సన్,రఫీ, బుజ్జమ,పర్వీన్,జ్యోతి,మాజీ ఎంపీటీసీ నాగరాజు, సూరి, లోహీ, రమణ, శ్రీకాంత్,ఇంబనాథన్, అజిత్,రంజిత్, నరేష్,ఉప్పు రమణ, జిక్రియ, సరోజమ్మ, చిన్ను,యుగంధర్,అమర్నాథ్ రెడ్డి,తారక్ రామ నగర్ వెంకటయ్య,ధర్మ, తహసీన,భాస్కర్, సందీప్,ప్రదీప్, మోహన్,జాన్ బాబు,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం: ఎమ్మెల్యే పులివర్తి నాని




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్
తిరుపతి రూరల్ మండలానికి చెందిన శివశంకర్, తాతారావులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని. శివశంకర్‌కు 1,20,000, తాతారావుకు 1,84,000 చొప్పున మొత్తం 3,04,000 విలువైన చెక్కులను వారి నివాసాలకు వెళ్లి స్వయంగా అందజేశారు. ప్రతి పేదవాడికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైద్య చికిత్సల కోసం పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా సీఎం సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. సీఎం సహాయనిధి మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నానికి లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చింది వైఎస్సార్ వైయస్సార్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ మేరీగ మురళి





ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
పార్టీలకతీతంగా పేద వారందరికీ సంక్షేమ పథకాలు అందించిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్య చదివేందుకు ఆర్థికంగా సహాయ పథకాన్ని ప్రవేశపెట్టిన యుగపురుషుడు అని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరీగా మురళి వెల్లడించారు. గూడూరు పట్టణంలోని శాంతినగర్ వద్ద ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైయస్సార్ జయంతి సందర్భంగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరీగ మురళి మరియు నాయకులు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు కేక్ కట్ చేసి అందరికీ అందించారు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు ఎమ్మెల్సీ మేరీగా మురళి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ జయంతి పండుగలా జరుపుకుంటున్నారని ఆ మహానీయుడు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండిపోతాడని అన్నారు పేద వారందరికీ సంక్షేమ పథకాలు అందించి వారి ఉన్నతకి ఎంతో దోహదపడ్డారని తండ్రికి తగ్గ తనయుడిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందించారని గుర్తు చేశారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అవినీతి అరాచక పాలన సాగుతుందని కొంతమంది పోలీసు అధికారులు అత్యుత్సాహంతో ప్రవర్తిస్తున్నారని న్యాయబద్ధంగా విధులు నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, విజయమోహన్ రెడ్డి, మీరా రెడ్డి ,బత్తిని విజయకుమార్ బొమ్మిడి శ్రీనివాసులు మల్లు విజయకుమార్ రెడ్డి ,నాగరాజు,మధుసూదన్ రెడ్డి రాజేష్,సుబ్బారావు ,మురళి ,తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ భూమిని వాళ్లకే స్వాధీనం చేయిస్తాం

## రెవెన్యూ మంత్రి ఆదేశాలతో తిరుపతిలో భూకబ్జాలు మంచిది కాదు

## సిపిఐ జాతీయ నాయకులు కే. నారాయణ




ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు

తిరుపతి అవిలాల చుట్టుపక్కల విలువైన భూములు అన్యాక్రాంతమవుతున్నాయని దౌర్జన్యాలు స్థానిక టిడిపి నాయకులు ప్రవేశం ఎమ్మెల్యే ప్రవేశం ఉందని పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నట్లు సిపిఐ జాతీయ నాయకులు కే నారాయణ తీవ్రంగా ఆరోపించారు బుధవారం బాలాజీ కాలనీలోని సీనియర్ సిటిజన్స్ అయిన నల్లపరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి వనజల ఇంటికెళ్లి వాళ్లను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి అత్యంత పవిత్రమైనదని ఇలాంటి చోట్ల దౌర్జన్యాలు రౌడీయిజాలు మంచిది కాదని ఇలా జరిగితే ఇది టిడిపి పైనాయకత్వానికి తీరని మచ్చగా ఉంటుందని అన్నారు. అవిలాల సర్వే నంబర్ 476/ 1 లో మూడు ఎకరాల 17 సెంట్లు భూమిని వనజ గారి కష్టార్జితంతో వారి భర్త దొరకనాథరెడ్డి ఉద్యోగరీత్యా రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో కొనుగోలు తీసుకున్న భూమిని ఈరోజు విజయవాడలోనే కైకలూరు కు చెందిన దోనేపూడి శివ నాగ ప్రసాద్ పేరుతో రిజిస్టర్ కావడం అంటే దీని వెనక రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగానే సత్యప్రసాద్ కు బినామీగా ఉన్నదని తేలింది అన్నారు రెవెన్యూ మంత్రి సహకారం లేకుండా ఇవన్నీ జరగవు అందుకే టిడిపికి నేరుగా చెప్తున్నా మీ మంత్రులే నేరుగా ల్యాండ్ కబ్జాలకు దౌర్జన్యాలకు రౌడీయిజానికి పాల్పడడం ఏమిటని ఆయన గట్టిగా ప్రశ్నించారు రౌడీలను పెట్టి సీనియర్ సిటిజన్స్ పై దాడి చేయించడం మంచిది కాదన్నారు డాక్యుమెంట్ మొత్తం పరిశీలన చేస్తే రిజిస్ట్రేషన్ చేసుకున్న వారంతా అనామకులే పోలీస్ స్టేషన్లలో పాస్ ఫోటోలు పెట్టి ఎలా దొంగల లిస్టు ప్రకటిస్తారో దీన్ని చూస్తే అలా ఉందని ఉద్యోగం చేశారు అధికారాన్ని అడ్డం పెట్టుకొని రెవెన్యూ పోలీస్ రెండు ఈ విధంగా చేస్తుంటే చట్టం ఊరుకోదని వారిని హెచ్చరించారు భవిష్యత్తులో ఈ చెడ్డ పేరు అంతా రాష్ట్ర టిడిపి నాయకులకే వర్తిస్తుందని తెలుసుకోవాలన్నారు ఏది ఏమైనా చివరికి వనజ భూమిని వాళ్లకే స్వాధీనం చేయిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య నగర కార్యదర్శి జే విశ్వనాథ్ తదితరులు ఉన్నారు.

# వైయస్సార్ ఘాట్ వద్ద అంజలి ఘటించిన తలపా దామోదరం రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 77 వ జయంతి సందర్భంగా ఇడువులపాయ, వైయస్సార్ ఘాట్ వద్ద పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి తో కలిసి నివాళులర్పించిన శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఏనలేని సేవ చేశారని, పేద ప్రజల బాంధవుడు అని, కాంగ్రెస్ పార్టీ అంటే వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటే కాంగ్రెస్ పార్టీ అని, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, జలయజ్ఞం, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, వంటి ఎన్నో గొప్ప కార్యక్రమాలను అమలు చేసినటువంటి మహనీయుడు రాజశేఖర్ రెడ్డి ని తెలిపారు.


# శ్రీకాళహస్తి లో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో కార్మికుల నిరసన..



ప్రజా భూమి ప్రతినిధి
శ్రీకాళహస్తి టౌన్

ఆర్టీసీ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. బ్యాటరీ బస్సులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించకుండా, ఆర్టీసీ ఉద్యోగులతోనే నడిపించాలని వారు డిమాండ్ చేశారు. మొదటి డ్యూటీ నుంచే ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధుల్లో పాల్గొంటూ తమ నిరసనను తెలియజేశారు. ఆర్టీసీని బలోపేతం చేయాలంటే కొత్త ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ బాధ్యత కూడా ఆర్టీసీ ఉద్యోగులకే అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.ఎస్. కుమార్, డిపో జేఏసీ నాయకులు జి.పి.ఎస్. ఆచారి, లింగమూర్తి, శివకుమార్, ఎం.ఎస్. మన్య, ఎస్ఐజే, సాధిక్, జొన్నలగడ్డ మురళి, పట్టాభి, కుప్పయ్య, రమేష్ బాబు, సడక్, వై.డి. కుమార్, కే.సీ. రెడ్డి, నరసింహులు, టీవీ లక్ష్మి, పద్మ, మాధవి, రాజ్యలక్ష్మి, బీజే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగులంతా తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ నిరసన కొనసాగించారు.

# ఇసుక అక్రమ రవాణా పై పోలీసులు మెరుపు దాడులు..!



ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి మండల పరిధిలో ఇసుక అక్రమ రవాణా జరుగుతోందన్న సమాచారంతో పోలీసులు ఒక్కసారిగా మెరుపు దాడులు నిర్వహించారు.స్వర్ణముఖీ నది నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న 8 ట్రాక్టర్లను పోలీసులు అక్కడికక్కడే పట్టుకుని సీజ్ చేశారు.సీజ్ చేసిన ఈ ఎనిమిది వాహనాలను తదుపరి చర్యల కోసం చంద్రగిరి పోలీస్ స్టేషన్ గ్రౌండ్‌కు తరలించారు.నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరించారు.మండల పరిధిలో అక్రమంగా ఇసుక, గ్రావెల్ (మట్టి) తరలించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని పోలీసులు స్పష్టం చేశారు.

# నిరాశ్రయ వృద్ధురాలికి అండగా నిలిచిన తిరుపతి జిల్లా పోలీసులు

- శ్రీనివాసం వద్ద గుర్తించిన వృద్ధ మహిళకు తక్షణ సహాయం.
- సురక్షితంగా ఆశ్రయ కేంద్రంలో చేర్పించి మానవత్వాన్ని చాటిన పోలీసులు.
- ఆపదలో ఉన్న వారికి అండగా ఉండటమే పోలీసుల సేవా ధర్మం.



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణతో పాటు ఆపదలో ఉన్న వారికి తక్షణ సహాయం అందించే దిశగా తిరుపతి జిల్లా పోలీసులు నిరంతరం సేవలందిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీనివాసం పరిసర ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసు సిబ్బందికి సుమారు 80 సంవత్సరాల వయస్సు గల ఓ వృద్ధ మహిళ రెండు రోజులుగా నిరాశ్రయ స్థితిలో అక్కడే ఉంటున్నట్లు స్థానికులు సమాచారం అందించారు. మహిళా పోలీసు సిబ్బంది వెంటనే ఆమె వద్దకు వెళ్లి వివరాలు సేకరించగా, తన పేరు విమలమ్మ, భర్త పేరు కొదండ రామారావు అని మాత్రమే చెప్పగలిగింది. వయోభారం కారణంగా ఆమె తన చిరునామా సహా ఇతర వివరాలను తెలియజేయలేని పరిస్థితిలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఆమెకు అవసరమైన సహాయం అందించి, తుకివాకలోని ఆశ్రయ వెల్ఫేర్ సెంటర్‌కు సురక్షితంగా తరలించి చేర్పించి, అవసరమైన సంరక్షణ కల్పించారు.జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, సందేశం ఇస్తూ, పోలీసుల బాధ్యత కేవలం నేర నియంత్రణ మాత్రమే కాదు, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలవడం కూడా మా విధి. వృద్ధ తల్లిదండ్రులను సంరక్షించడం ప్రతి కుటుంబ సభ్యుడి నైతిక, సామాజిక, చట్టబద్ధమైన బాధ్యత. వారిని ప్రేమతో, గౌరవంతో చూసుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం. ప్రస్తుతం కొంతమంది వృద్ధులు ఒంటరితనం, అనారోగ్యం లేదా ఇతర పరిస్థితుల కారణంగా నిరాశ్రయులుగా మారడం సమాజాన్ని ఆలోచింపజేసే అంశం. ఇలాంటి పరిస్థితుల్లో ఎక్కడైనా నిరాశ్రయులు, దిక్కులేని వృద్ధులు లేదా సహాయం అవసరమైన వ్యక్తులు కనిపిస్తే ప్రజలు మానవత్వంతో స్పందించి వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. మానవత్వం, సహానుభూతి కలిగిన సమాజ నిర్మాణానికి అందరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరుతున్నాను. అని జిల్లా ఎస్పీ తెలిపారు. తిరుపతి జిల్లా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, నిరాశ్రయులు, తప్పిపోయిన వృద్ధులు లేదా సహాయం అవసరమైన వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే అత్యవసర సేవల నంబర్ 112కు సమాచారం అందించాలని, సమాచారం అందిన వెంటనే తక్షణ చర్యలు తీసుకుని వారికి అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు.

# డీపీఆర్‌ల రూపకల్పనలో సమగ్ర దృక్పథం అవలంబించాలి

## -నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

నగర దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్స్ (డీపీఆర్‌లు) రూపకల్పనలో సమగ్ర, సమీకృత విధానాన్ని అనుసరించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా తిరుపతిని సిటీ ఆఫ్ ట్యాంక్స్ అండ్ లేక్స్ గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) రూపొందించిన క్లైమేట్ రెసిలియంట్ ఇంటిగ్రేటెడ్ వాటర్ మేనేజ్‌మెంట్ కాన్సెప్ట్ నోట్‌పై బుధవారం తుడా కార్యాలయం లో నిర్వహించిన ప్యానెల్ చర్చలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, చారిత్రాత్మకంగా తిరుపతి ప్రాంతం పరస్పరం అనుసంధానమైన చెరువులు, కుంటలు, ఫీడర్ కాలువలు, సహజ డ్రైనేజీ వ్యవస్థల ద్వారా అభివృద్ధి చెందిందన్నారు. ఈ వ్యవస్థలు వరదల తీవ్రతను తగ్గించడం, భూగర్భ జలాలను పునరుద్ధరించడం, పర్యావరణ సమతుల్యతను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. అయితే, వేగవంతమైన పట్టణీకరణ, చెరువుల్లో పూడిక పేరుకుపోవడం, నీటి వనరుల విస్తీర్ణం తగ్గిపోవడం, సహజ డ్రైనేజీ మార్గాలు మూసుకుపోవడం, చెరువుల మధ్య అనుసంధానం కోల్పోవడం, ఆక్రమణలు, మురుగు మరియు వ్యర్థ జలాలు నీటి వనరుల్లోకి చేరడం వంటి కారణాల వల్ల సహజ వరద నియంత్రణ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తుడా కార్యదర్శి డా. ఎన్.వి. శ్రీకాంత్ బాబు మాట్లాడుతూ, తిరుపతి పరిసర ప్రాంతాల్లో గుర్తించిన 23 నీటి వనరుల పునరుద్ధరణతో పాటు స్టార్మ్ వాటర్ డ్రైనేజీ వ్యవస్థను సమగ్రంగా బలోపేతం చేయాలని టీయూడీఏ ప్రతిపాదించిందని తెలిపారు. సమీప భవిష్యత్తులో ఈ నీటి వనరులన్నీ గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నీటి వనరులు, వాటి అనుసంధాన కాలువలు, సహజ డ్రైనేజీ వ్యవస్థలను శాస్త్రీయంగా పునరుద్ధరించి సంరక్షించకపోతే, 2021 నవంబర్‌లో సంభవించిన తీవ్ర వరదల వంటి పరిస్థితులు భవిష్యత్తులో పునరావృతమయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

# చంద్రగిరిలో ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 72వ జయంతి వేడుకలు..!

## టవర్‌క్లాక్ వద్ద ఘన నివాళులర్పించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి.. -మహానేత ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి




ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 72వ జయంతి సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా బుధవారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో వైఎస్ఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు పండ్లు, అల్పాహారం పంపిణీ చేయడంతో పాటు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. చంద్రగిరి పట్టణంలోని టవర్‌క్లాక్ వద్ద జరిగిన ప్రధాన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మహానేత చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ప్రజలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరు భూమి ఉన్నంతకాలం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. పేదల కష్టాలు తెలుసుకుని, వారి కన్నీళ్లు తుడిచిన అరుదైన ప్రజానాయకుడు వైఎస్ఆర్ అని కొనియాడారు. రైతు సంక్షేమం, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది కుటుంబాల్లో వెలుగులు నింపిన మహానేతగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. వైఎస్ఆర్ ప్రారంభించిన సంక్షేమ పాలనను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్లలో మరింత విస్తృతంగా అమలు చేసి ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని చేర్చారని చెప్పారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్ కుటుంబం రాజకీయాలను కొనసాగిస్తోందని అన్నారు. మహానేత వైఎస్ఆర్ మరణం రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా నిరుపేదలకు తీరని లోటని, అలాంటి మహనీయుడి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై ఉందన్నారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్ ఆర్ జయంతి కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రజలకు అల్పాహారం పంపిణీ చేసి మహానేత సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బొప్పరాజుపల్లిలో ఉచిత పశువైద్య శిబిరాలు



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం

మండలంలోని బొప్పరాజు పల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయానికి చెందిన పశువైద్య కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ పశువైద్య శిబిరాన్ని మాజీ ఎంపీపీ శ్రీమతి బిందు మాధవి ప్రారంభించారు. ఈ ఉచిత పసవైద్య శిబిరంలో డాక్టర్ మురళీధర్, డాక్టర్ పి. రమ్య, డాక్టర్ జె. దేవరత్నం పాల్గొన్నారు. స్థానిక పశువైద్యాధికారులు డాక్టర్ జయకిశోర్ మరియు డాక్టర్ భువనేశ్వరి, కిరణ్లు పశువులకు ప్రసూతి మరియు గర్భకోశ వ్యాధుల చికిత్స కోసం గైనకాలజీ విభాగం నుండి నిపుణులు డాక్టర్ సాయి గుణరశీజన్ మరియు డాక్టర్ నాగాంజనేయులు విచ్చేసి, పశువులలో ఉన్న వంధ్యత్వం (ఈతకు రాకపోవడం) సమస్యలను, ఇతర గర్భకోశ వ్యాధులను క్షుణ్ణంగా వైద్య పరీక్షలు నిర్వహించి, పాడి రైతులకు సలహాలు, ఉచిత మందులు అందజేశారు. పశువులకు ఉచితంగా వివిధ వ్యాధి నిరోధక టీకాలు వేయడంతో పాటు, అంతర పరాన్నజీవుల నిర్మూలనకు మందులను పంపిణీ చేశారు. అలాగే పాడి పశువులను ఆరోగ్యంగా ఎలా ఉంచుకోవాలి, పాల దిగుబడిని ఎలా పెంచుకోవాలనే అంశాలపై వైద్య బృందం రైతులకు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జోహార్ రాయల్, బండి విజయ్ కుమార్ రెడ్డి, ప్రకాశ్ యాదవ్, రమణా రెడ్డి, వెంకటేష్ నాయుడు, పాడు రైతులు పాల్గొన్నారు.

# బాగిర్తి వెంకటేష్ ఆధ్వర్యంలో అబ్బబ్బట్లపల్లిలో బిజెపి మండల సమావేశం




ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు , శ్రీకాళహస్తి బిజెపి సమన్వయకర్త కోలా ఆనంద్ ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అబ్బబ్బట్లపల్లిలో బుధవారం ఉదయం రూరల్ మండల స్థాయి సమావేశం బాగిర్తి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మండలస్థాయి సమావేశం లో ముఖ్య అతిథులు మండల ఇన్చార్జులు బీడీ బాలాజీ , తిరుపతి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కూనాటి నాగరాజు, మోదుగుల నాగరాజు , శ్రీకాళహస్తి రూరల్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు శివ రాయల్, మండల ఉపాధ్యక్షుడు హరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి సంబంధించిన పలు కీలక అంశాలపై, భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. ఈ కార్యక్రమంలో తదితర బిజెపి నాయకులు , కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బత్తల వల్ల పంచాయతీలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి



ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం.

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం బత్తల వల్లం గ్రామ పంచాయతీలో ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా బత్తలవల్లం గ్రామంలో మండల నాయకులు పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు..బాణాసంచా కాలుస్తూ వైయస్సార్సీపి పార్టీ జెండాను ఎగరవేసి అనంతరం రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు చిన్న మాట్లాడుతూ ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలకు వైసీపీ పార్టీ నాయకులకు గ్రామ ప్రజలకు కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమాన్ని ఇంత విజవంతం చేసేలా కృషి చేసిన గిరి రెడ్డి కి శ్రీనివాసులు రెడ్డి కి, సన్నారెడ్డి కృష్ణ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బిబత్తలవల్లం పంచాయతీలో ఈరోజు దివంగత నేత ప్రియతమ నాయకులు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి.జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఆంధ్ర రాష్ట్రానికి ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి చెందుతుందని ఉచిత కరెంటు నిరుపేదలకు ఆరోగ్యశ్రీ మరియు శ్రీ సిటీ పారిశ్రామికవాడలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఎంతో పురోగతి సాధించిన గొప్ప వ్యక్తి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ని తెలియజేశారు. సత్యవేడు నియోజకవర్గం అభివృద్ధి దిశగా పరుగులు తీస్తుంది అంటే గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి గవేసిన పునాది అని తెలిపారు శ్రీ సిటీలో రాజశేఖర్ రెడ్డి.పునాదిరాయి వేశారని ఇక్కడ కార్మికులు ఏ కష్టం రాకుండా సంతోషంగా జీవిస్తున్నారంటే అది రాజశేఖర్ రెడ్డి చలవతోనే అని వైసిపి నాయకులు కొనియాడారు ఆయన ఎక్కడ ఉన్నా ఆయన ఆత్మ శాంతించాలని కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెంమండల నాయకులు దామోదర్ రెడ్డి,చిన్న, హరి, చంద్ర రెడ్డి,జయచంద్ర రెడ్డి,హరి రెడ్డి,భాస్కర్ రెడ్డి, శేఖర్ రెడ్డి,వినోద్, ప్రభాకర్, మునిశేఖర్ యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్, శ్రీను,కిషోర్ కారిపాకం ప్రశాంత్, మరియు వరదయ్యపాలెం మండల నాయకుడు,బత్తలవల్లం పంచాయతీ నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

ప్రజాభూమి



# వ్యవసాయ రుణాల మాఫీ పథకాన్ని ప్రతి రైతు కుటుంబానికి వర్తింప చేయాలి

**- రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విజ్ఞప్తి**



ప్రజాభూమి, వేంపల్లె

వ్యవసాయ రుణాల మాఫీ పథకాన్ని కేవలం అమరావతి ప్రాంత రైతులకే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి రైతు కుటుంబానికి వర్తింప చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయం గిట్టుబాటు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు లభించక, ఎరువుల ధరలు పెరగడంతో రైతులపై భారం పెరిగిందన్నారు. అమరావతిలో రెండో విడత భూ సమీకరణ కోసం భూములు ఇస్తున్న ఏడు గ్రామాల రైతు కుటుంబాలకు రూ. 1.50 లక్షల వరకు వ్యవసాయ రుణాల మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్రంలోని అన్ని రైతు కుటుంబాలకు వర్తింప చేసి ప్రతి రైతు కుటుంబానికి రూ. 1.50 లక్షల వరకు వ్యవసాయ రుణాల మాఫీ చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తులసి రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లెం విజయభాస్కర్, నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి విద్యా మందిరంలో విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్, స్టడీ చైర్స్ పంపిణీ



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో ఉన్న శ్రీ సరస్వతి విద్యా మందిరం హైస్కూల్లో బుధవారం జరిగిన ప్రార్థన కార్యక్రమంలో విద్యార్థులకు ఉచితంగా స్టడీ చైర్స్, రైటింగ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి. రామచంద్రారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, పాఠశాల సమితి సభ్యులు పి. అనిల్ కుమార్ రెడ్డి, ఎస్. రవీంద్రా రెడ్డి, ప్రబంధకారి సభ్యులు ఎం. దినేష్, ఎస్. మారుతి వరప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. సూర్యనారాయణ రెడ్డి పాఠశాల విద్యార్థులకు స్టడీ చైర్స్, రైటింగ్ ప్యాడ్స్ ఉచితంగా అందజేశారు. పేద విద్యార్థుల చదువులకు తోడ్పాటు అందించే ఉద్దేశంతో ఈ సహాయం చేశారు. వారి సేవలకు గుర్తింపుగా పాఠశాల యాజమాన్యం దాతను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా వారికి ధన్యవాదాలు తెలిపారు.

# పీఎండీఎస్ విత్తనాల కిట్లతో పశుగ్రాస కొరతను అధిగమించాలి..!

**-జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**- ముందస్తు విత్తనాల చల్లింపుతో పశువులకు సమృద్ధిగా అందనున్న పచ్చిమేత**



ప్రజాభూమి ప్రతినిధి,కడప: ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం అనిశ్చితంగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ముందుగానే పశుగ్రాస కొరతను నివారించేందుకు "ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్" (పీఎండీఎస్) విత్తనాల కిట్లను వినియోగించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి రైతులకు సూచించారు. వర్షాలు ప్రారంభమయ్యే ముందు పీఎండీఎస్ విధానంలో విత్తనాలను చల్లడం వల్ల తొలి వర్షాలకే అవి వేగంగా మొలకెత్తి, తక్కువ సమయంలోనే సమృద్ధిగా పచ్చి పశుగ్రాసం అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ తెలిపారు. దీనివల్ల పశుగ్రాస కొరతను సమర్థవంతంగా అధిగమించడంతో పాటు పశువులకు ఏడాది పొడవునా పోషక విలువలు కలిగిన మేత అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పీఎండీఎస్ విత్తనాల కిట్‌లో సుమారు 30 రకాల పశుగ్రాస, బహుళ ప్రయోజనకర విత్తనాలు ఉంటాయని తెలిపారు. ఈ పచ్చిమేత ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా పాల ఉత్పత్తి, పశువుల ఉత్పాదకత కూడా పెరుగుతుందని చెప్పారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా అందిస్తున్న ఈ పీఎండీఎస్ విత్తనాల కిట్ ధర కేవలం రూ. 2,000 మాత్రమేనని, ఆసక్తి గల రైతులు తమ సమీపంలోని జీవ వనరుల కేంద్రాన్ని లేదా రైతు సాధికార సంస్థ జిల్లా ప్రాజెక్టు నిర్వహణ కార్యాలయం, కొత్త బస్టాండ్ సమీపం, కడపను సంప్రదించి కిట్‌ను పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. పీఎండీఎస్ విత్తనాల కిట్లు, వాటి వినియోగంపై మరిన్ని వివరాల కోసం.. రైతు సాధికార సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (ఫోన్ : 99599 01136) ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు

# మహానేతకు వైఎస్ జగన్ ఘన నివాళులు

**- మీరే నా స్ఫూర్తి.. మీ ఆశీస్సులే నా ధైర్యం**

**- మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి**



ప్రజాభూమి, వేంపల్లె

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. బుధవారం వైఎస్ఆర్ ఘాట్ వద్ద తల్లి వైఎస్ విజయమ్మ, సతీమణి వైఎస్ భారతితో కలిసి పుష్పాంజలి ఘటించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తండ్రిని స్మరించుకుంటూ మీరే నా స్ఫూర్తి.. మీ ఆశీస్సులే నా ధైర్యం అంటూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భావోద్వేగాన్ని వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన వైఎస్ఆర్ అభిమానులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు జోహార్ వైఎస్ఆర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం వారందరినీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్యేలు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, డా. దాసరి సుధ, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాసులు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, వేంపల్లె జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం అభినందనీయం

**- నూతన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీలేఖకు శుభాకాంక్షలు తెలిపిన ఎన్నారై చంద్ర..**

**- రైతుల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్ష**



ప్రజాభూమి, సిద్ధవటం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో బీసీ సామాజిక వర్గాలకు, మహిళలకు ప్రాధాన్యం కల్పించడం అభినందనీయమని రాజంపేట టీడీపీ పార్లమెంట్ వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి ఎన్నారై చంద్ర అన్నారు. మండలంలోని మాధవరం--1 రామకృష్ణాపురం గ్రామంలో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టనున్న శ్రీలేఖను బుధవారం ఆయన శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీసీ మహిళకు ఈ పదవి దక్కడం ప్రభుత్వం మహిళల పట్ల చూపుతున్న గౌరవానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ చేసిన కృషి అభినందనీయమని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రతినిధి దేరంగుల శ్రీకాంత్ మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధితో పాటు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయానికి సమష్టిగా పనిచేస్తామని, సహకరించిన అతికారి కృష్ణతో పాటు రాజంపేట టీడీపీ ఇన్‌చార్జి చమర్తి జగన్మోహన్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీలేఖ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పరామర్శ

**- రేణుక డిగ్రీ పూర్తయ్యే వరకు విద్యా ఖర్చులు భరిస్తానని హామీ**



ప్రజాభూమి, వేంపల్లె

మండలంలోని తాళ్లపల్లె గ్రామం వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మురళీకృష్ణ, వెంకటలక్ష్మమ్మ కుటుంబ సభ్యులను కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన రేణుక ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదువుతోందని, ఆమె డిగ్రీ వరకు చదవాలనే ఆసక్తి ఉందని జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రేణుక డిగ్రీ పూర్తయ్యే వరకు విద్యకు అయ్యే ఖర్చులను తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ అవినాష్ రెడ్డి ఇచ్చిన భరోసాపై కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్తులూరు మాజీ సర్పంచ్ ఆర్ఎల్వీ ప్రసాద్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు పద్మా రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కేసుల పరిష్కారానికి న్యాయవాదుల సహకరించాలని అదనపు జిల్లా జడ్జి వి.వెంకటేశ్వర్ రావు కోరారు. బుధవారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహణపై బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ ఆధ్వర్యంలో సీనియర్ సివి జడ్జి హేమలత, జూనియర్ సివిల్ జడ్జీలు నిఖిల్ రెడ్డి, లలితా లక్ష్మి హారిక కోట లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా జడ్జి మాట్లాడుతూ, ప్రతి న్యాయవాది తమ పరిధిలో కేసుల పరిష్కారానికి సహకరించాలన్నారు. బార్, బెంచ్ నడుమ సత్సంబంధాలు ఉన్నప్పుడే ఏదైనా సాధ్యమవుతుందని తెలిపారు. రాజీ కాదగిన కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకునేలా కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు. సాధ్యమైనంత ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించేందుకు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోపాలకృష్ణ, ఏజీపీ రామచంద్రప్ప న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతికతతో రైతులు అధిక దిగుబడులు సాధించాలి..!

**- జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్**

**- ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డితో కలిసి.. ప్రతిభ బయోటెక్--కృషి విజ్ఞాన కేంద్రం సాంకేతిక సహకార కార్యక్రమం ప్రారంభం**

ప్రజాభూమి ప్రతినిధి,వీరపునాయుని పల్లి, వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేయడం ద్వారా అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధించవచ్చని జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్ అన్నారు. బుధవారం వీరపునాయునిపల్లె మండలం పాలగిరి గ్రామంలోని "ప్రతిభ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్" ఆధ్వర్యంలోని "ఆర్ఎం కిసాన్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్" మరియు "కృషి విజ్ఞాన కేంద్రం--బారామతి" మధ్య సాంకేతిక సమాచార పరస్పర అవగాహన కార్యక్రమాన్ని కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులు, నాణ్యమైన విత్తనాలు, సమతుల్య పోషక నిర్వహణ, సేంద్రియ సాగు, నీటి పొదుపు సాంకేతికతలు, సమగ్ర పంటల యాజమాన్య విధానాలను రైతులు అవలంబించాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పరిశోధనా సంస్థలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రభుత్వ శాఖలు, ప్రైవేటు సంస్థలు సమన్వయంతో పనిచేస్తే వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు తీసుకురావచ్చని పేర్కొన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఆధునిక సాగు పద్ధతులను అనుసరించి శాస్త్రవేత్తల సూచనలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రతిభ బయోటెక్ సంస్థ రైతాంగ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని 2023లో వీరపునాయునిపల్లె మండలం పాలగిరి గ్రామంలో 95 ఎకరాల విస్తీర్ణంలో ఆర్ఎం కిసాన్ సెంటర్‌ను ఏర్పాటు చేసిందని, దేశ రైతాంగానికి శాస్త్రీయ వ్యవసాయ పరిజ్ఞానాన్ని చేరవేయాలనే లక్ష్యంతో ఈ పరిశోధన, శిక్షణ కేంద్రాన్ని అభివృద్ధి చేసిందన్నారు. ఆర్ఎం కిసాన్ సెంటర్‌లో రైతులకు పూర్తిగా ఉచితంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, సేంద్రియ వ్యవసాయం, పోషక పదార్థాల సమతుల్య వినియోగం, నేల ఆరోగ్య పరిరక్షణ, పంటల నిర్వహణ, ఆధునిక సాగు విధానాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. రైతుల ఆదాయం పెంచే వినూత్న వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా పరిచయం చేయడం ఈ కేంద్రం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. అలాగే.. కృషి విజ్ఞాన కేంద్రం--బారామతి శాస్త్రవేత్తలతో సాంకేతిక సహకారానికి శ్రీకారం చుట్టడం ద్వారా అత్యాధునిక వ్యవసాయ సాంకేతికతను రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోందన్నారు. శాస్త్రీయ సాగు పద్ధతులపై నిపుణుల మార్గదర్శకంతో రైతులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఈ భాగస్వామ్యం ఎంతగానో దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. దాదాపు 16 రాష్ట్రాల్లో రైతు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ సహజ, సేంద్రియ, స్థిరమైన వ్యవసాయ విధానాలపై రైతులకు నిరంతరం శిక్షణ అందిస్తున్న ఆర్ఎం కిసాన్ ప్రతినిధుల బృందం, మన జిల్లాలో కూడా రైతులకు సమగ్ర వ్యవసాయ సేవలను అందించేందుకు కృషి చేస్తోందన్నారు. వ్యవసాయ రంగంలో నవీన ఆవిష్కరణలకు వేదికగా ఆర్ఎం కిసాన్ సెంటర్ అభివృద్ధి చెందుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, స్థానిక నాయకులు పుత్తా నరసింహారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఉద్యాన శాఖ అధికారి రవి చంద్ర, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ ప్రమాణ స్వీకారానికి అతికారి కృష్ణకు ఆహ్వానం

**జనసేన పార్లమెంట్ సమన్వయకర్తకు ఘన సత్కారం..**

**మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తామని శ్రీకాంత్ వెల్లడి**



ప్రజాభూమి, సిద్ధవటం: వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణను ఆహ్వానిస్తూ ఘనంగా సత్కరించి గజమాల వేశారు. మండలంలోని మాధవరం-1 రామకృష్ణాపురం గ్రామంలోని తన నివాసంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రతినిధి దేరంగుల శ్రీకాంత్ మాట్లాడారు. గురువారం తన సతీమణి శ్రీలేఖ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా అతికారి కృష్ణను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు తెలిపారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తామని, కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. తమకు ఈ పదవి దక్కడంలో అతికారి కృష్ణ కీలక పాత్ర పోషించారని, ఆయన సహకారాన్ని ఎప్పటికీ మరువబోమని పేర్కొన్నారు. రాజకీయంగా ఆయన వెంటే కొనసాగుతామని, కూటమి ప్రభుత్వంలో బీసీలకు తగిన గుర్తింపు లభిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, పేరూరు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# జూలై 14లోగా ఎస్ఐఆర్ మ్యాపింగ్ 100 శాతం పూర్తిచేయాలి

**- భాకరాపేట సచివాలయంలో ప్రక్రియను పరిశీలించిన డీఆర్వో మల్లికార్జునుడు..**

**- బీఎల్ఓలకు పలు సూచనలు**



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని భాకరాపేట సచివాలయంలో బుధవారం ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పరిశీలించిన డిఆర్వో మల్లికార్జునుడు, బీఎల్ఓలు జూలై 14లోగా ఓటర్ల మ్యాపింగ్, డిజిటలైజేషన్‌ను 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌కు సహాయంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎస్‌హెచ్‌జీ వీఓఏలను నియమించినట్లు తెలిపారు. డబుల్ ఎంట్రీలు, మరణించిన వారు, వలస వెళ్లిన వారి ఓట్లను తొలగించి మిగిలిన ఓటర్ల వివరాలను మ్యాపింగ్ చేసి గడువులోపు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. 12న మరోసారి ఎస్ఐఆర్ పురోగతిని తనిఖీ చేసేందుకు వస్తానని, అప్పటిలోగా నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసేలా బీఎల్ఓలు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్తో పాటు బీఎల్ఓలు పాల్గొన్నారు.

# రౌడీయిజం, అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

**రౌడీషీటర్లపై నిరంతర నిఘా.. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు: సీఐ వెంకటేశ్వర్లు**



ప్రజాభూమి, సిద్ధవటం: ఒంటిమిట్ట సర్కిల్ పరిధిలోని సిద్ధవటం, నందలూరు, ఒంటిమిట్ట మండలాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీయిజాన్ని ఏమాత్రం ఉపేక్షించబోమని వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. బుధవారం సిద్ధవటం పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్ల కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచారని తెలిపారు. పెన్నా పరివాహక ప్రాంతాల్లో అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చెరుకూరి శ్రీధర్ ఆదేశాలను తప్పనిసరిగా అమలు చేస్తామని, అక్రమ ఇసుక రవాణాపై స్థానికుల నుంచి ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరిన ఆయన, రౌడీయిజం, అక్రమ ఇసుక రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉర్దూ టెట్ అభ్యర్థులకు బాలయ్య ఆసరా


**-ఉచితంగా టెట్ స్టడీ మెటీరియల్ పంపిణీ**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉర్దూ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ ) రాయనున్న మైనారిటీ నిరుద్యోగ యువతకు హిందూపురం ఎమ్మెల్యే, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సిఈడిఎం కార్యాలయం ద్వారా అందించిన ఉర్దూ టెట్ స్టడీ మెటీరియల్‌ను బుధవారం హిందూపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో అభ్యర్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఉర్దూ టెట్‌కు సిద్ధమవుతున్న అభ్యర్థులు మెరుగైన ఫలితాలు సాధించి ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందేందుకు ఈ స్టడీ మెటీరియల్ ఉపయోగపడుతుందని నాయకులు తెలిపారు. మైనారిటీ యువత విద్యా, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత ప్రోత్సాహకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, బాలాజీ, పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వెంకటేష్, ఉర్దూ భాషా సంఘం సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఉర్దూ టెట్ రాస్తున్న మైనారిటీ నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపోలో ఘనంగా వైయస్ఆర్ జయంతి వేడుకలు



ప్రజాభూమి,పులివెందుల

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 77వ జయంతి సందర్భంగా పులివెందుల ఆర్టీసీ డిపోలో వైయస్సార్ ఆర్టీసీ యూనియన్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు వైఎస్ మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్ ఉచిత కరెంటు, రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, 108, 104 వంటి పథకాలతో పేదలకు అండగా నిలిచారన్నారు. కార్యక్రమంలో డెలిగేట్ రామాంజనేయులు, డిపో కార్యదర్శి రమేష్, కోశాధికారి బి.మధు, సహాయ కార్యదర్శి ఆర్ఎస్ వాసులు,మహిళా నాయకురాలు సుమతి సునంద,నాయకులు డివి రత్నం, అమరేంద్రుడు, కే.ఆర్ మోహన్ అమర్నాథ్ రెడ్డి నాగేంద్రప్రసాద్,,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్

గురువారం, జులై 09, 2026




## శాంతిభద్రతల రక్షకుడు, క్రీడా కిరణం బొడ్డపాటి సత్యనారాయణకు

# ఘనంగా ఆత్మీయ వీడ్కోలు



### కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో వీడ్కోలు సభ



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

పోలీసు శాఖలో క్రమశిక్షణకు, కర్తవ్యనిష్ఠకు, మరి యు అసమాన ధైర్యసాహసాలకు మారుపేరుగా నిలిచిన కృష్ణా జిల్లా (మచిలీపట్నం) అదనపు పోలీసు సూపరింటెండెంట్ (AR) బొడ్డపాటి సత్యనారాయణ విజయవాడ సిటీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (CSW)గా బదిలీ అయ్యారు. ఇప్పటివరకు కృష్ణా జిల్లాకు అద్భుతమైన సేవలు అందించిన అడిషనల్ ఎస్పీ సత్యనారాయణకు కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మరి యు జిల్లా పోలీస్ సిబ్బంది కలసి అత్యంత ఘనంగా, ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. సహచరులు, ఉన్నతాధికారులు మరియు ఆత్మీ యుల సమక్షంలో జరిగిన ఈ సభలో సత్యనారాయణ సుదీర్ఘ, విశిష్ట సేవలను కొనియాడుతూ 'ప్రజాభూమి' అందిస్తున్న ప్రత్యేక కథనం

**మూడు దశాబ్దాల సుదీర్ఘ సేవా ప్రస్థానం**

శాఖలో ప్రవేశం:1991 జూలై 22న సబ్-ఇన్‌స్పెక్టర్ (RSI)గా పోలీసు శాఖలో అడుగుపెట్టారు.

**పదోన్నతులు:** తన అద్భుతమైన పనితీరుతో ఆర్ఐ (RI), డీఎస్పీ (DSP), అదనపు ఎస్పీ (Addl.SP - AR) వంటి కీలక పదవులను అధిరోహించారు.

**సేవా కాలం:** సుమారు 34 సంవత్సరాల 11 నెలలకు పైగా* ఆయన అందించిన సేవలు పోలీసు శాఖకే గర్వకారణం.అసాధారణ ఆపరేషనల్ విజయాలు – మావోయిస్టుల అణచివేత గ్రేహౌండ్స్ విభాగంలో పనిచేసిన కాలంలో సత్యనారాయణ చూపిన వ్యూహాత్మక నైపుణ్యం, సాహసం వర్ణనాతీతం. అనేక ఎన్‌కౌంటర్లలో పాల్గొని ఉగ్రవాద నిర్మూలనలో కీలక పాత్ర పోషించారు.

**వరంగల్ జిల్లా:** 3 ఎన్‌కౌంటర్లలో ముగ్గురు ఉగ్రవాదులను నిర్వీర్యం చేసి, 4 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

**నల్గొండ జిల్లా (తల్లవెల్లం గ్రామం):** పీడబ్ల్యూజీ (PWG) కేడర్లతో జరిగిన ప్రముఖ ఎన్‌కౌంటర్‌లో 7 గురు ముఠా సభ్యులను నిర్వీర్యం చేయడమే కాక, 8 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు.

**మహబూబ్‌నగర్ జిల్లా:** మరో పోరాటంలో 4 గురు ఉగ్రవాదులను నిర్వీర్యం చేసి, 4 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

**గుంటూరు జిల్లా:** సీపీఐ-ఎంఎల్/పీడబ్ల్యూజీ (CPI-ML/PWG)కి చెందిన మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది "యల్లమండ"ను పట్టుకోవడంలో అత్యంత కీలక పాత్ర పోషించారు.క్రీడా రంగంలో ఆంధ్రప్రదేశ్ కీర్తి పతాకం*కేవలం శాంతిభద్రతల పరిరక్షణలోనే కాకుండా, క్రీడాకారుడిగా కూడా సత్యనారాయణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిష్టను జాతీయ స్థాయిలో ఇనుమడింపజేశారు.



**కబడ్డీ:** 3 స్వర్ణ పతకాలు, 1 కాంస్య పతకం సాధించారు.

**లాన్ టెన్నిస్:** 2016 నుండి 2024 వరకు అఖిల భారత పోలీసు క్రీడా పోటీలలో అనేక స్వర్ణ, రజత పతకాలను కైవసం చేసుకున్నారు. ముఖ్యంగా 2022 (న్యూఢిల్లీ), 2023 (అహ్మదాబాద్), 2024 (బెంగళూరు) లలలో జరిగిన ఆలిండియా పోలీస్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లలో ఏపీ పోలీస్ జెండాను ఎగరేశారు.లభించిన ప్రతిష్టాత్మక పురస్కారాలు & గౌరవాలు సత్యనారాయణ నిరుపమాన సేవలకు గాను ప్రభుత్వం మరియు శాఖాపరంగా ఎన్నో అత్యున్నత అవార్డులు వరించాయి.

**పురస్కారం పేరు..లభించిన సంవత్సరం**

కఠిన సేవా పతకం 2001, ఉత్తమ సేవా పతకం 2012, అతి ఉత్తమ సేవా పతకం 2019, ఇండియన్ పోలీస్ మెడల్ (IPM) 2023.

ఇతర పురస్కారాలు: వీటికి తోడు సేవలకు గుర్తింపుగా 06 నగదు బహుమతులు, 16 ప్రశంసలు, 94 జీఎస్ఈలు (GSE), మరియు 03 ఎమ్మెస్ఈలు (MSE) లభించాయి.











**సహచరుల గుండెల్లో చెరగని ముద్ర**

సత్యనారాయణ కేవలం ఒక అధికారి మాత్రమే కాదు; సహచరుల పట్ల అనురాగం, అపారమైన వినయం కలిగిన గొప్ప నాయకుడు. ఆయన క్రమశిక్షణ, సేవా తపన రాబోయే పోలీస్ తరాలకు ఒక మార్గదర్శక దీపం.విజయవాడ సిటీ సి.ఎస్.డబ్ల్యూ డిసిపి (CSW DCP)గా బాధ్యతలు చేపట్టబోతున్న బొడ్డపాటి సత్యనారాయణకు 'ప్రజా భూమి' పత్రిక తరపున హృదయపూర్వక అభినందనలు. భవిష్యత్తు మరింత విజయవంతంగా, ఆరోగ్యకరంగా సాగాలని జిల్లా ప్రజలు సిబ్బంది ఆకాంక్షిస్తున్నారు.

## మహానేతకు జేజేలు...

### డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జన్మదిన శుభాకాంక్షలు



ప్రజాభూమిప్రతినిధి, తాడేపల్లి

తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఆఫీసులో ఘనంగా జరిగిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 77వ జన్మదిన వేడుకలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జోన్-3 ప్రచార కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు కృత్తివెన్ను జెడ్పీటీసీ మైల రత్నకుమారి పాల్గొని నివాళులర్పించారు.ఆ మహానేత ముఖ్యమంత్రిగా పరిపాలన చేస్తున్న కాలంలో నేను కూడా మండల పరిషత్ ప్రెసిడెంట్ (MPP) గా పనిచేయడం నా జీవితంలో మరువలేని అనుభూతి, నాకు దక్కిన గొప్ప గౌరవం. మైల రత్నకుమారిప్రజా గుండెల్లో నిలిచిన మహారాజుఅమరజీవి వైఎస్సార్: భౌతికంగా ఆయన మన మధ్య లేనప్పటికీ, ఆయన అందించిన ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఇంబర్స్‌మెంట్ వంటి సంక్షేమ ఫలాలు నిత్యం ప్రజల ముందే దర్శనమిస్తున్నాయి.నిజమైన ముఖ్యమంత్రి: "ముఖ్యమంత్రి అంటే రాజశేఖర్ రెడ్డి అని నేటికీ ప్రతి ఒక్కరూ స్మరించుకుంటున్నారంటే అది ఆయన చేసిన ప్రజా రంజక పాలనకు నిదర్శనం.తండ్రి బాటలో తనయుడు జగనన్నతండ్రి ఒక అడుగు ముందుకు వేస్తే... నేను రెండు అడుగులు ముందుకు వేస్తానంటూ, కులమతాలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా పేద వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి దూరమైనా... "మేమంతా నీ వెంటే ఉన్నాం జగనన్న" అంటూ ప్రజా శ్రేయస్సు కోరి ఆయన వెంట మనమంతా నడవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## మహానేతకు ఘన నివాళులు

### మాట్లం గ్రామంలో వైఎస్సార్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమిప్రతినిధి,కృత్తివెన్ను



కృత్తివెన్ను మండల పరిధిలోని మాట్లం గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి, పేదల సంక్షేమ వారధి, జలయజ్ఞ రథసారథి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకురాలు, కృత్తివెన్ను జెడ్పీటీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జోన్-3 ప్రచార కమిటీ మైల రత్నకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని, వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.పేదల గుండెల్లో నిలిచిన సంక్షేమ రథసారథిఈ సందర్భంగా జెడ్పీటీసీ మైల రత్నకుమారి మాట్లాడుతూ.. మహానేత వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి ఇంట్లో వెలుగులు నింపాయని కొనియాడారు.మరువలేని పథకాలు: వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీఇంబర్స్‌మెంట్, 108, 104 వంటి విప్లవాత్మక కార్యక్రమాలు నేటికీ కోట్లాది మందికి కొండంత అండగా నిలుస్తున్నాయని స్మరించుకున్నారు.జగనన్నే మా నమ్మకం: ఆ మహానేత వేసిన ప్రజా సంక్షేమ బాటలోనే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మనమంతా నిరంతరం ప్రయాణం కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు.కార్యక్రమంలో భారీగా పాల్గొన్న శ్రేణులుజెడ్పీటీసీ మైల రత్నకుమారి పిలుపు మేరకు ఈ జన్మదిన వేడుకల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు,ఎంపీపీ ప్రసాదు, భూపతి రాజు మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వెంకటరాజు, చంద్రయ్య, గ్రామస్తులు వైస్ ఎంపీపీ, సత్యనారాయణ, నాగరాజు, ఎంపీటీసీ మహాలక్ష్మణుడు, గరిసపూడి ఎంపీటీసీ, సీతనపల్లి సర్పంచ్ కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని, మహానేతకు నివాళులు అర్పించారు.

## వైభవంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి అష్టోత్తర శతకలశాభిషేకం

ప్రజాభూమి ప్రతినిధి, వడమల పేట




తిరుపతి జిల్లా వడమాల పేట మండలం సమీపంలో అప్పలాయిగుంట గ్రామంలో వెలసి ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానంకు చెందిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నేడు నిజ జేష్ఠ మాసం రెండవ బుధవారం స్వామి వారికి మాషోత్సవ అష్టోత్తర శతకళషాభిషేకం వైభవంగా జరిగింది విశ్వవక్సేన సేన పూజ, పుణ్యవచనం, సుద్ధి, సంప్రోక్షణ కంకణ పూజ కంకణ ధారణ అగ్ని ప్రతిష్ట,హోమం అనంతరం కలస పూజలు కళాశాలకు దీపారాధన మహా నైవే ద్యం. పూర్ణాహుతి జరిగినది. శ్రీ దేవీ భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులకూ స్నపన తిరుమంజనం జరిగినది. అందులో పాలు, పెరుగు, తేనె,కొబ్బరినీరు, సుగంధ ద్రవ్యాలు అనంతరం అష్టోత్తర శత కళశాల జలాలతో అర్చకులు స్నపన తిరుమంజనం ఘనంగా చేశారు.

## పేద ప్రజల ఆరాధ్య దైవం వైయస్ రాజశేఖర్ రెడ్డి

### -జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు రాధాకృష్ణారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, గూడూరు,

పేద ప్రజల ఆరాధ్య దైవం రైతుల పక్షపాతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మెట్ట రాధాకృష్ణారెడ్డి పేర్కొన్నారు బుధవారం గూడూరు మండల పరిధిలోని తిప్పవరపాడు క్రాస్ రోడ్డు వద్ద దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు మెట్ట రాధాకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, వైసీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి కొండూరు సునీల్ రెడ్డి, గూడూరు రూరల్ మండల వైసీపీ నాయకులు,కార్యకర్తలు వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం రాధాకృష్ణారెడ్డి సునీల్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ భారత దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమం అభివృద్ధి పథకాలను అందించి పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా రెడ్డి నిలిచిపోయారు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజా హృదయాల్లో కీర్తించబడ్డారన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గూడూరు నియోజకవర్గ వైసీపీ ఐటీ ఇంచార్జ్ అల్లం వేంకటరమణ,సన్నిబోయిన మహేంద్ర యాదవ్, బల్లి వెంకటేశ్వర్లు,కోటయ్య,నవశేఖర్, గిరి రెడ్డి,రఘురామరాజు,నెల్లూరు శ్రీనివాసులు రెడ్డి, చంద్రారెడ్డి, వెడిచెర్ల సుధాకర్ రెడ్డి,రాకేష్ రెడ్డి,మధు, శ్రీనివాసులు, పంటవీధి సురేష్,సాయి,మణి, గజ్జల శివకృష్ణ,దాసరి రమణయ్య,మనోజ్,పోలయ్య తదితరులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ బాధిత బాలుడికి రూ. 30 వేల ఆర్థిక సాయం

### 10వ తరగతి పూర్వ విద్యార్థులు, స్కూల్ కమిటీ చైర్మన్ మానవత్వం

ప్రజాభూమి బ్యూరో కృష్ణజిల్లా

గ్రామంలో క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆరేళ్ల బాలుడికి ఆర్థిక సాయం అందించి పలువురు తమ ఉదారతను చాటుకున్నారు. గ్రామానికి చెందిన పిప్పళ్ల మౌనిక కుమారుడు పిప్పళ్ళ శివ కార్తిక్ (6) గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు.ఆ బాలుడి పరిస్థితిని చూసి చలించిన కానూరు హై స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్, కృష్ణా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ రూ. 10,000, అలాగే సదరు హైస్కూల్‌కు చెందిన 2016 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు (20 మంది) కలిసి రూ. 20,000 సేకరించారు. మొత్తం రూ. 30,000 నగదును బాలుడి వైద్య ఖర్చుల నిమిత్తం గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం బాధిత కుటుంబానికి అందజేశారు."క్యాన్సర్ లాంటి భయంకరమైన వ్యాధితో పోరాడుతున్న బాలుడి కుటుంబానికి మేము ఎల్లప్పుడూ అండగా ఉంటాం."— 2016 పదవ తరగతి పూర్వ విద్యార్థుల బ్యాచ్‌పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో బొలిశెట్టి నాని, వీర చిన్న, గమ్మిడి శ్రీనివాసరావు, మరుబోయిన శంకర్, మరుబోయిన శ్రీనివాసరావు, సిద్ధిరెడ్డి కొండతో పాటు 2016 బ్యాచ్ విద్యార్థులు, హైస్కూల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్సార్ జయంతి సాక్షిగా వైసీపీలో బయటపడ్డ వర్గవిభేధాలు

ప్రజాభూమి ప్రతినిధి వరదయ్యపాలెం






మండలంలో ఇరువర్గాలు వేరు వేరుగా... పోటాపోటీగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు.వరదయ్యపాలెం మండలంలో వైఎస్ఆర్ జయంతి సాక్షిగా వైసీపీలో వర్గ విభేదాలు బయట పడ్డాయి..రెండు వర్గాలు వేర్వేరుగా పోటాపోటీగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు నిర్వహించడం చర్చంసనీయంగా మారింది.వరదయ్యపాలెం బస్టాండు వద్ద వైఎస్ఆర్ విగ్రహం వద్ద పార్టీ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ బొప్పన తిలక్, ఉజ్వల్ రెడ్డి, బందిల సురేష్, దుడ్డు వేణు పలువురు వైస్సార్ జయంతి వేడుకలు నిర్వహించగా,బత్తులవల్లంలో ఎంపీపీ (భర్త)దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ చిన్నా, భాస్కర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మెన్ హరిరెడ్డి నియోజకవర్గ యూత్ కన్వీనర్ వినోద్ యాదవ్, గిరిరెడ్డీ శ్రీను, దేవళ్ళ మహేంద్ర , మాధవయ్య మాజీ సర్పంచ్ అబ్దుల్ మజీద్ పలువురు నాయకులు భారీగా జనసమీకరణ చేసి అన్నదానం జెండా ఆవిష్కరణ కార్యక్రమంలతో ఘనంగా నిర్వహించారు..అసలే ప్రతిపక్షంలో అధికారంలో లేని స్థితిలో, స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అందరూ ఐక్యంగా సమష్టిగా పార్టీని మరింత బలోపేతం చేయాల్సి ఉండగా, ఇలాంటి వర్గ విభేదాలు ముదిరి తీవ్ర స్థాయికి చేరడంతో కార్యకర్తల్లో అయోమయం ఆందోళన కలిగిస్తోంది.. ఇటీవలే ఎంపీపీ వ్యవహారంలో పార్టీ రెండువర్గాలుగా చీలడం, ఇరువర్గాల మధ్య వివాద పరిష్కారానికి నియోజకవర్గ పార్టీ ఇంచార్జి విఫలం కావడంతో మండల వైసీపీ రెండు వర్గాలుగా చీలిపోయింది..ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న ఎన్నికల్లో పార్టీకి తీవ్ర నష్టం తప్పదని పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## తంగేళ్లపాలెం పిఏసిఎస్ రైతులకు ఊరట

### వడ్డీ మాఫీ, ఓటీఎస్ పథకం అమలు

ప్రజాభూమి ప్రతినిధి తొట్టంబేడు

తొట్టంబేడు మండలం తంగేళ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఏసిఎస్ కార్యాలయంలో సోమవారం బోర్డు సమావేశం జరిగింది.చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డిసిసిబి ఆదేశాల మేరకు రైతులకు భారీ ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకున్నట్లు సంఘం చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్,డైరెక్టర్ బత్తయ్య ధనంజయలు,సీఈవో పి.చిరంజీవిరెడ్డి సంయుక్తంగా వెల్లడించారు.మరణించిన రైతుల రుణాలపై పూర్తి వడ్డీ మాఫీ 31-03-2016 కు ముందు రుణం తీసుకుని మరణించిన రుణగ్రహితల రుణాలపై వడ్డీ,వడ్డీపై వడ్డీ,అపరాధ వడ్డీ పూర్తిగా మాఫీ చేయనున్నారు. మరణ ధృవీకరణ పత్రంతో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు సంఘాన్ని సంప్రదించాలని సూచించారు.ఓ టిఎస్-వన్ టైమ్ సెటిల్‌మెంట్ పథకం దీర్ఘకాలిక బకాయిలు, ఎన్.పి.ఏ గా మారిన ఖాతాల కోసం ఓ టి ఎస్ పథకాన్ని అమలు చేస్తున్నారు.31-03-2016కు ముందు మంజూరైన, ఎన్.పి.ఏ గా మారిన రుణాలు.దీర్ఘకాలిక రుణాలపై ఐ,ఓడి, పిఐ మాఫీ.ఒక్కో రుణగ్రహితకు గరిష్టంగా రూ.5 లక్షల బకాయిలు వరకు వర్తిస్తుంది.సెటిల్‌మెంట్‌కు 6 శాతం ఫ్లాట్ వడ్డీ లేదా గరిష్టంగా 7 శాతం వడ్డీతో లెక్కిస్తారు.6సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బకాయిలకు 6 శాతం ఫ్లాట్ వడ్డీ వర్తిస్తుంది.ఓటీఎస్ ప్రతిపాదనలను పరిశీలించేందుకు పిఏసిఎస్ స్థాయిలో డిసిసిబి బ్రాంచ్ మేనేజర్,శాఖ పర్యవేక్షకుడు,పిఏసిఎస్ సిఇఓ తో కమిటీ ఏర్పాటు చేశారు. ప్రధాన కార్యాలయం ఆమోదించిన రైతుల జాబితాకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని అధికారులు తెలిపారు.ఈ అవకాశాన్ని మండలంలోని రైతు సోదరులందరూ సద్వినియోగం చేసుకోవాలని,పూర్తి వివరాలకు తంగేళ్లపాలెం పిఏసిఎస్ కార్యాలయాన్ని సంప్రదించాలని చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్ కోరారు.



Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677

# న్యాయవాది ఉద్దండం ఏసుబాబు, తదితరులపై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలి

## ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు కెవి రమణ డిమాండ్.



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయిగూడెం.

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల హేతుబద్ధీకరణ పై ఆందోళన చేస్తున్న న్యాయవాది ఉద్దండం ఏసుబాబు, తదితరులపై పెట్టిన కేసును ఎత్తివేయాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కే.వి రమణ డిమాండ్ చేశారు. మండలంలోని పులిరామన్న గూడెంలో ఉన్న పాఠశాలలో 8, 9,10 వ తరగతులను ఎత్తివేయడానికి నిరసిస్తూ గత నెల రోజులుగా వివిధ రూపాలలో గ్రామస్తులు ఆందోళన చేస్తున్న సంగతి పాఠకులకు విధితమే. పాఠశాల వద్ద బుధవారం జరిగిన ఆందోళన కార్యక్రమానికి కె.వి. రమణ మద్దతు పలుకుతూ, ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులను చదువు నుండి దూరం చేసే విధంగా చేపడుతున్న విధానాలను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఏజెన్సీ లోని కొన్ని పాఠశాలల్లో ఈ విధంగా తరగతులు తగ్గించి, పాఠశాలలను మూసివేసే ఆలోచన చేస్తున్నట్లుగా కనబడుతుందని అనుమానం వ్యక్తం చేశారు. పాఠశాలల స్థాయి కుదింపు చాలా దుర్మార్గమైన చర్య అని, ఇప్పటికే గిరిజనలు మూఢనమ్మకాలతో ఆర్థికంగా, సాంస్కృతికంగా, సామాజికంగా వెనకబడి ఉన్నారని, వారి సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం చేయూత ఇవ్వాలని కోరారు. విద్యార్థుల సంఖ్య నెపంతో ఏజెన్సీ పాఠశాలల్లో తరగతులను తగ్గించడం అంటే విద్యార్థులను చదువుకు దూరం చేయడమే అన్నారు.

పాఠశాలల స్థాయి కుదింపు చర్యలకు వ్యతిరేకంగా స్థానిక ఆదివాసీలు ఉద్యమం చేస్తుంటే ఆ ఉద్యమానికి మద్దతు తెలియజేసినందుకు న్యాయవాది ఏసు బాబు, మరికొంతమందిపై నాన్ బెయిల్ బుల్ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. వారిపై పెట్టిన కేసులనువెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం ఉన్నట్టుగా ఏజెన్సీ ప్రాంతంలో అన్ని స్కూళ్లను యథావిధిగా నడపాలని కోరారు. లేని ఎడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## పెన్షన్‌దారుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

పెన్షన్‌దారులకు పీఆర్‌సీని అమలు చేసి మధ్యంతర భృతి అందజేయాలని, అదనపు క్వాంటం పెన్షన్‌ను మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న కొత్త డీఏలను ప్రకటించాలని తదితర డిమాండ్లతో బుధవారం ఆగిరిపల్లి మండల ప్రభుత్వ పెన్షన్‌దారుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ రాజు ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్‌కు, మంత్రి పార్థసారథి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐ.వి. రవికుమార్, సి.హెచ్. శ్యాం బాబు, జూలూరు చంద్రమౌళీశ్వరరావు, షేక్ అబ్దుల్ హక్, కె. కృష్ణారావు, బి హెచ్ ఎస్ ప్రసాదరాజు, సి.హెచ్. సువర్ణబాయి తదితరులు పాల్గొన్నారు.

## శనివారపుపేట బాలుర వసతి గృహాన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీలక్ష్మి.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యన్.శ్రీలక్ష్మి, బుధవారం శనివారపు పేటలోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. వసతి గృహంలోని బాలురకు అందిస్తున్న వసతులుపైన వివరాలు అడిగి తెలుసుకున్నారు, బాలురుకు అందించే ఆహార పదార్థాలు నాణ్యత, విషయంలో రాజీ పడ వద్దు అని, పరిశుభ్రమైన నీరు అందించాలని పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలంలో డెంగ్యూ మొదలైన విష జ్వరాలు ప్రభలే అవకాశాలు ఉన్నాయని కావున పరిశుభ్రత విషయంలో అలసత్వం పనికిరాదని సూచించారు. అబ్జర్వేషన్ హోంలోని బాలలతో మాట్లాడుతూ క్రమశిక్షణ జీవితంలో వ్యక్తి అభివృద్ధికి తోడ్పడుతుందని, నేరాలు చేయటం వల్ల సమాజం నుండి వ్యతిరేకించ బడతారని, కావున చేసిన పొరపాట్లను సరిదిద్దుకుని మంచి మార్గంలో నడవాలని సూచించారు.తదనంతరం విద్యానగర్ లోని ప్రభుత్వ శిశు గృహాన్ని సందర్శించారు. శశి గృహంలో చిన్నారులకు అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు అందించే పోషక పదార్థాలను తగిన మోతాదులు అందించాలని, ప్రతి క్షణం బాలలను పరిశీలిస్తూ ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలల వసతి గృహ సూపరింటెండెంటు శ్రీవల్లి,శిశు గృహ మేనేజరు భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

## 13 న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 13వ తేదీన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించేందుకు పర్యటించవచ్చన్న సమాచారం మేరకు పోలవరం ప్రాజెక్ట్ సైట్ లో ముఖ్యమంత్రి పరిశీలించే అవకాశం ఉన్న ప్రదేశాలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా హెలిపాడ్ ఏర్పాటుచేసే ప్రాంతాన్ని , అనంతరం ఈ సి ఆర్ ఎఫ్ డాం, పవర్ హౌస్, యూనిట్ టర్బైన్, తదితర ప్రాంతాలను జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఆయా ప్రాంతాలలో పనుల ప్రగతిపై ఏర్పాటుచేయనున్న ఎగ్జిబిషన్ ఏర్పాట్లపై ప్రాజెక్ట్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పనులను పరిశీలించే ప్రతీ ప్రదేశంలోను పనుల ప్రగతిని తెలియజేసేందుకు ఇంజనీరింగ్ అధికారులను నియమించాలన్నారు. జిల్లా కలెక్టరు వెంట జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ఆర్డీవో యం.వి.రమణ, పోలవరం ప్రాజెక్టు అథారిటీ సిఇ రమేష్ కుమార్, యంఇ కె.రామచంద్రరావు, ఇఇలు డి.శ్రీనివాసు, పి.వి. వెంకటరమణ, డిఇ మాధవరావు, ఇంజనీరింగు , బృందం, తహశీల్దారు జోజి, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరులో ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

## రూ.2 కోట్ల ప్రభుత్వ గ్రాంట్‌తో పనులకు శ్రీకారం



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

స్థానిక అగ్రహారంలోని శ్రీ జనార్ధన, శ్రీ నగరేశ్వర స్వామి, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవార్ల ఆలయాల పునర్నిర్మాణ కార్యక్రమానికి బుధవారం శాస్త్రోక్తంగా శంకుస్థాపన నిర్వహించారు.టీటీడీ వేద పండితుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి,వారి సతీమణి మీనా, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, నగర మేయర్ షేక్ నూర్జహాన్‌తో పాటు ఆలయ ట్రస్టు సభ్యులు, ప్రజాప్రతినిధులు,భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ, భగవంతుని ఆశీస్సులతో ఆలయాల పునర్నిర్మాణం వంటి పవిత్ర కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. భక్తుల విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఆలయ నిర్మాణానికి నిధులు కోరగా ప్రభుత్వం తక్షణమే రూ.2 కోట్ల గ్రాంట్ మంజూరు చేసిందని చెప్పారు.అదనంగా భక్తులు సుమారు రూ.1 కోటి విరాళాలు సమీకరించడంతో ఆలయ పునర్నిర్మాణానికి అవసరమైన నిధులు సమకూరాయని పేర్కొన్నారు.నగరంలోని ఇతర పురాతన ఆలయాల అభివృద్ధికి కూడా ప్రభుత్వం సహకారంతో కృషి కొనసాగిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

అలాగే శతాబ్దాల చరిత్ర కలిగిన హేలాపురి వైభవాన్ని ప్రతిబింబించే ఏలూరు రామకోటి ప్రాంగణంలోని మ్యూజియంను ప్రజలు సందర్శించి చారిత్రక వారసత్వాన్ని తెలుసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,దేవస్థాన ప్రతినిధులు,కూటమి నాయకులు,భక్తులు పాల్గొన్నారు.



## ఏనుగుల లక్ష్మీ మరణం విచారకరం

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు నియోజకవర్గం కాపునాడు అధ్యక్షులు, నూజివీడు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ , జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల వెంకటేశ్వరావు ధర్మపత్ని ఏనుగుల లక్ష్మీ జ్యోతి స్వర్గస్తులైనారు వారి కుటుంబ సభ్యులను కలసి ఓదార్చిన జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాష్ట్ర గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి మరీదు శివరామకృష్ణ మండల అధ్యక్షుడు యర్రంశెట్టి రాము నూజివీడు నియోజకవర్గ నాయకులు సోషల్ మీడియా కన్వీనర్ ముమ్మలనేని సునీల్ కుమార్ మరియు టౌన్ నాయకులు రేపాని రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పైడిమెట్టలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

బొమ్మూరు కి చెందిన నేత్ర కంటి ఆసుపత్రి వారి ఉచిత వైద్య శిబిరం నేడు పైడిమెట్ట లోని ఎపిఫానియా లూథరన్ దేవాలయం నందు ఏర్పాటు చేస్తున్నారు. రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేస్తున్నట్లు అలానే కంటికి ఆపరేషన్ అవసరమైనచో ఉచితంగా బొమ్మూరు నందు సర్జరీ నిర్వహిస్తున్నట్లు చర్చి పాస్టర్ రెవ డి సుధీర్ బాబు, సంఘ సభ్యులు పసలపూడి పుష్పరాజు ఒక ప్రకటనలో తెలిపారు. కంటి సమస్యలతో బాధ పడేవారు ఈ ఉచిత నేత్ర శిబిరం వినియోగించుకోవాలని వారు కోరారు.

## జిల్లా ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరిన్టెండెంట్‌గా మద్దాల శ్రీనివాస్

### నేడు ఉద్యోగ బాధ్యతలు స్వీకరణ




ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ అసిస్టెంట్ సూపరిన్టెండెంట్ గా మద్దాల శ్రీనివాస్ కు పదోన్నతి లభించింది. ఈ మేరకు ఆయన ఉద్యోగ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇంత వరకు పాలకొల్లు ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఆయన విధులు నిర్వహిస్తున్నారు. ఆయన వివిధ హోదాల్లో విధులు నిర్వహించి అందరి మన్ననలను పొందారు. ముఖ్యంగా కళాశాలలో యాంటీ డగ్స్ అవగాహన విద్యార్థులు కల్పించి ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. అసిస్టెంట్ సూపరింటెండెంట్ గా శ్రీనివాస్ కు పదోన్నతులు లభించడం పట్ల ఆ శాఖ ఉన్నత అధికారులతో పాటు పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాటాడుతూ భీమవరం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ సూపరిన్టెండెంట్ హోదాలో ఈ నెల 9వ తేది గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిపారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, పింఛన్లు, పావలా వడ్డీ, 108 అంబులెన్స్ సేవలు, జలయజ్ఞం వంటి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో కోట్లాది కుటుంబా ల్లో ఆశను నింపిన మహోన్నత ప్రజానేత. నూజివీడు పట్టణంలోని చిన్నగాంధీ బొమ్మ సెంటర్‌లో దివంగత నేత ప్రియతమ నాయ కుడు డా. వైయస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతిని పురస్కరించుకొని డాక్టర్ వై.య స్.అర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం కేక్ కట్ చేసిన నూజివీడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యు లు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

## విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

వడ్లమాను గ్రామ ఎంపీయూపీ పాఠశాలలో బుధవారం పూర్వ విద్యార్థి రాజా మనోజ్ చక్రవర్తి విద్యార్థులకు రాత పుస్తకాలు, స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజా మనోజ్ చక్రవర్తి మాట్లాడుతూ, విద్యార్థులు లక్ష్యంతో చదువుకొని విద్యను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయిని పి. సునీత మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి సహకరిస్తూ విద్యార్థులకు విద్యా సామగ్రి అందించిన రాజా మనోజ్ చక్రవర్తిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జలసూత్రం వంశీ, రెడ్డి కుటుంబరావు, ఉపాధ్యాయులు అచ్యుతరామయ్య, సుధీర్, ఎం. సునీత, వాణి, అనితతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చింత చెట్టు కొమ్మలు విరిగిపడి ఇల్లు ధ్వంసం



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

మంగళవారం రాత్రి గాలికి చింత చెట్టు కొమ్మలు విరిగిపడి ఇల్లు ధ్వంసమైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన వల్లి సుందరం ఇంటి పక్కన ఉన్న చింతచెట్టు కొమ్మలు విరిగి సిమెంట్ రేకుల ఇంటి పైనే పడటంతో ఇల్లు ధ్వంసం అయింది. శ్రీరామగిరి గ్రామం వద్ద గత ఐదు రోజుల క్రితం రాత్రి సమయంలో తీవ్రగాలి వాన రావటంతో ఐదు ఇళ్లు దెబ్బతిన్న సంఘటన పాఠకులకు విదితమే. అదే గాలివానకు ఒక పెద్ద చింత చెట్టు కొమ్మలు విరిగిపడి ఒక ఇల్లు కూడా పాక్షికంగా ధ్వంసమైంది. అదే చింత చెట్టు కొమ్మలు కొన్ని విరిగి వేలాడుతూ ఉన్నాయి. ఆ కొమ్మలు ఎప్పుడైనా విరిగిపడే ప్రమాదం ఉన్నదని, వాటివల్ల ఇల్లు ధ్వంసం అవుతుందని, సంబంధిత అధికారులకు చెప్పినా పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో మంగళవారం రాత్రి వీచిన గాలికి చింత చెట్టు కొమ్మ విరిగి పడి వల్లి సుందరం కు చెందిన ఇల్లు ధ్వంసం అయింది. సమస్యను తెలిపిన వెంటనే అధికారులు స్పందించి ఉంటే ఈరోజు ఇల్లు ధ్వంసం అయివుండేది కాదని బాధితుడు వాపోతున్నాడు. ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రమాద భరితంగా ఉన్న చింత చెట్టును తొలగించాలని బాధితుడు కోరుతున్నాడు.

## రైతులకు అందుబాటులో అవసరమైన ఎరువులు



ప్రజాభూమి, ప్రతినిధి-బుట్టాయగూడెం

ఖరీఫ్ సీజన్ కు అవసరమైన అన్ని ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని ఏలూరు జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకుడు హబీబ్ బాషా స్పష్టం చేశారు. మండలంలోని దొరమామిడిలో బుధవారం నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో జేడీఏ మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన యూరియా, డీఏపీతో సహా అన్ని రకాల ఎరువులు జిల్లాలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఎరువుల కోసం రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.యూరియా, డీఏపీ ఎరువులు అర్హులైన రైతులకే చేరేందుకు ఖచ్చితమైన చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత, పెంపొందించేందుకు, అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం ఎపిఎఐఎంఎస్ పోర్టల్‌ను అమలు చేస్తున్నట్లు వివరించారు. రైతులు ఈ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం బుట్టాయగూడెం గ్రామంలోని డీసీఎంఎస్ కేంద్రాన్ని జేడీఏ తనిఖీ చేసి, డీలర్‌కు యూరియా, డీఏపీ ఎరువుల విక్రయాల సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, నిబంధనలను పాటిస్తూ, తప్పనిసరిగా ఎపిఎఐఎంఎస్ ద్వారా విక్రయాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడిఎ హబీబ్ బాషా, ఏ డి ఏ బుజ్జిబాబు , మండల వ్యవసాయ అధికారి పి.బాలాజీ, టెక్నికల్ ఎ ఓ లక్ష్మి ప్రసన్న, ఆర్ ఎస్ కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## చించినాడ బ్రిడ్జికి మోక్షం కలిగించండి మహాప్రభో



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా మరియు తూర్పుగోదావరి జిల్లా ల ని కలిపే చించినాడ దిండి బ్రిడ్జికి మరమ్మతులు పూర్తయినట్లు లేనట్లు అనేది ఇంకా తెలియని పరిస్థితి నెలకొంది. ఏడాది క్రితం బ్రిడ్జి మరమతులను చెప్పి హెవీ వాహనాలు వెళ్లకుండా మూసివేశారు. కేవలం చిన్న ఆటోలు కార్లు ద్విచక్ర వాహనాలు అనుమతించారు. దీంతో ఏడాది క్రితం నుంచి కూడా స్కూలు, కళాశాల విద్యార్థులు నరకయాతన పడుతున్నారు. బస్సులు వంతెనలకు ఇరువైపులా నిలిపివేయడంతో మూడు కిలోమీటర్లు పాటు నడిచి వెళ్లి బస్సులు ఎక్కాల్సి వస్తోందని, దీనివల్ల సమయం వృధా అయిపోతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది అయినా స్కూలు కళాశాలలు తెరిచే సమయానికి వంతిని మరమ్మతులు పూర్తి చేస్తారని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ కూడా చెప్పినప్పటికీ అమలు జరగని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతానికి అక్కడ మరమ్మతులు ఎవరు చేయనప్పటికీ ఇంకా అనుమతించని పరిస్థితి నెలకొంది. ఒకవేళ ఇంకా మరమ్మతులు చేయాల్సిన పని ఉందా లేదా అనేది కూడా తెలియక పరిస్థితి నెలకొంది అని పలువురు అంటున్నారు.కావున వెంటనే మరమ్మతులు ఉంటే కనుక చేసివేసి తక్షణమే బస్సులను కూడా రాకపోకలుకు అనుమతించాలని కోరుతున్నారు.

## పీఎంఏవై లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహ నిర్మాణ పథకానికి అర్హులైన లబ్ధిదారుల ఎంపికను పూర్తి స్థాయి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, గ్రామసభల్లో ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, సూచనలను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు తుది జాబితాలను రూపొందిస్తున్నామని ఆగిరిపల్లి మండల హౌసింగ్ ఏఈ సుందర్ తెలిపారు. బుధవారం బొద్దనపల్లి, తోటపల్లి, కలటూరు, నరసింగపాలెం, సగ్గూరు, సురవరం, నూగొండపల్లి, పిన్నమ్మరెడ్డిపల్లి, కొమ్మూరు గ్రామాల్లో ఆయా గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించి పీఎంఏవై గృహ నిర్మాణ పథకానికి సంబంధించిన అర్హులు, అనర్హుల జాబితాలను పరిశీలించారు. బొద్దనపల్లి, కలటూరు, తోటపల్లి గ్రామసభల్లో హౌసింగ్ ఏఈ సుందర్ పాల్గొని జాబితాలను పరిశీలించ డంతో పాటు గ్రామస్తుల నుంచి అభ్యంతరాలు, వివరాలను స్వీకరించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్ర కుమార్, ఈఓ ఇందిర, రాకేష్, శ్రీనివాస్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, నల్లజాల హరిబాబు, ఇంజినీరింగ్ సహాయకులు సందీప్, శ్రీలక్ష్మి, కృష్ణవేణి తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## సమష్టి కృషితోనే సర్ విజయవంతం

- కార్యక్రమంలో వచ్చే నాలుగు రోజులు చాలా కీలకం
- సహాయ సహకారాల్లో ప్రత్యేక అధికారుల కృషి ముఖ్యం
- జిల్లాలో 66.16 శాతం మేర ఫారాల డిజిటైజేషన్..
- ఓటర్లకు విస్తృత అవగాహన కల్పించండి
- జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి–విజయవాడ

ఎన్‌టీఆర్ జిల్లాలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడంలో ఓటర్లకు సహాయసహకారాలు అందించడం ద్వారా ప్రత్యేక అధికారులు కీలకపాత్ర పోషించాలని, కార్యక్రమంలో వచ్చే నాలుగు రోజులు చాలా కీలకమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.కలెక్టర్ లక్ష్మీశ బుధవారం పెనుగంచిప్రోలులో పర్యటించారు. క్షేత్రస్థాయిలో సర్ కార్యకలాపాలను పరిశీలించి.. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, ఫారాల డిజిటైజేషన్ పనులపై ఆరా తీశారు. అత్యంత పారదర్శకంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బీఎల్‌వోలు అధికారులకు దిశానిర్దేశం చేశారు. డిజిటైజేషన్‌పై ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఆదేశించారు. ఇటు ఓటర్లు, అటు బీఎల్‌వోలు సహాయసహకారాలు అందించాలని సూచించారు. క్షేత్రస్థాయి పర్యటన అనంతరం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, ప్రత్యేక అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లకు వివిధ మార్గాల ద్వారా సర్‌పై అవగాహన కల్పించాలని, ఎన్యూమరేషన్ ఫారాలు బీఎల్‌వోలకు అందజేసేలా ప్రోత్సహించాలన్నారు.

**66.16 శాతం డిజిటైజేషన్:**

జిల్లాలో 11,33,618 (66.16 శాతం) ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. తిరువూరులో 1,67,246 (80.13 శాతం) ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ జరగ్గా.. విజయవాడ పశ్చిమలో 1,43,774 (55.95 శాతం), విజయవాడ సెంట్రల్ 1,61,583 (58.16 శాతం), విజయవాడ తూర్పు 1,58,759 (58.86 శాతం), మైలవరం 2,08,063 (72.96 శాతం), నందిగామ 1,49,739 (72.17 శాతం), జగ్గయ్యపేటలో 1,44,454 (69.60 శాతం) మేర ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు వివరించారు. బీఎల్‌వోలు, అధికారులు ఈసీఐ నియమనిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించేలా ఎలాంటి ప్రభావాలకు తావులేకుండా నిష్పక్షపాతంగా నిబద్ధతతో సర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడంలో భాగస్వాములయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. టెలీకాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకు ఖాతాను ఎన్‌పీసీఐతో అనుసంధానించాలి

**– జిల్లా ఎస్సీ సంక్షేమం, సాధికారత అధికారి పి.జ్యోతిలక్ష్మీదేవి**

ప్రజాభూమి ప్రతినిధి–విజయవాడ

2026–27 విద్యాసంవత్సరానికి తల్లికి వందనం పథకం ద్వారా లబ్ది పొందేందుకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎస్సీ విద్యార్థులు తప్పనిసరి గా తమ బ్యాంకు ఖాతాను ఎన్‌పీసీఐ పోర్టల్‌తో అనుసంధానం (లింక్) చేసుకో వాలని జిల్లా ఎస్సీ సంక్షేమం, సాధికారత అధికారి పి.జ్యోతిలక్ష్మీదేవి బుధవారం ఓ ప్రకటనలో సూచించారు. అదేవిధంగా ఇప్పటివరకు బ్యాంకు ఖాతాను ఓపెన్ చేయని విద్యార్థుల కోసం పోస్టల్ డిపార్ట్మెంట్.. సమీప గ్రామంలోని పోస్టాఫీసులో ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు ఖాతాను రూ. 200తో ప్రారంభించుటకు విద్యార్థులకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఇందుకు విద్యార్థులు ఆధార్ కార్డు, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్, జనన ధ్రువీకరణ పత్రం, పదో తరగతి మార్కుల జాబితా పత్రాలు తీసుకొని వెళ్లాలన్నారు. పోస్టల్ బ్యాంకు ఖాతాను ప్రారంభించిన వెంటనే బ్యాంకు ఖాతాను ఎన్‌పీసీఐ పోర్టల్‌తో అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు బ్యాంకు ఖాతాను ప్రారంభించడం, ఎన్‌పీసీఐ పోర్టల్‌తో అనుసంధానం ప్రక్రియను ఈ నెల 11వ తేదీలోగా పూర్తిచేసుకోవాలన్నారు. జిల్లాలోని ఇంటర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఈ సమా చారాన్ని మొదటి సంవత్సరం చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు తెలియజేయాలని జ్యోతిలక్ష్మీదేవి కోరారు.

## ఆగిరిపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన నేడు

ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



ఆగిరిపల్లి గ్రామంలో గురువారం నిర్వహించనున్న పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్ర మాలకు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార–పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు నక్కన బొయిన వేణు తెలిపారు. ఈ సందర్భంగా రూ.27 లక్షల వ్యయంతో ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పక్కన నిర్మించ నున్న డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు, మార్కెట్ యార్డు ఆవరణలో రూ.24 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన రైతు బజార్ దుకాణాల నిర్మాణ పనులను ప్రారం భిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వేణు కోరారు.

## చంద్రగిరి కైలాస ధామం,పనులు వేగవంతం చేయాలి

**-ఎమ్మెల్యే పులివర్తి నాని..!**



ప్రజా భూమి ప్రతినిధి–చంద్రగిరి

చంద్రగిరి పట్టణ పరిధిలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్న 'కైలాస ధామం', (గోవింద ధామం) (క్రిమటోరియం/స్మశాన వాటిక) పనులను స్తానిక నాయకులు, కమిటీ సభ్యులతో కలిసి పులివర్తి నాని బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వారందరితో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రస్తుతం అక్కడ సాగుతున్న వివిధ పనుల పురోగతిని, నిర్మాణ దశలను కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ప్రజల అవసరాల దృష్ట్యా ఈ స్మశాన వాటిక అభివృద్ధి పనులను ఎక్కడా ఆలస్యం చేయకుండా శరవేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు, కమిటిసబ్యులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే .నియోజకవర్గంలోనే ఒక మోడల్ ప్రాజెక్ట్‌గా రూపుదిద్దుకుంటున్న కైలాస ధామం (గోవింద ధామం) పనులను నాణ్యతతో పూర్తి చేసి, వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కమిటీ సభ్యులను ఆయన కోరారు.

### కూటమి ప్రభుత్వంతోనే సాకారమవబోతున్న

## రాయలసీమ ప్రజల దశాబ్దాల కల 'కడప ఉక్కు పరిశ్రమ'

**ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి.**

ప్రజా భూమి ప్రతినిధి–శ్రీకాళహస్తి టౌన్

రాయలసీమ ప్రాంత ప్రజల దశాబ్దాల కల, యువతకు లక్షలాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే జమ్మలమడుగు ఉక్కు పరిశ్రమ కేవలం మన కూటమి ప్రభుత్వ హయాంలోనే సాకారం కానుందని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈరోజు నియోజకవర్గ సీనియర్ నాయకులతో కలిసి రాయలసీమ స్టీల్ ప్లాంట్ అభివృద్ధి, గత ప్రభుత్వ వైఫల్యాలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే పత్రికా ముఖంగా ఒక సమగ్ర ప్రకటన విడుదల చేశారు. రాయలసీమ ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలనే సంకల్పంతో 2018 డిసెంబర్ 27న అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జమ్మలమడుగు సమీపంలోని కంబాలదిన్నె వద్ద రాయలసీమ స్టీల్ కార్పొరేషన్‌కు తొలిసారి శంకుస్థాపన చేశారని సుధీర్ రెడ్డి గారు గుర్తుచేశారు. నాడు సుమారు రూ.18,000 కోట్ల పెట్టుబడితో, ఏడాదికి 3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఈ పరిశ్రమ ద్వారా లక్షలాది మందికి ఉపాధి కల్పించేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పట్టాలకెక్కించేందుకు గండికోట జలాశయం నుండి 2 టీఎంసీ ల నీటిని, రూ.40 కోట్లతో 4 లైన్ల యాక్సెస్ రోడ్డును, ముద్దనూరు రైల్వే స్టేషన్ నుండి 12 కి.మీ రైల్వే లైన్ అనుసంధానాన్ని కల్పిస్తూ మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్లో రూ.25 కోట్లను కూడా కేటాయించడం జరిగిందని తెలిపారు. జె ఎస్ డబ్ల్యు సంస్థతో కలిసి ఈ ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జులై 3న పనులను పునఃప్రారంభించారని వెల్లడించారు. మొదటి దశలో రూ.4,500 కోట్లు, రెండో దశలో రూ.11,850 కోట్ల పెట్టుబడులతో 2028 నాటికి ఈ పరిశ్రమను పూర్తి చేసి రాయలసీమ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. సంప్రదాయ బొగ్గు వాడే పాత పద్ధతులు కాకుండా, పర్యావరణానికి మేలు చేసేలా పునరుత్పాదక ఇంధనంతో (రెన్యువబుల్ ఎనర్జీ ) స్క్రాప్ ముక్కలను కరిగించే ఎలక్ట్రిక్ ఆర్క్ ఫర్నేస్ సరికొత్త సాంకేతికత ద్వారా దక్షిణ భారతదేశంలోనే అత్యంత తక్కువ కాలుష్యంతో కూడిన 'గ్రీన్ స్టీల్' ఉత్పత్తి కేంద్రంగా కడప ఉక్కు కర్మాగారం నిలవబోతోందని, దీనికోసం



ప్రభుత్వం జె ఎస్ డబ్ల్యూ రెన్యువల్ ఎనర్జీ కి మరో 2,000 ఎకరాలను కేటాయించిందని హర్షం వ్యక్తం చేశారు.

ఇదే సమయంలో గత వైసిపి ప్రభుత్వ వంచనను ఎమ్మెల్యే తీవ్రంగా దుయ్యబట్టారు. 2019 ఎన్నికల ప్రచారంలో "మూడేళ్లలో స్టీల్ ప్లాంట్ పూర్తి చేసి 75% ఉద్యోగాలు స్థానికులకే ఇస్తా" అని కడప ప్రజలకు మాట ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో పూర్తిగా మడమ తిప్పాడని మండిపడ్డారు. ఐదేళ్లలో అంగుళం పనులు కూడా ముందుకు కదపకుండా, కేవలం నిధులు దండుకోవడానికే ముచ్చటగా మూడు సార్లు శంకుస్థాపనల డ్రామాలు ఆడారని ధ్వజమెత్తారు. స్టీల్ ప్లాంట్ పేరుతో సున్నపురాళ్లపల్లె, పెద్దదండ్లూరు పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా వైసీపీ నేతలు అక్రమ గ్రావెల్ తవ్వకాలతో అవినీతికి తెరలేపారని ఆరోపించారు. గతంలో వైఎస్సార్ హయాంలో గాలి జనార్దన్ రెడ్డికి బ్రాహ్మణి స్టీల్స్ పేరుతో 14,500 ఎకరాల భూములు ఇచ్చి, వేల కోట్ల రుణాలు పొంది ఒక్క ఇటుక కూడా పేర్చలేదన్నారు. ఓబులాపురం మైనింగ్ కంపెనీకి అత్యంత విలువైన ఇనుప ఖనిజం గనులను కేటాయించి, రూ.5,000 కోట్లు కొల్లగొట్టి విదేశాలకు తరలించారని విమర్శించారు. రెడ్ గోల్డ్, ఆర్‌ఆర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్ వంటి షెల్ కంపెనీల ద్వారా జగన్ రెడ్డి సొంత కంపెనీల్లోకి, సాక్షి పత్రిక మరియు టీవీ ఛానళ్లకు రూ.74 కోట్ల పెట్టుబడులు మళ్లించుకొని రాయలసీమ ద్రోహిగా జగన్ మిగిలిపోయాడని, ఇందులో సజ్జల రామకృష్ణా రెడ్డి పాత్ర కూడా కీలకమన్నారు. వైఎస్ కుటుంబం దశాబ్దాలుగా కడప ఉక్కును స్వలాభానికి వాడుకుని రాయలసీమ ఆకాంక్షలను గాలికి వదిలేస్తే, మన కూటమి ప్రభుత్వం మాత్రం పరిశ్రమల స్థాపన, స్థానిక యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా అడుగులు వేస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ నాయకత్వంలో రాయలసీమ పారిశ్రామికంగా సరికొత్త చరిత్ర సృష్టించబోతోందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

## అక్రమ ఇసుక నిల్వపై పోలీసుల కొరడా

**30 ట్రాక్టర్ల ఇసుక సీజ్.. ఎద్దుల బండి యాజమాన్యులకు హెచ్చరిక**

ప్రజా భూమి ప్రతినిధి–నాగలాపురం

జిల్లాలో అక్రమ ఇసుక, గ్రావెల్ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సత్యవేడు సీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం (స్పెషల్ టీం) 24 గంటలపాటు నిఘా కొనసాగిస్తోంది. ఈ క్రమంలో బుధవారం నాగలాపురం మండలం వడ్లకుప్పం గ్రామంలో భారీ ఎత్తున అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్‌ను ప్రత్యేక బృందం గుర్తించింది.వెంటనే నాగలాపురం ఎస్ఐ సునీల్‌కు సమాచారం అందించడంతో ఆయన పోలీసు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని తనిఖీలు నిర్వహించారు. పరిశీలనలో సుమారు 30 ట్రాక్టర్లకు సరిపడా ఇసుక అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. వెంటనే ఆ ఇసుకను స్వాధీనం చేసుకుని (సీజ్ చేసి) తదుపరి చర్యల కోసం రెవెన్యూ అధికారులకు అప్పగించారు.ఈ సందర్భంగా ఎద్దుల బండ్ల ద్వారా ఇసుక రవాణా చేస్తున్న యాజమాన్యులకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మాత్రమే ఇసుకను తరలించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ తమిళనాడు రాష్ట్రానికి అక్రమంగా ఇసుకను తరలించరాదని స్పష్టం చేశారు.నిబంధనలను ఉల్లంఘించి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ కింద కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో అక్రమ ఇసుక, గ్రావెల్ రవాణాపై ప్రత్యేక నిఘా నిరంతరం కొనసాగుతుందని, చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు పేర్కొన్నారు. ప్రజలు కూడా అక్రమ ఇసుక, గ్రావెల్ రవాణాకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.





## కనీస మద్దతు ధరకు పొగాకు కొనాల్సిందే

- రైతుల్ని ఇబ్బంది పెట్టే కంపెనీలపై కఠిన చర్యలు
- టొబాకో బోర్డుపైనా సీఎం చంద్రబాబు అసంతృప్తి
- ఇండెంట్‌కు మించి సాగుతో ధర తగ్గిందన్న అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి

రైతుల్లో నమ్మకం, ధైర్యం కల్పించేలా వెంటనే పొగాకు కొనుగోళ్లు పెద్దఎత్తున జరపాలని, ఇందుకోసం వేలం ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పొగాకు కంపెనీలకు స్పష్టం చేశారు. ట్రేడర్లు కొనుగోళ్లు తగ్గించడం సరికాదని, కర్నాటకలో తలెత్తని సమస్య ఏపీలో ఎందుకు ఉత్పన్నం అవుతోందని సీఎం ప్రశ్నించారు. టొబాకో బోర్డు పనితీరుపైనా అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బందిపెట్టేలా నడుచుకుని కంపెనీలు గుడ్‌విల్ పోగొట్టుకోవద్దని, కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలకు మళ్లితే... తలెత్తే పరిస్థితి గురించి పొగాకు కంపెనీలు ఆలోచన చేయాలన్నారు. సచివాలయంలో బుధవారం పొగాకు కొనుగోళ్ల ప్రస్తుత స్థితిపై అధికారులు, ట్రేడర్లతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మొత్తం 28 కంపెనీలు సమర్పించిన ఇండెంట్ వివరాలు, ప్రస్తుతం జరిపిన కొనుగోళ్ల శాతాన్ని సమీక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. ఇండెంట్ ఇచ్చి కొనుగోలు చేయకుండా ప్రభుత్వానికి సహకరించకపోతే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర కిలోకు రూ.200 తగ్గకుండా, మొత్తం కొనుగోళ్లు జరిపితీరాలన్నారు. ముఖ్యంగా అతిపెద్ద మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు అయిన ఐటీసీ లిమిటెడ్, గాడ్‌ఫ్రే ఫిలిప్స్ (ఐ) లిమిటెడ్, వీఎస్టీ ఇండస్ట్రీస్ 95.50 మిలియన్ కేజీల పంట కొనుగోళ్లకు ఇండెంట్ ఇవ్వగా... ఇప్పటివరకు కేవలం 17.6 మిలియన్ కేజీల పొగాకు మాత్రమే కొనుగోలు చేయడాన్ని తప్పుబట్టారు. ఈ సీజన్లో ఐదవ సారి ఇదే అంశంపై సమీక్ష నిర్వహించాల్సి వచ్చిందంటే కంపెనీల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రైతులు డిమాండ్‌కు మించి పొగాకు సాగు చేయడం ప్రస్తుత సమస్యకు కారణమని ట్రేడర్లు సీఎంకు వివరించారు. ఇప్పటికే అవసరానికి మించి కొనుగోళ్లు చేశామని... దానికి తోడు ఎగుమతులు కూడా తగ్గాయని తెలిపారు. అయినప్పటికీ కొనుగోళ్లు కొనసాగిస్తామని కంపెనీల ప్రతినిధులు వెల్లడించారు. పొగాకు బహిరంగ మార్కెట్ లేకపోవడం సమస్యను తీవ్రం చేశాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే కంపెనీలు 142 మిలియన్ కేజీలకు ఇండెంట్ ఇవ్వగా, రైతులు 232 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి చేశారన్నారు. దీంతో ధర పతనం కావడం, కొనుగోళ్లు లేకపోవడం జరిగిందని తెలిపారు. ఈ సమీక్షలో మంత్రులు అచ్చెన్నాయుడు, ఆనం రామనారాయణ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లలో నాణ్యమైన సేవలే లక్ష్యం

- కృష్ణలంక అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- ఆహార నాణ్యత, పరిశుభ్రత, లబ్ధిదారులకు అందుతున్న సేవల పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి–విజయవాడ

విజయవాడ అర్బన్ పరిధిలోని కృష్ణలంకలో ఉన్న అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ బుధవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, భోజనం వడ్డించే విధానం, లబ్ధిదారులకు కల్పిస్తున్న సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా క్యాంటీన్‌కు వచ్చిన లబ్ధిదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి భోజనం నాణ్యత, సేవలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని ప్రతి లబ్ధిదారునికి అందిస్తున్నట్లు తెలిపారు. అన్న క్యాంటీన్ కార్యకలాపాలపై నిరంతరం పర్యవేక్షణ ఉంటోందని వెల్లడించారు.క్యాంటీన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అన్ని ప్రమాణాలను తప్పని సరిగా పాటించాలని, తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందిని ఆదేశించారు.అన్న క్యాంటీన్ల ద్వారా సామాన్య ప్రజలకు నాణ్యమైన భోజనం అందించడం రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని, సేవల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా ఫీడ్బ్యాక్ అందించే విధానాన్ని కూడా పరిశీలించారు.

## ఎన్‌టీఆర్ జిల్లా డీపీఆర్‌వోగా తలుపుల నాగేశ్వరరావు..



ప్రజాభూమి ప్రతినిధి–విజయవాడ

పశ్చిమగోదావరి జిల్లాలో సమాచార, పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులుగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించి, పదోన్నతిపై ఎన్‌టీఆర్ జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి (డీపీఆర్‌వో)గా బాధ్యతలు స్వీకరించిన తలుపుల నాగేశ్వరరావు బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ నూతన డీపీఆర్‌వోకు శుభాకాంక్షలు తెలియజేశారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రభుత్వం–ప్రజల మధ్య సమర్థవంతమైన వారధిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలు, ప్రభుత్వ విధానాలను వేగవంతంగా, కచ్చితంగా, విస్తృతంగా ప్రజలకు చేరవేసేలా కృషి చేయాలని సూచించారు.జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి లబ్ధిదారునికీ పూర్తిస్థాయిలో చేరేలా సమర్థవంతమైన సమాచార ప్రసారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ఆధునిక సాంకేతిక ప్రపంచంలో సమాచార ప్రసారంలో విశ్వసనీయత, పారదర్శకత, సమయపాలనకు ప్రాధాన్యమిస్తూ, జిల్లా సమగ్రాభివృద్ధిలో సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక గుర్తింపు పొందేలా పనిచేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో డీఐపీఆర్‌వో కేవీ రమణరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, వీవీ ప్రసాద్ పాల్గొన్నారు